ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఢిల్లీకి ఇద్దరు డిప్యూటీ సిఎంలు!

మార్చి చివరికి భూమిపైకి సునీతా విలియమ్స్ 5లో

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-2-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 13 పేజీలు: 10+4 వెల: 6.50

# ఇక పర్యాటకం పరుగులు



## ఈ యేడాది టూరిజంలో 20% వృద్ధిరేటు సాధించాలి

### టెంట్ సిటీలుగా గండికోట, సూర్యలంక, లంబసింగి

### విశాఖ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, తిరుపతి యాంకర్ హబ్‌లుగా అభివృద్ధి

### పర్యాటక శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు ఎపి,హ్యాపీ అనుకునేలా ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుని పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని తెలిపారు. 202526 మధ్య 20 శాతం వృద్ధిరేటును పర్యాటక శాఖ సాధించాలన్నారు. సచివాలయంలో పర్యాటకశాఖపై ముఖ్యమంత్రి గురువారం సమీక్షించారు. టూరిజంఈవెంట్స్, కల్చరల్ ఈవెంట్స్, హోటల్ రూములనిర్మాణం, పెట్టుబడులు, ల్యాండ్ లీజ్ పాలసీ, హోంస్టేలు వంటి వాటిపై సమీక్షలో చర్చించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రానికి రూ.1,217 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నామని, రూ.45 కోట్లతో 11 టూరిజం హోటళ్లకు మరమ్మతులు చేశామని అధికారులు వివరించారు. కేంద్రం ప్రభుత్వం నుంచి ప్రసాద్ పథకంలో భాగంగా అన్నవరం దేవాలయం, ఎస్‌ఎఎస్‌సిఐ కింద గండికోట, అఖండ గోదావరి, స్వదేశ్ దర్శన్ 2.0 కింద అరకు, లంబసింగి, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలెప్మెంట్ కింద అహోబిలం, నాగార్జున సాగర్ ఎంపికైనట్లు అధికారులు వివరించారు. వివరించారు పర్యాటకులను ఆకట్టుకునేందుకు 2025-26 ఏడాదికి సంబంధించి టూరిజం ఈవెంట్స్ క్యాలెండర్‌ను రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఇందులోభాగంగా మొత్తం 37 టూరిజం ఈవెంట్స్‌లో 2 కీ ఇంటర్నేషనల్ ఈవెంట్స్, 12 మెగా ఈవెంట్స్ నిర్వహించనున్నట్లు అధికారులు వివరించారు. మెగా ఈవెంట్స్, కీ ఈవెంట్స్ యూనివర్సిటీల్లో నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. మ్యూజికల్ కల్చర్‌ను ఈవెంట్స్‌లో ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి శిల్పారామాల్లో యేడాదిపాటు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. నంది అవార్డుల ప్రదానంపైనా కసరత్తు చేయాలని ఆదేశించారు. వీటితో పాటు ఎంటర్టైన్మెంట్‌కు సంబంధించిన క్యాలెండర్ కూడా రూపొందించాలని సిఎం సూచించారు. చిల్డ్రన్స్, యూత్, మహిళలు, సీనియర్ సిటిజన్స్ వారీగా కార్యక్రమాల కేలండర్ రూపొందించాలన్నారు. కల్చరల్ ఈవెంట్స్‌లో భాగంగా స్టేట్ ఈవెంట్, జిల్లా ఈవెంట్, అన్ని జిల్లాల్లో ఈవెంట్స్ నిర్వహించాలని సూచించారు. ఇందులో సంక్రాంతి సంబరాలు, ఉగాది ఉత్సవాలు అన్ని జిల్లాల్లో నిర్వహించనుండగా, 10 జిల్లాల్లో 9 స్టేట్ లెవెల్ ఈవెంట్స్ నిర్వహించనున్నారు. జల, గిరి, వన దుర్గంగా పేరుగాంచిన గండికోటలాంటి ప్రాంతం దేశంలో ఎక్కడా లేదని, దీన్ని మరింత బ్రాండ్ చేయాలని సిఎం సూచించారు. గండికోటతో పాటు కడప దర్గా, ఒంటిమిట్ట రామాలయం, సోమశిల ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సిఎం సూచించారు. శ్రీశైలాన్ని శక్తి పీఠంగా మార్చేందుకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీశైలం డ్యాం, అటవీ, మల్లన్న దేవాలయం అన్నీ ఒకేచోట పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందడానికి శ్రీశైలానికి కలిసొచ్చిన అంశమని, ఎకో టూరిజానికి మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలానికి రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ >>2



## అమెరికాలో ప్రధాని మోడీ

# వీసాలు, సుంకాలపై ట్రంప్‌తో చర్చలు

### దానికి ముందు రక్షణ రంగ ప్రతినిధులు, ఎలాన్ మస్క్‌తో ప్రధాని భేటీ

### వాషింగ్టన్ విమానాశ్రయం వద్ద ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** రెండురోజులపర్యటనకు అమెరికా వచ్చిన ప్రధానిమోడీ నగరంలోని విలాసవంతమైన బ్లెయిర్‌పేలస్‌లో బసచేసారు. ట్రంప్‌తో భేటీకి సంబందించి రక్షణభద్రత రంగాలతోపాటు వాణిజ్యం, వీసాల వ్యవహారం కూడా చర్చకు రానున్నది. ఈక్రమంలోనే ట్రంప్ వీసాలపై మరోసారి హెచ్చరికచేయడం అక్కడి భారతీయులను కలవరపరుస్తోంది. కాగా విమానాశ్రయంలో ప్రవాసభారతీయులనుంచి ప్రధాని మోడీకి సాదరస్వాగతం లభించింది. అక్కడినుంచి నేరుగా బ్లెయిర్‌హౌస్‌కు చేరుకున్న మోడీ అమెరికా రక్షణ, నిఘా వ్యవహారాల ప్రతినిధులతోపాటు పారిశ్రామికరంగ ప్రతినిదులను కూడా కలుసుకున్నారు. ట్రంప్‌తో భేటీకి ముందు ప్రధాని గురువారం రాత్రి అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తుల్సీగబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిఘా సమాచార పరస్పర మార్పిడి అంశాలను ఆమెతో చర్చించారు.

ఆ తర్వాత అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైఖేల్ వాల్జ్‌ను బ్లెయిర్‌హౌస్‌లోనే కలుసుకని చర్చలుజరిపారు. ఇరుదేశాలకు సంబంధించిన భద్రతా వ్యవహారాలు వివిధ అంశాలపై ఆయనతో చర్చించారని భారత విదేశాంగశాఖ ప్రకటించింది. అలాగే ప్రభుత్వశాఖల సామర్థ్యంపెంపు శాఖ డోజ్ చీఫ్ ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్‌ను కూడా ప్రధానిమోడీ కలుసుకుని >>2

## మణిపూర్‌లో

# రాష్ట్రపతి పాలన

### కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితి

**ఇంఫాల్, ఫిబ్రవరి 13:** మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. తెగలమధ్య వైరంతో నలుగుతున్న రాష్ట్రంలో ఉద్రిక్తతలు, హింసను చల్లార్చేందుకు ఓపక్క భద్రతా బలగాలుప్రయత్నిస్తూన్నాయి. మరోపక్క రాజకీయ అస్థిరతను కూడా ఎదుర్కొనేందుకు కేంద్రం సిద్ధం అయింది. ఇందులో భాగంగానే అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెడతామన్న విపక్ష కాంగ్రెస్ హెచ్చరికలను ముందు పసిగట్టిన కేంద్రం, స్వపక్షం రెండూ కూడా తగు చికిత్సకు సిద్ధం అయ్యాయి. హైకమాండ్ ఆదేశాలతో ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ రాజీనామా చేసారు. సిఎం అభ్యర్థి ఎంపికలో ఒక నిర్ణయానికి రాకపోవడం పైగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి ఆరునెలలు గడువు తీరిపోవడంతో రాష్ట్రపతి పాలన విధించారు. వారం రోజుల ముందు నుంచే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన వస్తుందన్న ప్రచారం పెరిగింది. దీనికితోడు మణిపూర్‌ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మైయిటీ తెగను కావాలనే కుకీలపై ఎగదోస్తున్నారని దీనివల్లనే అస్థిరత, అశాంతి, హింస పెరిగి పోయిందని >>2

# బర్డ్‌ఫ్లూపై పెరుగుతున్న ఆందోళన



క్షేత్ర పరిశీలనలో భీమవరం కలెక్టర్ నాగరాణి

### ఏలూరు, పశ్చిమ జిల్లాల్లో ఎక్కువగా వ్యాప్తి?

### మనుషులకు సోకిందని అసత్య ప్రచారం

### భారీగా కోళ్ల ఖననంతో పౌల్ట్రీఫారాలకు కోట్లలో నష్టం

**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా,ప్రభాతవార్త:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జల్లాలోను జిల్లాను ఆనుకొని ఉన్న సరిహద్దు జిల్లాల్లోను బర్డ్‌ఫ్లూ కుదిపేస్తోంది. ఒకవైపు కోళ్ల ఫారాలకు కోట్లపై నష్టం వస్తుండగా మరొవైపు మనుష్యులకు కూడా బర్డ్‌ఫ్లూ సోకుతుందనే భయం, మరొపక్క కోడి మాంసం వ్యాపారం, నాన్ విజిటేరియన్ హోటల్స్ బర్డ్‌ఫ్లూతో చతికిలపడ్డాయి.ఈ రంగం మూలనపడి మూలగడంతో నిరుద్యోగం మరింత పెరిగే ప్రమాదం ఏర్పడింది ఏలూరు జిల్లాలోను, పశ్చిమలోను కలెక్టర్లు , డాక్టర్లు, నిపుణులు, బర్డ్‌ఫ్లూతో అప్రమత్తం అయ్యారు. ఒక వ్యక్తికి బర్డ్‌ఫ్లూ సోకిందని అంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని,సరైన నిర్ధారణ లేకుండా అసత్య ప్రచారాలతో ప్రజల్లో అలజడి సృష్టించవద్దని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలియజేశారు.గురువారం స్థానిక కలెక్టరేట్‌లో బర్డ్‌ఫ్లూ సంబంధిత అంశంపై జిల్లాలో తీసుకున్న చర్యలను కలెక్టర్ పాత్రికేయులకు వివరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉంగుటూరు మండలం, బాదంపూడిలో ఒక ఫౌల్ట్రీలో కోళ్ల చనిపోతున్నాయని ఫిర్యాదు అందగానే పశుసంవర్ధకశాఖ అధికారులను అప్రమత్తం చేసి మృతి చెందిన కోళ్లనమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపడం జరిగిందన్నారు. వాటిని వ్యాధి నిర్ధారణ కోసం భోపాల్‌లో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ >>2



## బర్డ్‌ఫ్లూపై భయాలొద్దు

### అమలు జరుగుతున్న నియంత్రణ చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** బర్డ్‌ఫ్లూపై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని,ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బర్డ్‌ఫ్లూ నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ మరియు పశుసంవర్ధక శాఖమంత్రి కింజరాపు అచ్చెనాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంల ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ సమస్యపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ పశుసంవర్థక శాఖ జాయింట్ సెక్రటరీతో పాటు భోపాల్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్ శాస్త్రవేత్తలోకూడా చర్చించారన్నారు. కేంద్రంనుండి ఇప్పటికే పలుబృందాలు రాష్ట్రానికి వచ్చాయని,కేంద్ర ప్రభుత్వ పశుసంవర్థక శాఖ జాయింట్ సెక్రటరీ కూడా శుక్రవారం రాష్ట్రానికి రానున్నాయని ఆయన తెలిపారు. బర్డ్‌ఫ్లూ విషయంలో ప్రజలు ఏమాత్రం ఆందోళన చేందాల్సిన పనిలేదని, ఎటువంటి భయం లేకుండా బాగా ఉడికించిన గ్రుడ్లను,మాంసాన్ని >>2



## బర్డ్‌ఫ్లూపై వదంతులు

# నమ్మకండి

### -సిఎస్ విజయానంద్

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెండు మూడు జిల్లాల్లో కోళ్లకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ వ్యాధిని నివారించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన రాష్ట్ర పశుసంవర్ధక,వైద్య ఆరోగ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ వ్యాధి నివారణకు తీసుకోవా >>2

## ప్రపంచ దేశాలపై

# ట్రంప్ మరిన్ని సుంకాలు!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** చరిత్రలో ఇదొక ముఖ్యమైన రోజు అని ట్యారిఫ్‌లు మరిన్ని రావచ్చని అమెరికా అద్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. ఇప్పటికే మెక్సికో, చైనా, స్పెయిన్‌లపై సుంకాలను వడ్డించిన ట్రంప్ ఇపుడు మరికొన్ని దేశాలపై ఈసుంకాలు విదించేందుకు సిద్ధం అవుతున్నారు. గురువారం రాత్రి 11.15 గంటలు దాటిన సమయంలో ఆయన మరికొన్ని దేశాలపై సుంకాలు విధిస్తారని చెపుతున్నారు. రిసిప్రోకల్ ట్యారిఫ్స్, మేక్ అమెరికా గ్రేట్ ఎగెయిన్ అంటూ ఆయన తన సోషల్‌మీడియా ట్రూత్‌లోపోస్టుచేసారు. ఇతర దేశాలసంగతి ఎటున్నా భారత్‌పైనా ఈ రెసిప్రోకల్ సుంకాల బెడద ఎక్కువ ఉంటుందని అంచనా.

ఇప్పటివరకూ అనైతిక వాణిజ్య లావాదేవీలు జరిగాయని, తన హయాంలో గత ప్రభుత్వం కూడా దేశాలను అమెరికా ఉత్పత్తులపై దిగుమతిసుంకాలు తగ్గించుకోవాలని హెచ్చరించిందని ట్రంప్ అన్నారు. వారు మాపై సుంకాలు వేస్తే మేం కూడా వారిపై సుంకాలు విధిస్తామని ప్రకటించారు. బుధ,గురువారాల్లోనే ఇందుకు సంబంధించి సమగ్ర ఉత్తర్వును వెలువరిస్తామని ప్రకటించారు. ఈ ఉత్తర్వుల్లోనే ప్రతి దేశం కూడా రెసిప్రొకల్ ట్యాక్స్ జాబితాలోకి వస్తుందన్న సంకేతాలు ఇచ్చారు.

అమెరికాలో ప్రధానిమోడీ రెండు రోజుల పర్యటనకు వచ్చిన తర్వాతనే >>2



గురువారం కుంభకోణంలో ఆది కుంభేశ్వర స్వామి ఆలయంలో అర్చకస్వాముల నుంచి ప్రసాదం స్వీకరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

### డిప్యూటీ సిఎం పవన్ ఆధ్యాత్మిక యాత్ర

# కుంభకోణం ఆదికుంభేశ్వరుని దర్శించిన డిప్యూటీ సిఎం

### వెంట కుమారుడు అకీరానందన్, టిటిడి సభ్యుడు ఆనంద్‌సాయి

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుణ్య క్షేత్ర యాత్రలో భాగంగా గురువారం తమిళనాడులోని కుంభకోణంలో ఉన్న ఆది కుంభేశ్వరుడిని దర్శించారు. ఈ ఆలయంలో శివలింగంతోపాటు ప్రతి అణువు ప్రత్యేకతను కలిగి ఉంటాయి. కుంభేశ్వరాలయ దర్శనాకి ఎవరు వచ్చినా మొదట ఆది గణపతి దర్శనం తర్వాతే మూల విరాట్ దర్శించాలన్న నియమం ఉంది. ఆలయం సంప్రదాయం మేరకు పవన్ కల్యాణ్ ఆదివినాయగర్ మొదట అర్చించారు. అదికుంభశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత భాండం ఆకారంలో ఉన్న శివలింగ విశిష్టతను పవన్ కళ్యాణ్‌కి అర్చకులు వివరించారు. అమృతం, ఇసుక కలిసి ఉద్భవించిన ఈ లింగానికి అభిషేకాలు నిర్వహించరని తెలిపి, విశిష్ట పూజలు నిర్వహించారు. పంచ హారతులు ఇచ్చి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

పవన్ కల్యాణ్‌తో ఆయన తనయుడు అకీరానందన్, టిటిడి బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయిలు స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళనాయకి అమ్మన్ దర్శనం అది కుంభేశ్వరాలయంలో స్వామి వారికి ఎడమవైపు వెలసిన పార్వతీదేవి అవతారం మంగళనాయకి అమ్మాన్, అమ్మవారిని మంత్ర పీఠేశ్వరిగానూ కొలుస్తారు. 72 కోట్ల మంత్రాల శక్తి అమ్మవారిలో నిక్షిప్తమై ఉండడంవల్ల అమ్మవారికి ఆ పేరు వచ్చింది. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా పవన అమ్మవారిని దర్శించుకుని >>2

## గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత

# వల్లభనేని వంశీ అరెస్టు

### హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకొని విజయవాడ తెచ్చిన పోలీసులు

### కిడ్నాప్, దాడి, ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసుల కింద అరెస్టు



**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ రాయదుర్గంలోని మైహోం భుజాలో ఉన్న ఆయన్ని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో అరెస్టుచేసి విజయవాడ భవానీపురం పిఎస్‌కు తరలించిన పోలీసులు అక్కడ నుంచి మరో వాహనంలో వంశీని కృష్ణలంక పీఎస్‌కు తరలించారు. గన్నవరం టిడిపి ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా చేస్తున్న సత్యవర్ధన్‌ను బెదిరించి తప్పుడు వాంగ్మూలం ఇప్పించారని వంశీపై ఫిర్యాదు నమోదైంది. దీంతో కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కింద వంశీని అరెస్టు చేశారు. వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేసి విజయవాడకు తీసుకొస్తున్న సమయంలో చిల్లకల్లు టోల్‌గేట్ వద్ద జగ్గయ్యపేట వైఎస్సార్సీ ఇంఛార్జి తన్నీరు నాగేశ్వరరావు, ఆ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు.

దీంతో నందిగామ వద్ద వంశీ భార్య ప్రయాణిస్తున్న వాహనాన్ని పోలీసులు ఆపి ఆమె వద్ద ఉన్న సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను హైదరాబాద్‌కు తరలించారు. వల్లభనేని వంశీ భార్యతో పాటు ఓ మహిళా కానిస్టేబుల్ ఉంది. పోలీస్ ఎస్కార్ట్‌తో ఆమెను హైదరాబాదుకు పంపించారు ఇక ఉదయం హైదరాబాద్ రాయదుర్గంలోని వంశీ నివాసంలో అరెస్ట్ చేసే సమయంలో నాటకీయ పరిణామాలు జరిగాయి. రాయదుర్గం సమీపంలోని అపార్ట్‌మెంట్‌లో వంశీ ఉన్నారని తెలుసుకుని >>2

## ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ అభివృద్ధికి

# తైవాన్ సహకారం: మంత్రి లోకేష్

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి మంత్రి నారా లోకేశ్ తైవాన్ సహకారం కోరారు. తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్‌తో లోకేశ్ చర్చలు జరిపారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ తయారీ రంగాల్లో అగ్రగామిగా ఉన్న తైవాన్ ఆయా రంగాల అభివృద్ధికి వారు తీసుకొచ్చిన పాలసీలు, చర్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో తెవాన్ కంపెనీల ప్రాతినిధ్యం పెరిగేలా, తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చర్చలు జరిపినట్లు లోకేశ్ వెల్లడించారు.

**ఆ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం**

ఎపిలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి తీసుకొచ్చిన పాలసీలు, అనుమతులు, ఉత్పత్తి, ప్రభుత్వ అందిస్తున్న సహకారం గురించి లోకేశ్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ పద్దతిలో కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి చెప్పారు. ఏపీలో తైవాన్ కంపెనీలు సులభంగా కార్యకలాపాలు ప్రారంభించే విధంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ ప్రత్యేక పార్కులు ఏర్పాటుకు సహకరించాలని మంత్రి లోకేశ్ కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని >>2



గురువారం న్యూఢిల్లీలో ఐసిఎఎస్ ప్రొబేషనర్లు రాష్ట్రపతి ముర్మును కలుసుకున్న దృశ్యం

# పెరుగుతున్న ఆందోళన

>> డిసీజెస్‌కు పంపడం జరిగిందని,పిమ్మట బుధవారం సాయంత్రం సంబంధిత నివేదిక రావడం జరిగిందన్నారు.అందులో బర్డ్‌ఫ్లూ పాజిటివ్‌గా నిర్ధారణ అయిందన్నారు. ఆ మేరకు వెంటనే ఎస్‌ఓపిని అమలు చేయడంలో భాగంగా జిల్లాలోని అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి అప్రమత్తం చేశామన్నారు.ఎక్కడైనా పౌల్ట్రీ ఫారాల్లో కోళ్లు మృత్యువాత పడుతూ ఉంటే వెంటనే పశుసంవర్ధక శాఖ అధికారులకు తెలియచేయాలంటూ 9966779943 టోల్ ఫ్రీ నెంబర్‌తో కూడిన 24/7 కమాండ్ కంట్రోల్ సెంటర్‌ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఏదైతే బాదంపూడిలోని పౌల్ట్రీ ఫారంలో కోళ్లల్లో బర్డ్‌ఫ్లూ నిర్ధారణ అయిందో అక్కడి నుంచి కిలో మీటరు మేర ఇన్ఫెక్టెడ్ జోన్‌గా పరిగణించడం జరిగిందన్నారు. ఇంతవరకు దేశంలో ఎక్కడా ఏఒక్క మనిషికి బర్డ్ ఫ్లూ సోకినట్లు దాఖలాలు లేవని ఆమె స్పష్టం చేశారు.ఏలూరు జిల్లాలో వ్యక్తికి బర్డ్‌ఫ్లూ నిర్ధారణ అయిందని అంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సరైన నిర్ధారణ లేకుండా ఎవరైనా అసత్య ప్రచారాలతో ప్రజలలో అలజడి సృష్టించవద్దని హితవు పలికారు. బాగా ఉడకబెట్టిన గుడ్లు, మాంసంతో హానిలేదని ఇప్పటి వరకు మనుష్యులకు బర్డ్‌ఫ్లూ వచ్చిన దాఖలాలు లేవన్నారు.జిల్లాలో అటవీశాఖ అధికారులను కూడా అప్రమత్తం చేశామన్నారు.

పశ్చిమ కలెక్టర్ పర్యవేక్షణ, కోళ్ల వైరస్ సోకిన ప్రాంతాల మినహా ఇతర ప్రదేశాల్లో నిర్భయంతరంగా బాగా ఉడికించిన కోడి మాంసం, గుడ్లను వినియోగించవచ్చని, వైరస్ కోళ్ల పూడ్చివేత ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.గురువారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో జి.కృష్ణానందం పౌల్ట్రీస్‌ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోళ్ల షెడ్స్ లో ఆర్.ఆర్.టి బృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోళ్ల పూడ్చివేత పనులను ఆరా తీశారు. ఎలా పూడ్చి పెడుతున్నారు, మీకు యాంటీవైరల్ డ్రగ్స్ ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వేల్పూరు జి.కృష్ణానందం పౌల్ట్రీస్ లో వున్న ఐదు షెడ్లలో వైరస్ సోకిన కోళ్ల పూడ్చివేత ప్రక్రియ ఆర్ ఆర్ టి బృందాల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయన్నారు. ఈ ప్రక్రియ నిర్వహణకు పశు వైద్యులతో కూడిన 22 ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైరస్ సోకిన కోళ్లను చంపి తవ్విన గుంటలో ఒక లేయర్ కోళ్లు ఒక లేయర్ లైమ్ ఇలా లేయర్ బై లేయర్ వేస్తూ పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సోడియం క్లోరైడ్, పొటాషియం పర్మాంగనేట్ వేసి కోళ్ల పూడ్చివేత చేపట్టడం జరిగిందన్నారు. పౌల్ట్రీలో సుమారు 20 వేల కోళ్ల వరకు ఉన్నాయన్నారు. కోళ్ల పూడ్చివేత ప్రక్రియ అనంతరం షెడ్లలో వున్న కోడి ఈకలను ఫైర్ గన్స్ ద్వారా క్లీన్ చేయడం జరుగుతుందని, అనంతరం షెడ్లను పూర్తిస్థాయిలో డిసిన్ఫెక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్‌ఆర్ టీంలకు యాంటీ వైరల్ డ్రగ్స్‌ని కూడా అందజేయడం జరిగిందని, అలాగే సమీప పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు డిఎంఅండ్‌హెచ్ఓ. కు ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందజేయడం జరుగుతున్నదని తెలిపారు.జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా వుంటూ చర్యలను చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె.మురళీకృష్ణ, జిల్లా ఇన్చార్జి వైద్యాఆరోగ్య శాఖ అధికారి డా.బి.భానూనాయక్, తహశీల్దారు డి.వి.యస్.యస్. అశోక్ వర్మ, యంపిడివో ఆర్.లోహిత్ జయ సాగర్, వివిధ మండలాలు పశుసంవర్ధక శాఖ అధికారులు, వైద్య నిపుణులు, టెక్నికల్ బృందం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బర్డ్‌ఫ్లూపై భయాలొద్దు

>> నిరభ్యంతరంగా తినవచ్చని ఆయన స్పష్టంచేశారు.ఈ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలు,సమాచారం వల్ల ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందాలి ్సన పని లేదన్నారు.ప్రజలు భయాందోళనలకు గురయ్యేలా బర్డ్‌ఫ్లూ పై తప్పుడు వార్తలు,సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.బర్డ్‌ఫ్లూ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను చేపట్టడం జరిగిందన్నారు.ఏలూరు జిల్లా బాదంపూడి,పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు.కానూరు మరియు కృష్ణాజిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు ఫౌ ల్ట్రీల్లో ఈ వా ్యధి సోకినట్లుగా గుర్తించి ఆయన ప్రాంతాలను బయో సెక్యూరిటీ జోన్లుగా ప్రకటించి,అధికారులను,సిబ్బందిని ఆయా ప్రాంతాలకు పంపించి వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరిగిందన్నారు.ఈ మార్గ దర్శకాల ప్రకారం వా ్యధి సోకినప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిలో రాకపోకలను దాణా రవాణాను నియంత్రిస్తున్నామని ఒక ఫౌల్ట్రీ కూడా లేకుండా చూస్తున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి.దామోదర నాయుడు మాట్లాడుతూ సైబీరియన్ వలస పక్షులు రెట్టల వల్ల రా ్ష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ బర్డ్‌ఫ్లూ వ్యాప్తి చెందిందన్నారు.ఆయా ప్రాంతాలను రెడ్ జోన్‌లుగా ప్రకటించి వా ్యధి నియంత్రణా చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఇక పర్యాటకం పరుగులు

>> పెరుగుతోందని, రోడ్ల వెడల్పునకు చర్యలు తీసుకుని పరిష్కారం చూపాలని ఆదేశించారు. పర్యాటక శాఖకు సంబంధించి ఎంత విలువ చేసే ఆస్తులున్నాయో అంచనా వేయాలని, ఎక్కడ రెవెన్యూ ఎక్కువగా వస్తుందో అక్కడ ప్రోత్సాహకాలు మరింత పెంచాలని అన్నారు. పర్యాటకంలో పెట్టుబడులు పెట్టేవారికి ఇచ్చే ప్రోత్సాహకాలను ఎస్క్రో అకౌంట్ ద్వారా వెంటనే మంజూరు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్రంలోని పలు గ్రామాల్లో ఇప్పటికీ సాంప్రదాయక ఇళ్లు ఉన్నాయని, వాటిని ఆధునీకరణ చేయాలన్నారు. అదేవిధంగా టూరిజం హోటళ్లలో అందించే ఆహారం విషయంలోనూ మార్పులు తీసుకురావాలన్నారు. ప్రకృతిసేద్య ఆహారాన్ని ప్రమోట్ చేయాలని సూచించారు. తద్వారా పర్యాటకుల ఆరోగ్యం బాగుండటంతో పాటు సాగురైతులకు కూడా మేలు చేకూరుతుందని సిఎం అన్నారు. ఏపీలో నెంబర్1 ఫుడ్ లభిస్తుందన్న భావం పర్యాటకుల్లో కలిగించాలన్నారు. అవసరమైతే షెఫ్‌లకు ట్రైనింగ్ ఇచ్చి స్కిల్ అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. ప్రపంచంలో హోటల్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ట్రెడిషనల్ కాలేజీల్లో హోటల్ మేనేజ్మెంట్‌పై శిక్షణ ఇవ్వాలన్నారు. తిరుపతి, విశాఖపట్నంలో జూ పార్కులు ఉన్నట్లు ఇప్పటికీ చాలామందికి తెలియడం లేదని, ప్రచారం కల్పించి సందర్శకులను పెంచాలని సూచించారు. వాటర్ ఫాల్స్ రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో ఉన్నాయో గుర్తించి ప్రచారం కల్పించాలన్నారు. విశాఖ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, తిరుపతిని పర్యాటకంలో యాంకర్ హబ్‌లుగా అభివృద్ధి చేయాలన్నారు. కోనసీమలో హౌస్ బోట్స్ ప్రవేశపెట్టడంతో పాటు విశాఖ బీచ్‌ను మరింత అభివృద్ధి చేయాలన్నారు. గండికోట, సూర్యలంక, లంబసింగిని టెంట్ సిటీలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ 90 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. రోప్‌వేల నిర్మాణానికి కూడా అవకాశాన్ని బట్టి పిపిపి విధానంలో ఏర్పాటు చేయాలని సూచించారు. వీటన్నింటికీ 3 నెలల్లోనే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. మరో నాలుగు నెలల్లో ఎపి హ్యాపీ స్టేట్ అని పర్యాటకులు అనుకనే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్, స్వదేశీ దర్శన్ 2.0, శాస్కి స్కీమ్‌ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుంది.సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు 60 శాతం పూర్తయ్యాయని సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్‌తెలిపారు.అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా కొన్నాళ్లు పనులు నిలిచిపోయాయని వివరించిన మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. స్వదేశ్ దర్శన్ 2.0 క్రింద బొర్రా గుహలు లంబసింగి ప్రాజెక్టులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపిన మంత్రి దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిలో పెట్టారు.,గండికోట ఫోర్ట్‌కు సంబంధించిన టెండర్లు స్వీకరించామని తెలిపారు.అఖండ గోదావరి ప్రాజెక్టు అభివృద్ధి ప్రక్రియ ప్రస్తుతం టెండర్ దశలో ఉందని వెల్లడించారు.స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయదలచిన నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డిపిఆర్‌లను త్వరతితగతిన ఆమోదించమని కేంద్ర మంత్రిని అభ్యర్థించినట్లు వివరించారు.ప్రసాద్ స్కీం క్రింద సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్న మంత్రి కందుల దుర్గేష్.. తొలి విడత మంజూరైన నిధులను వినియోగించామని, 2,3వ విడత నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరిన మంత్రి దుర్గేష్19 సెప్టెంబర్, 2024న నెల్లూరు వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించాలని కోరిన మంత్రి దుర్గేష్ మంగళగిరి,అరసవెల్లి దేవాలయాల ప్రతిపాదలను ఆమోదించాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు.

**రోప్ వేలు, రాణా ఆఫ్ కచ్ తరహాలో టెంట్ సిటీలతో పర్యాటక రంగానికి నూతన శోభ**

రాష్ట్రంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో రోప్ వేలు ఏర్పాటు చేయాలని సిఎం చెప్పినట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. మరో 3,4 నెలల్లో గండికోట, సూర్యలంక, లంబసింగి, అరకు, రాజమండ్రి, బ్రిడ్జిలంక ప్రాంతాల్లో రాణా ఆఫ్ కచ్ తరహాలో టెంట్ సిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్టికల్, హారిజెంటల్ తరహాలో అంటే పర్యాటక ప్రాంతాల్లో మ్యూజియంలు, ఫోర్ట్‌లు, శిల్పారామాలు, స్థానిక హస్తకళలు, ఎలిఫెంట్, టైగర్ సఫారీలు, బర్డ్ శాంక్చుయరీలు ఏర్పాటు చేస్తూ ఎకో సిస్టమ్ అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

**అరకు కాఫీ బ్రాండ్‌కు విస్తృత ప్రచారం..**

అరకు కాఫీ బ్రాండ్‌కు విస్తృత ప్రచారంచేయాలన్నారు.తద్వారా గిరిజన యువతకు ఆధారంఅరకు కాఫీకి మరింత ప్రాచుర్యం కల్పించేలా ప్రతి పర్యాటక కేంద్రంలో కెఫేలు ఏర్పాటు చేయాలని సూచించారు. క్రూయిజ్ టూరిజం అభివృద్ధి కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పురోగతిని పర్యవేక్షించాలన్నారు. రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో స్థానికంగా ప్రసిద్ధి పొందిన రుచులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు.

# బర్డ్‌ఫ్లూపై వదంతులు నమ్మకండి

>> ల్సిన చర్యలు, చనిపోయిన కోళ్లను సక్రమంగా పూడ్చిపెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలక్టర్లు, పశు సంవర్ధక శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేసిందని వాటిని కలక్టర్లకు పంపామని ఆ స్టాండర్డ్ ప్రోటోకాల్ మార్గదర్శకాలను తుచ తప్పక పాటించాలన్నారు.ఈ మార్గదర్శకాల ప్రకారం వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిని రెడ్ జోన్‌గా ప్రకటించి అక్కడ రాకపోకలను,దాణా రవాణాను నియంత్రించాలని స్పష్టం చేశారు.ఒకటి నుండి తొమ్మిది కిలోమీటర్ల పరిధిలో ముందస్తు జాగ్రత్తలను చేపట్టాలని ఈవిషయంలో పశుసంవర్ధక శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సిఎస్ ఆదేశించారు. ఈవిషయంలో ఎక్కడైనా ఏవైనా ప్రసార మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రసారం చేసినా వాటిని నమ్మి ఆందోళన చెందవద్దని, అదే సమయంలో అలాంటి వార్తలు, వదంతులు ప్రసారం చేసే వారి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్లకు సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.

కోళ్ల ఫారాల యజమానులకు కూడా దీనిపై పూర్తి అవగాహన కల్పించాలని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిన కిలో మీటరు పరిధిని రెడ్ జోన్ గా ప్రకటించిన అక్కడ కోళ్ళు,దాణా రవాణాను పూర్తిగా నియంత్రించడం,ఆపై 10 కి.మీల పరిధిని సర్వెలెన్స్ జోన్ గా ప్రకటించిన మానిటర్ చేయాలని చెప్పారు.చనిపోయిన కోళ్ళను సక్రమంగా పాతిపెట్టేలా చూడాలని దీనిపై ఆయా కోళ్ళ ఫారాల యజమానులకు తగిన అవగాహన కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి కృష్ణ బాబు మాట్లాడుతూ ఏవియన్ ఇన్ఫ్లూఎంజా అనే ఈవైరస్ రాష్ట్రంలో మనుషులకు సోకినట్టు ఇప్పటి వరకూ రిపోర్టు కాలేదని స్పష్టం చేశారు.



వాషింగ్టన్ విమానాశ్రయంలో ప్రధాని మోడీకి ఘనంగా స్వాగతం పలికిన దృశ్యం

# వీసాలు, సుంకాలపై ట్రంప్‌తో చర్చలు

>> పారిశ్రామికరంగానికి సంబంధించిన అంశాలపైచర్చలుజరిపారు. గతనెల 20వ తేదీ ప్రమాణస్వీకారంచేసిన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌ను శ్వేతసౌధంలో కలుస్తున్న నాల్గవ దేశాధినేతగా ప్రధానిమోడీ నిలిచారు. ఇప్పటికే ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాము, జపాన్‌ప్రధాని షిగేరు ఇషిబా, జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లాలతో భేటీ అయిన ట్రంప్ ఇపుడు తాజాగా భారత ప్రధాని మోడీని కలుస్తున్నారు. అక్కడే ఇండో అమెరికన్ బిలియనీర్ పారిశ్రామికవేత్త వివేక్‌రామస్వామిని కూడా కలిసారు.

# ప్రపంచ దేశాలపై ట్రంప్ మరిన్ని సుంకాలు!

>> ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. భారత్ పన్నుల విధానాలను వ్యవస్థలపైనా గతంలో ట్రంప్ విభేదించిన సంగతి తెలిసిందే. మెక్సికో కెనడాలపైనే ఇప్పటివరకూ 25శాతం విధించారు. మరో పది శాతం చైనా ఉత్పత్తులపై విధించారు. అయితే పొరుగుదేశాలపై ఈ సుంకాలను మార్చి ఒకటవ తేదీవరకూ వాయిదావేసారు. మెక్సికో, కెనడాలు అక్రమ వలసలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని, డ్రగ్స్ అక్రమరవాణాను కట్టడిచేస్తామని ముందుకురావడంతో ఈ సుంకాల విధింపును వాయిదావేసారు. కాగా ప్రధానిమోడీ గురువారమే అమెరికాకు చేరుకుని బ్లెయర్ పేలస్‌లో బసచేసారు. ఈరాత్రికే డోజ్ చీఫ్ ఎలాన్‌మస్క్‌తో భేటీ అవుతారు. అనంతరం అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తోకూడా చర్చలుజరుగుతాయి. ఈ భేటీలోనే వసల నివారణ, అక్రమ వీసాలు, భారత్‌కు వీసాల కేటాయింపులతోపాటు సుంకాల వ్యవహారం కూడా చర్చల్లో కీలక అంశాలుగా ఉంటాయని అంచనా. అంతకుముందే ప్రధానిమోడీ అమెరికా ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తుల్సి గబ్బర్డ్‌ను కలిసారు. ద్వైపాక్షిక సంబంధాలపై సమగ్రచర్చలుజరిపారు. ఉగ్రవాద నిర్మూలన, నిఘా సమాచారం పరస్పర మార్పిడి ఎదురవుతున్న భద్రతా సవాళ్లపైనా చర్చించారు. అలాగే డోజ్ చీఫ్ ఎలాన్‌మస్క్‌తోపాటు జాతీయ భద్రతా సలహాదాడు మైఖేల్ వాల్జ్‌తోకూడా చర్చలుజరుపుతారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

>> సుప్రీం కోర్టులో కూడా ప్రత్యేక పిటిషన్ దాఖలు కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. హోం శాఖ మాజీ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించిన తర్వాత మణిపూర్ పరిస్థితులపై సమగ్ర నివేదికలను కోరింది. గవర్నర్ బల్లా తన నివేదికను హోంమంత్రి అమిత్‌షాకు నివేదించిన స్వల్ప వ్యవధిలోనే మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయడం ఆపై రాష్ట్రపతి పాలన విధించడం చకచకా జరిగిపోయాయి. గడచిన రెండేళ్లుగా మైయిటీ, కుకీ తెగలమధ్య రిజర్వేషన్ల వివాదం నలుగుతోంది. మెయిటీలు తమను కూడా ఎస్టీజాబితాలోచేర్చాలని కోరుతుంటూ తమ రిజర్వేషన్‌ఫలాలు తగ్గుతాయని వారిని ఎస్టీజాబితాలోచేర్చేందుకు వీలులేదని కుకీలు వ్యతిరేకిస్తున్నారు. లోయప్రాంతం, మైదాన ప్రాంతాలుగా విడిపోయిన ఈ రెండు తెగలు ఒకరిపై ఒకరు మిలిటెంట్ దాడులుచేసుకుంటున్నారు. ఇప్పటివరకూ 300 మందికిపైగా చనిపోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. మరికొన్ని వందలమంది పొరుగురాష్ట్రాలకు వలసపోయి తలదాచుకుంటున్నారు.

# తైవాన్ సహకారం

>> ఈ సందర్భంగా తైవాన్ బృందం తెలిపింది.

**మనోజ్ఞకు లోకేశ్ ఫోన్ నెంబర్**

జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కష్టపడటం ఒక్కటే మార్గం, ఎలాంటి దగ్గర దారులు ఉండవని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రినిని మెయిన్స్ 2025లో నూటికి నూరుశాతం మార్కులు సాధించిన గుత్తికొండ మనోజ్ఞను మంత్రి లోకేశ్ అభినందించారు. మనోజ్ఞ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని, ఆమె మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఏ అవసరం ఉన్నా ఒక్క మెసేజ్ పెట్టు అన్నగా అండగా ఉంటానంటూ మనోజ్ఞకు లోకేశ్ ఫోన్ నెంబర్ ఇచ్చారు. ప్రతి బిడ్డవిజయంలో తల్లిపాత్ర ఏంటో తనకు తెలుసు అంటూ ఆమె తల్లిని కూడా లోకేశ్ సత్కరించారు.

# దర్శించిన డిప్యూటీ సిఎం

>>పూజలు నిర్వహించారు. ద్యాన పీఠ సందర్శన ఆది కుంభేశ్వరాలను ప్రాంగణంలో ఉన్న మరో విశిష్ట ప్రదేశం అగస్త్య ధ్యాన పీఠ మందిరం. అమ్మవారి దర్శనానంతరం పవన్ కల్యాణ్ ప్రధాన ఆలయానికి నైరుతి దిశలో ఉన్న ఈ ధ్యానపీఠాన్ని సందర్శించారు. ఈ ప్రాంతంలో కూర్చుంటే తెలియకుండానే ధ్యాన ముద్రలోకి వెళ్లిపోతారని ద్యాన మందిర విశిష్టతను అర్చకులు పవన్ కల్యాణ్‌కి వివరించారు.

అంతకు ముందు ఆలయ ఆస్థాన గజం మంగళంతో కలసి అర్చకులు, అధికారులు, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పవన్ కల్యాణ్‌కి స్వాగతం పలికారు. ఆలయ ఆస్థాన ఏనుగుకు అరటి పళ్లు అందించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి మురు గన్, ట్రస్ట్ బోర్డు సభ్యులు బాల సుబ్రహ్మణ్యం, శంకర రాణి, చిదంబరం తదిత రులు దర్శనానంతరం స్వామి, అమ్మవార్ల చిత్రపటాలను అందించి పవన్ కల్యాణ్‌ని సత్కరించారు. ఇప్పటికి స్వామివారి అనుగ్రహం లభించింది పవన్ కల్యాణ్ నాలుగు సంవత్సరాలుగా అగస్త్య మహా ముని ఆలయం, స్వామిమలై శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర క్షేత్ర దర్శనం కోసం వేచి చూస్తున్నామని, ఇప్పటికి ఆ మురుగన్ అనుగ్రహం లభించడంతో క్షేత్ర దర్శనం చేసుకోవడానికి వచ్చినట్టు ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

రాజకీయఅంశాల గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆలయాల్లో రాజకీయాలు వద్దు అంటూ సున్నితంగా బదులిచ్చారు. బీజేపి శ్రేణుల ఘనస్వాగతం స్వామిమలై, కుంభకోణం సందర్శనకు విచ్చేసిన పవన్ కల్యాణ్ కి భారతీయ జనతా పార్టీ తమిళనాడు శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పూల మాలలు, శాలువాలతో బిజెపి నాయకులు పవన్ కల్యాణ్‌ని సత్కరించారు.

# వల్లభనేని వంశీ అరెస్టు

>> విజయవాడ పటమట పోలీసులు అక్కడికి చేరుకున్నారు. వంశీ ఉండే ఫ్లాట్‌లోకి వెళ్లి అరెస్ట్ విషయాన్ని ఆయనకు తెల్లవారుజామున ఐదున్నర గంటలకు సమాచారం ఇచ్చారు. ఎందుకు అరెస్టు చేస్తున్నారంటూ కొద్దిసేపు పోలీసులతో ఆయన వాదనకుదిగారు. గన్నవరంకేసులో కోర్టు తనకు ముందస్తు బెయిల్ ఇచ్చిందన్న విషయాన్ని ఆయన పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.

దాడి కేసులో కాదు మిమ్మల్ని ఎస్సీ, ఎస్టీ కేసులో అరెస్టు చేస్తున్నామంటూ అరెస్టు వారెంట్ చూపారు. గన్నవరం తెలుగుదేశం కార్యాలయ ఉద్యోగి సత్యవర్ధన్‌ను బెదిరించిన కేసు మీ నమోదైందని మాతో రావలంటూ వంశీకి పోలీసులు స్పష్టం చేశారు. దీంతో డ్రెస్ మార్చుకుని వస్తానని చెప్పడంతో పోలీసులు అంగీకరించారు. డ్రెస్ మార్చుకుని వస్తానన్న వంశీ చాలాసేపటివరకు బయటకు రాలేదని తెలుస్తోంది. ఈలోపు అరెస్ట్ చేసేందుకు పోలీసులు వచ్చారనే విషయాన్ని కొందరు వైఎస్సార్సీ నాయకులు, అనుచరులకు వంశీ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. దాదాపు గంట సేపు ఆయన బెడ్ రూమ్ నుంచి బయటకు రాలేదు. వంశీ అరెస్టు సమాచారాన్ని ఎపి పోలీసులు ముందస్తుగానే రాయదుర్గం పిఎస్‌కు సమాచారం ఇచ్చారు. వంశీపై ఉన్న కేసు వివరాలను రాయదుర్గం పోలీసులకు తెలిపారు. అనంతరం వంశీని అరెస్టు చేసి విజయవాడకు తరలించారు. సత్యవర్ధన్ గన్నవరం టిడిపి ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నారు. గన్నవరం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్ ఇటీవల విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరై తనకు ఈ కేసుతో సంబంధం లేదంటూ అఫిడవిట్ సమర్పించారు. ఆ తర్వాత సత్యవర్ధన్‌ను బెదిరించి, దాడులకు తెగబడ్డాడని, కిడ్నాప్ చేశారని వంశీపై పోలీసులు కేసు నమోదు చేశారు. సత్యవర్ధన్ సోదరుడు కిరణ్ వంశీపై ఫిర్యాదు చేశారు. దీంతో కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద వల్లభనేని వంశీని అరెస్టు చేశారు. వంశీపై ఐపిసి సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) కింద కేసులు నమోదు చేశారు. వల్లభనేని వంశీపై పటమట పీఎస్‌లో మొత్తం రెండు కేసులు నమోదయ్యాయి. సత్యవర్ధన్ సోదరుడు కిరణ్, మరో మహిళ ఫిర్యాదు మేరకు ఈ కేసులు నమోదయ్యాయి. 86/2025, 84/2025 అనే నెంబర్లతో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ప్రస్తుతం ఎఫ్ఐఆర్ నెం.86/2025తో నమోదైన కేసులో వంశీ అరెస్టు అయ్యారు.

వైఎస్సార్సీపీ అధికారంలో ఉండగా గన్నవరం టిడిపి కార్యాలయంపై జరిగిన దాడి కేసులో వంశీ ఎ671గా ఉన్నారు. ఆయన నేరుగా దాడి చేయనప్పటికీ ఈ ఘటన వెనుక ఆయన ప్రోద్బలం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసులో నిందితులుగా ఉన్న 11 మందిని అరెస్ట్ చేసి చేశారు. వీరిలో వంశీ పిఎ రాజా కూడా ఉన్నారు.

2023 ఫిబ్రవరి 20న వైసీపీ శ్రేణులు జరిపిన దాడులు, సాగించిన విధ్వంసకాండపై అప్పటి పోలీసులు నామమాత్రపు కేసు కట్టారు, అయితే ఈ కేసులపై టిడిపి శ్రేణులు అనుమానాలు వ్యక్తం చేసాయి.ఈ కేసుల్లో వంశీతో సహా నిందితులను అరెస్ట్ చేయాలని టిడిపి శ్రేణులు అప్పట్లో డిమాండ్ చేసారు.కూటమి ప్రభుత్వంరావడంతో వంశీపై కేసుల సమగ్ర దర్యాప్తు చేపట్టారు. వల్లభనేని వంశీ మరికొన్ని కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నారు. బాపులపాడు మండలం ఆరుగొలనులో టిడిపి నాయకుడు వేములపల్లి శ్రీనివాస రావు దుకాణాలను అక్రమంగా కూల్చివేసిన కేసులో ఏ2గా ఉన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలులో ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుపై హత్యాయత్నం కేసు కూడా ఉంది. గన్నవరం మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాసరనేని రంగబాబుపై దాడి కేసు, హనుమాన్ జంక్షన్‌లో నకిలీ ఇళ్ల పట్టాల కేసుల్లో వంశీ నిందితుడిగా ఉన్నారు. టిడిపి నేత కాసనేని రంగబాబుపై దాడి కేసులో ఇప్పటికే వంశీ అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో వంశీ ప్రధానఅనుచరుడు ఓలుపల్లి మోహనరంగాతో పాటు మరికొందరున్నారు.

**వల్లభనేని వంశీ అరెస్ట్‌పై వైకాంగ్రెస్‌పార్టీఆగ్రహం**

కిడ్నాప్ కేసులో వైఎస్సార్సీ నేత వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్ట్ చేయడంపై వైకాంగ్రెస్‌పారీ ఆగ్రహం వ్యక్తం చేసింది. వంశీని పోలీసులు అక్రమ కేసులో అరెస్ట్ చేశారని మండిపడింది. ఎక్స్ వేదికగా వైకాంగ్రెస్‌పారీ స్పందిస్తూ.. గన్నవరం టిడిపి ఆఫీస్ పై దాడి కేసులో ముందస్తు బెయిల్ పై వంశీ ఉన్నారని తెలిపింది. కేసు పెట్టిన సత్యవర్ధన్ కూడా ఇటీవల తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారని వెల్లడించింది. అయినప్పటికి మళ్లీ వంశీని టార్గెట్ చేసిన కూటమి నేతలు మరో అక్రమ కేసు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టింది. వంశీని ఎపి పోలీసులు అక్రమంగా తరలిస్తున్నారని తెలిపింది. చంద్రబాబూ ఇంకెన్నాళ్లు ఈ కక్షపూరిత రాజకీయాలు? అని ప్రశ్నించింది.

# లోక్‌సభ మార్చి 10కి వాయిదా

## సెలక్ట్ కమిటీకి కొత్త ఆదాయం పన్ను బిల్లు

## ఉభయ సభల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై విపక్షాల ధ్వజం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13:** ఆర్థికశాఖ కొత్తగా రూపొందించిన కొత్త పన్ను చట్టాన్నిఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలోప్రవేశపెట్టిన తర్వాత వెనువెంటనే జెపిసికి నివేదించాలనినిర్ణయించిన సంగతి తెలిసిందే. తదనంతరం లోక్‌సభను వచ్చేనెల పదవ తేదీకి వాయిదావేస్తున్నట్లు స్పీకర్‌ఓంబిర్లా ప్రకటించారు. ఈ బిల్లు సందర్భాంగానే ఉభయసభల్లో పెద్ద ఎత్తున దుమారంలేచింది. వక్ఫ్ సవరణ బిల్లుకు సంబంధించిన జెపిసి నివేదికను కూడా పార్లమెంటులోప్రవేవపెట్టారు. ప్రతిపక్ష సభ్యులు ఈ నివేదికపై తీవ్రస్థాయిలోనిరసన వ్యక్తంచేసారు. తాము వ్యక్తంచేసిన అభ్యంతరాలను ఈ సవరణ బిల్లుపై జెపిసి నివేదికలో పొందుపరచలేదని నిరసన తెలిపారు. అంతకుముందు రాజ్యసభలో కూడా జెపిసి నివేదికపై తీవ్ర వాగ్వాదాలమధ్య నడిచింది. సభాపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గే ఈ నివేదిక ప్రజాస్వామ్య వ్యతిరేకమని వ్యాఖ్యానించారు. జెపిసి ఛైర్మన్ బిజెపి ఎంపి జగదాంబికాపాల్ ఈనివేదికను లోక్‌సభలో ప్రతిపక్షాల నిరసనల మధ్య ప్రవేశపెట్టారు. దీనితో హోంమంత్రి అమిత్‌షా విపక్ష ఆరోపణలపై స్పందించారు. విపక్షసభ్యుల అభ్యంతరాలను నివేదికలో చేర్చడానికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. విపక్ష సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటామని, వారి అభిప్రాయాలు కూడా ఈ నివేదికలో చేరుస్తామన్నారు. మా పార్టీతరపున విపక్ష సభ్యుల ఆందోలనను పరిగణనలోనికి తీసుకుని వారి అభిప్రాయాలను కూడా జోడిసానతమనిప్రకటించారు. ఇందుకు తమపార్టీపరంగా ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఒకసారి వాయిదాపడిన సభ మళ్లీ రెండు గంటలకు సమావేశం అయింది. ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ సభలో కొత్త ఆదాయపు పన్నుచట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ బిల్లునుకూడా విపక్షం వ్యతిరేకించింది. అంతేకాకుండా ఆర్థికమంత్రి ఈ కొత్తపన్నుబిల్లును లోక్‌సభ సెలెక్ట్ కమిటీకి పంపించాలని కోరారు. అదేవిధంగా ఆదానిగ్రూప్‌కు ఖావదా ఎనర్జీ ప్రాజెక్టును కేటాయించడంపై విపక్షం ధ్వజమెత్తింది. ప్రభుత్వం జాతీయ భద్రతా ప్రమాణాలను కూడా సడలించి పాకిస్థాన్ సరిహద్దుల్లో ఈప్రాజెక్ట ఆదానికి అప్పగించిందని ఆరోపించారు. వక్ఫ్‌బిల్లు సవరణల నివేదికతోపాటు ఆర్థికబిల్లు, ఖవ్‌దా ప్రాజెక్టులపై విపక్ష నినాదాలమధ్య లోక్‌సభ మార్చి 10వ తేదీకి వాయిదావేస్తున్నట్లుప్రకటించారు.

## నాటి ట్విట్టర్‌నిషేధం కేసులో ట్రంప్‌తో మస్క్ సెటిల్‌మెంట్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా రాజధాని వాషింగ్టన్‌లోని కేపిటల్ హిల్స్ భవనంపై దాడినేపత్యంలో ట్రంప్‌నకు సంబందించిన పేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్,ఎక్స్ ఒకనాటి ట్విట్టర్ ఖాతాపై విదించిన నిషేధంపైట్రంప్ కోర్టులో ప్రత్యేక దావాలు వేసిన సంగతి తెలిసిందే. రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్‌తో సెటిల్మెంట్ చేసుకునేందుకు ఆసంస్థలు సిద్ధం అయ్యాయి. అందులోభాగంగా ఎక్స్ 10 మిలియన్ డాలర్లకు ట్రంప్‌తో డీల్‌కుదుర్చుకున్నట్లుప్రచారం హోరెత్తింది. అంటే భారతీయ కరెన్సీలో సుమారు 86 కోట్లుగా ఈ డీల్‌ఉంది. 2021లో క్యాపిటల్‌భవనంపై ట్రంప్ అనుచరులు దాడిచేయడంతో ఆయన ట్విటర్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఎక్స్ ఖాతాలపై నిషేధం విధించారు. తిరిగి 2023లో వాటిని పునరుద్ధరించారు. అంతకుముందు ట్రంప్ ఆయా సంస్థలపై దావావేసారు. వీటిని సెటిల్‌చేసుకునేందుకు ఆయా టెక్‌సంస్థలు ముందుకువస్తున్నాయి. మెటా సంస్థ 25 మిలియన్ డాలర్లకు సెటిల్‌మెంట్‌చేసుకున్నట్లు వార్తలువచ్చాయి. ఇదే తరహాలో ఎక్స్ అధినేత కూడా ట్రంప్‌తో డీల్‌కు సిద్ధం అయినట్లు తెలుస్తోంది అయితే ఈ డీల్‌పై రెండువైపులనుంచి ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం లేదు. ఇటీవలి ఎన్నికల్లో మస్క్ ట్రంప్‌నకు మద్దతివ్వడంతోపాటు పాలనపగ్గాలుచేపట్టిన తర్వాత ట్రంప్ ఆధ్వర్యంలోని డోజ్ సంస్థకు ఛీఫ్‌గా కూడా వ్యవహరిస్తున్నారు

## వారం - వర్జ్యం

తేది : 14-02-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
కృ.విదియ రా.9.53
పుబ్బ రా.11.08
వర్జ్యం : ఉ.7.05-8.51
దు.ఉ.9.02-9.48, 2) మ.12.53-1.39
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.5.00-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. దైవదర్శనాలు.

**వృషభం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు నిదానంగా పరిష్కరించుకొంటారు.

**మిథునం:** అనుకోని సమస్యలు ఎదురైన పట్టుదలతో అధిగమిస్తారు. ఖర్చులు.

**కర్కాటకం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**సింహం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు చేసుకొంటారు. వాహనయోగం.

**కన్య :** సంఘంలో మంచి గుర్తింపు పొందుతారు. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు.

**తుల :** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. ప్రయాణాలు.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఖర్చులు పెరుగుతాయి.

**ధనుస్సు:** స్వంత ఆలోచనలతో ముందుకు సాగడం మంచిది. వివాదాలకు దూరంగా వుండండి.

**మకరం:** విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త అవసరం. సోదరుల కలయిక.

**కుంభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. వాహనాలు కొనుగోలు.

**మీనం :** నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. పుణ్యక్షేత్రాల సందర్శనం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రూ.41 కోట్లు పలికిన ఒంగోలు జాతి గిత్త.. సిఎం చంద్రబాబు హర్షం

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ వేదికపై ఒంగోలు గిత్త తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి చంద్రబాబు "ఎక్స్" వేదికగా వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒంగోలు గిత్త రూ.41 కోట్లు పలకడం శుభపరిణామమన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక వారసత్వం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. ఒంగోలు గిత్తలు ఉన్నత జన్యువులు, బలానికి ప్రసిద్ధి చెందాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతిని పరిరక్షిస్తూ పాడి రైతులను ఆదుకోవడానికి కృషి చేస్తోందని వెల్లడించారు. మిలమిల మెరిసే తెల్లటి శరీరం చలి వేడిని తట్టుకునే శరీరత్వం చూపరులను ఆకటుకునే మూపురం రంకెల్లో రాజసం ఒంగోలు జాతి పశువుల పేరెత్తగానే జంతు ప్రేమికుల కళ్లెదుట కదలాడే దృశ్యాలివి. అటువంటి వాటికి పుట్టినిల్లు ప్రకాశం జిల్లా, బ్రెజిల్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ఒంగోలు జాతి గిత్త ఏకంగా రూ.41 కోట్ల ధర పలికింది.



ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

## ఎన్నికల నియమావళిని నిష్పక్షపాతంగా అమలు చేయాలి : కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి కృష్ణాగుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ ఈ నెల 27న జరుగుతుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని నిష్పక్షపాతంగా, సమర్ధవంతంగా అమలుచేయడంలో అప్రమత్తంగా ఉండా లన్నారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య హాల్‌లో ఎంసీసీతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ (ఎఫ్ఎస్‌టీ), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్ఎస్‌టీ), వీడియో సర్వైలెన్స్ టీమ్స్ (వీఎస్‌టీ), వీడియో వ్యూయింగ్ టీమ్స్ (వీవీటీ) సమావేశం జరిగింది. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు సరళితో పాటు ఫిర్యాదుల పరిష్కారం, రిపోర్టింగ్ మేనేజ్మెంట్, ఎలక్షన్ సీజర్స్ తదితరాలతో పాటు ఇకపైనా కోడ్ పటిష్ట అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. నగదు, మద్యం, విలువైన లోహాలు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో 11 చెక్‌పోస్టుల సిబ్బంది, 24 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 11 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. పోలీస్, ఎక్సైజ్, ఐటీ, ఫారెస్ట్, బ్యాంకింగ్ తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రత్యేక బృందాలు ప్రతిరోజు జిల్లాస్థాయి నోడల్ అధికారికి నిర్దేశ ఫార్మాట్లలో నివేదికలు పంపించాల్సి ఉంటుందన్నారు. జిల్లాస్థాయి కాల్ సెంటర్‌కు వచ్చే ఫిర్యాదులు పైనా త్వరితగతిన క్షేత్రస్థాయి బృందాలు స్పందించాల్సిన అవసరముందన్నారు. చెక్‌పోస్టుల వద్ద ఉండే స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవైపు నియమ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూనే మరోవైపు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఆర్వో, సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం, ఎంసీసీ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## 'కల్తీ' నెయ్యి పాపం ఇక ఎవరి మెడకో!

**తిరుమల,పిబ్రవరి 13 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పవిత్రమైన లడ్డూప్రసాదాల తయారీకి జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో కల్తీచేసిన నెయ్యిని సరఫరా చేశారని తేల్చిన సిఐఐ సిట్ అధికారులు మరింత లోతుగా దర్యాప్తుకు చీఫ్ ఈవారంలో తిరుమలకు వస్తున్నారు. ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు క్షేత్రస్థాయిలో కీలక విచారణ చేపట్టి లడ్డూప్రసాదాల కల్తీనెయ్యి వాడకంపై సూత్రధారులు నలుగురిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించిన విషయం విదితమే. వీరిని సిబిఐ కస్టడీకి తీసుకునేందుకు సిద్ధమైంది. గత టిటిడి ధర్మకర్తలమండళ్ళు, గత అధికారుల పనితీరుపై పలురకాల ఆరోపణలు, విమర్శల నేపథ్యంలో వారందరినీ పిలిచి సమగ్ర దర్యాప్తు చేయనున్నారనేది గుప్పుమంటోంది. ఇదే జరిగితే అరెస్టుల వరకు కూడా సిబిఐ వెనుకంజ వేయదనేది హాట్‌టాఫిక్‌గా మారింది. లడ్డూల తయారీకి ఐదుమంది కాంట్రాక్టర్లు టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసిరకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది తేల్చిన సిబిఐ. దేవుని లడ్డూల తయారీలో కల్తీనెయ్యితో గత వైసిపి ప్రభుత్వం, టిటిడి బోర్డు పెద్దలు, టిటిడి అధికారులు అపవిత్రం చేశారనే విమర్శలు చెలరేగాయి. లడ్డూల తయారీలో కల్తీనెయ్యి ఘటనపై టెండర్లు కేటాయించి నప్పటినుండి నెయ్యి సరఫరా చేసిన రోజుల వరకు సమగ్రంగా దర్యాప్తు చేపట్టారు. ఇంకా ఈ అనుమానాల్లో ఉన్న వివరాలను రాబడుతున్నారు. కీలకంగా మారిన ఈ కేసులో నేడు ఎలాంటి మార్పు ఉండబోతోందనేది గుబులురేకెత్తిస్తోంది.

## వెంకన్న ఆశీస్సులందుకున్నాం - తండేల్ చిత్ర బృందం



**తిరుమల,పిబ్రవరి 13 ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నామని తండేల్ చిత్రం బృందం తెలిపింది. గురువారం ఉదయం తిరుమలేశుని ఆలయం వద్దకు ఈ చిత్ర బృందం చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. అందరి ప్రేక్షకుల ఆదరణతో విజయవంతంమైందన్నారు.

## కువైట్ నుంచి తిరుపతికి నేరుగా విమాన సర్వీసులు

### అంబాసిడర్‌తో ఎంపిలు రఘునాథరెడ్డి, గురుమూర్తి



**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ఓపెన్ స్కై పాలసీ కింద ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుపతికి నేరుగా కువైట్ నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులు నడపాలని ఎంపీలు మేడా రఘునాథరెడ్డి గురుమూర్తిలు గురువారం కువైట్ అంబాసిడర్ ను కలిసి మెమొరాండం అందజేశారు. ఢిల్లీలోని కువైట్ రాయబార కార్యాలయంలో వైసిపి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి లు కువైట్ అంబాసిడర్ మెషల్ ముస్తఫా అల్ షేమాలితో భేటీ అయ్యారు. వేలాదిమంది గల్ఫ్ దేశాలకు ముఖ్యంగా కువైట్ కు జీవనోపాధి కోసం వెళ్లి ఉన్నారని వివరించారు. కువైట్ నుంచి వారు వచ్చేందుకు చెన్నైకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అందుకే రాయలసీమ ప్రాంత వలస కార్మికుల కోసం తిరుపతికి కువైట్ నుంచి సర్వీసులను నడపాలని కోరారు. దీనివల్ల ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఇబ్బందులు కూడా తప్పుతాయని వివరించారు.

# బిజెపిని తిరుపతిలో అగ్రస్థానంలో నిలబెడతాం

### - స్మార్ట్ సిటీకి రూ.2700కోట్లు - ప్రపంచ స్థాయి రైల్వేస్టేషన్‌కు రూ.500కోట్లు

### తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్



తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలో బిజెపి పార్టీని అగ్రస్థానంలోని లబెడుతామని బిజెపి పార్టీ తిరుపతి జిల్లా నూతన అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక సరస్వతీ ఆడిటోరియంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ మండల, కార్యకర్తల సమావేశానికి విచ్చేశారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన సామంచి శ్రీనివాస్‌కు రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్ ఘనస్వాగతం పలికారు. సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్‌కుమార్‌తో పాటు మాజీ అధ్యక్షుడు చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కంద్రిగ.ఉమ, జిల్లా కార్యదర్శి అసెంబ్లీ కో కన్వీనర్ మేళాగారంసుబ్రమణ్యంరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా తొలిసారి శ్రీకాళహస్తికి విచ్చేసిన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి పార్టీ ఒప్రత్యామ్నాయ పార్టీగా బలీయమైన రాజకీయశక్తిగా మారుతోందన్నారు. పార్టీలో ఏకమిటీ సభ్యులను నియమించాలన్నా బూత్ కమిటీ నుంచి రాష్ట్ర కమిటీ వరకు ఎన్నికలు ఉంటాయన్నారు. ఈనెల 18వ తేదీన తిరుపతిలో జరిగే చక్రి హోటల్‌నందు నిర్వహించే మండల అధ్యక్షులు సమావేశానికి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ విచ్చేస్తున్నారని ఈసమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. గడచిన ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యిందని, ప్రజల ఆస్తులను దోచుకునే పరిస్థితి చోటుచేసుకుందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి చేసేందుకు కేంద్రం ముందుకు వస్తోందన్నారు. తిరుపతి జిల్లాలో వేలకోట్లు ఖర్చుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని స్మార్ట్‌సిటీకి రూ.2,700కోట్లు, ప్రపంచ స్థాయి రైల్వేస్టేషన్ కోసం రూ.500కోట్లు నిధులు వెచ్చిస్తోందన్నారు. రేణిగుంట నుంచి నాయుడుపేట వరకు 57కి.మీ రోడ్డుకు రూ.2,757కోట్లు నిధులు వెచ్చిండంతో పాటు, తిరుపతి విమానాశ్రయం నుంచి కడప వరకు నాలుగు లైన్ల రోడ్డు కోసం రూ.3,300 కోట్లుతో పనులు చేపడుతున్నామన్నారు. చెన్నై బెంగుళూరు కారిడార్(క్రిస్) సిటీ ఏర్పాటుతో కొత్త ప్రాంతాల నుంచి ఆరోగ్య సంబందమైన ఉత్పత్తులు పరిశ్రమలు వస్తాయని దీంతో 6లక్షల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. బిజెపి పార్టీని విస్తరించి బలోపేతం చేయడమే తన లక్ష్యమన్నారు. మిగిలిన నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీ స్థితి గతులను తెలుసుకుని నివేదికను సంఘటన మంత్రి మధుకర్‌కు అందిస్తామన్నారు.

## విశాఖ రైల్వే జోన్‌ను స్వాగతిస్తున్నాం

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్



డిఆర్ఎం గుప్తాకు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త** విశాఖ రైల్వే జోన్‌ను స్వాగతిస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ తెలిపారు. ఈ మేరకు ఆయన డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ద్వారా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌కు వినతిపత్రం అందచేశారు. రైల్వే శాఖ విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా ఏర్పాటు చేయనున్న విశాఖ సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఆదాయం కోల్పోకుండా,ఆదాయం పెంచే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈజోన్ పరిధిని ఆదాయం అధికంగా ఉన్న రైల్వే లైన్లను కొంతభాగం తూర్పు కోస్తా రైల్వే జోన్ కేంద్రంగా న్న జోన్‌కు కిరణ్ డోల్ రైల్వే లైనును,దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు,గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రాయచూర్ ఔటర్ వరకు సికింద్రాబాద్ జోనులో కలపడం వల్ల కొత్తగా ఏర్పడిన విశాఖపట్నం సౌత్ కోస్ట్ రైల్వే జోన్ పెద్దఎత్తున ఆదాయం కోల్పోతోందన్నారు. కిరణ్ డోల్ రైల్వే లైన్ నందు ఇనుప ఖనిజం గనులు ఉన్నాయన్నారు. ప్రతిరోజు వంద నుండి 200వరకు గూడ్స్ రైళ్ల ద్వారా రవాణా జరుగుతుండటం వల్ల భువనేశ్వర్ ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్‌కు పెద్దఎత్తున ఆదాయం సమకూరుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా రాయచూర్ వాడి సెక్షన్‌లోని ఆర్‌టిపిఎస్ విద్యుత్ కేంద్రం ఉందన్నారు. ఇక్కడి నుండి ప్రతిరోజు 50నుండి వందవరకు గూడ్స్ రైళ్ల రవాణా జరుగుతోందన్నారు. ఈ ఆదాయాన్ని కూడా కోల్పోయి,సికింద్రాబాద్ రైల్వే జోన్‌లో కలిపే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ రెండు కోల్పోవడం వల్ల విశాఖపట్నం రైల్వే జోన్ ఆదాయం పూర్తిగా తగ్గిపోతోందన్నారు. భవిష్యత్తులో ఆదాయం లేని రైల్వే జోన్ ఎందుకనే ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి అని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కిరణ్ డోల్ రైల్వే లైను కలపాలన్నారు. గతంలో చిత్తాపూర్ వరకు ఉన్న రైల్వే లైన్‌ను గుంతకల్లు రైల్వే డివిజన్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వీటితో పాటు పురాతనమైన గుంతకల్లు రైల్వే డివిజన్ కేంద్రమైన రైల్వే స్టేషన్ నందు ఇంతవరకు 24బోగీలు నిలపగలిగే సామర్థ్యం కలిగిన పిట్ లైను లేకపోవడం శోచనీయమన్నారు. రైల్వే కోచింగ్ డిపోలు,రైల్వే పిట్ లైన్లు విజయవాడ డివిజన్‌లో విజయవాడ,కాకినాడ,నరసాపూర్,మచిలీపట్నంలలో ఉండగా గుంతకల్లు డివిజన్‌లో కేవలం ఒక్క తిరుపతిలో మాత్రం కోచింగ్ డిపో,పిట్ లైన్ ఉందన్నారు. గుంతకల్లు స్టేషన్‌లో కూడా యుద్ద ప్రాతిపదికన 24బోగీలు నిలిపే పిట్లైన్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కరోనా సమయంలో రద్దు చేసిన గుంతకల్లు-బళ్లారి ప్యాసింజర్ రైలును పునరుద్ధించాలన్నారు.

## రాష్ట్రంలో కొనసాగుతున్న సర్వేలు

### - అనర్హులకు ఇక మంగళం

**సచివాలయం,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇప్పటికే వేలమంది అనర్హులను పెన్షన్లు,ఇళ్ళ స్థలాలు గత ప్రభుత్వంలో పొంది ఉన్నారు. అలాంటి వారిని గుర్తించి వారిని అనర్హులుగా చేసి అరు హైన వారందరికీ లబ్ధి కలిగించే పనిలో అధికారులు ఉన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలలు అందేలా చేయడానికి కట్టుబడి ఉందని,సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళా య్ణ్ తొలి నుండి చెబుతున్నారు. గతంలో వైకాపా ప్రభు త్వం వాలంటీర్ల ద్వారా ఇష్టానుసారంగా పెన్షన్లు,ఇళ్ళ స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే, దీనితో కూటమి ప్రభుత్వం నిష్పక్ష పాతంగా సర్వే జరిపించి ఎంత భారమైన అందరికి ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామ సచివాలయంలో వివరాలు తెలిపినా విచారణ జరిపి పెన్షన్లు,ఇళ్ళ స్థలాన్నీ ఇవ్వాలని తెలిపారు. గత ప్రభుత్వం గ్రామంలో 60గజాలు, స్థలం కేటాయించిన విషయం తెల్సిందే అయితే కూటమి ప్రభుత్వం గ్రామాల్లో 150గజాల స్థలం,పట్టణాల్లో 100గజాల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. దీంతోచాల మంది లబ్దిదారులు గతంలో పొందిన స్థలంలో ఇళ్ళు కట్టేందుకు నిరాకరించారు. మరి ముఖ్యంగా స్థలాల సేకరణ కూడా రెవెన్యూ అధికారులకు తలనొప్పిగా మారింది. ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతగా పొలాల ధరలు పెరగడంతో రైతులు పొలాలు ఇవ్వడం లేదు. ఈ సందర్భంలో ప్రభుత్వ అధికారులు ఎలా ముందుకు వెళ్తారో ప్రభుత్వహామీ ఎలాసాధ్యం అవుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఇంద్రకీలాద్రిలో లీజు ముగిసిన హోటల్ తొలగింపు



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 13, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారి ఆలయానికి వచ్చే దారిలో కనకదుర్గానగర్‌నందు లీజు ముగిసిన హోటల్‌ను ఆలయ ఇఓ కె రామచంద్రమోహన్ ఆదేశాల మేరకు గురువారం తొలగించారు. అనంతరం సదరు స్థలాన్ని శుభ్రం చేయించి భక్తుల రాకపోకలకనువుగా తీర్చిదిద్దారు. - ఈనెల 16న సంకటహార చతుర్ది హోమం: ఈనెల 16వ తేదీ సంకష్ట హర చతుర్ది హోమం నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. సకల విఘ్నాలకు అధిపతి శ్రీ విఘ్నేశ్వరుని ఆరాధించడం వల్ల సకల జయం కలుగుతుందని ప్రతీతి అయినందున ఈ సంకష్టహర చతుర్ది హోమం లో పాల్గొన దలచిన భక్తులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కనకదుర్గమ్మ.ఓఆర్‌జి. లేదా హెచ్‌టిటిపిడబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎపిటెంపుల్స్.ఎపి.జిఓవి.ఇన్ నందు, వాట్సాప్ 9552300009 ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు.

## వంశీని నెలరోజుల్లోనే లోపల వేయించేవాళ్లం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** తప్పులపై తప్పులు చేస్తూ చివరి వల్లభనేని వంశీ పోలీసులకు చిక్కారని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో చేసిన తప్పు నుంచి తప్పించుకునేందుకు మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మరో నేరానికి పాల్పడ్డారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక నాయకుడు క్యాసినో పెట్టి నోరుంది కదా అని బూతులు తిట్టాడు. మరో నాయకుడు కట్టుకున్న భార్యనే బియ్యం స్కామ్‌లో ఇరికించాడు. ఇంకో నాయకుడు పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడ్డాడు. ఈ చర్యలన్నింటినీ ఉపేక్షించాలా? కక్షపూరితంగా చేయాలనుకుంటే అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే అందరినీ లోపల వేయించేవాళ్లం అని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. వల్లభనేని వంశీ పాపాలపుట్ట బద్దలైందని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. ఫిర్యాదు దారుడినే కిడ్నాప్ చేసి తప్పుడు సాక్ష్యాలు చెప్పించారని ఆరోపించారు. వందల కోట్ల దోపిడీకి ఆయన పాల్పడ్డారన్నారు. అరెస్ట్ సమయంలో వంశీ ఎవరితో మాట్లాడారో బయటపెట్టాలని దేవినేని డిమాండ్ చేశారు. తల్లిపాలు తాగి రొమ్మును గుద్దిన క్రూరమృగం వల్లభనేని వంశీ అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. వంశీ మాట్లాడిన భాష, చేసిన నేరాలు, అక్రమాలు, దౌర్జన్యాలపై సిట్‌తో దర్యాప్తు చేయించాలన్నారు.

## కోనసీమ ప్రభల తీర్థాన్ని రాష్ట్రోత్సవంగా ప్రకటించాలి

### ముఖ్యమంత్రిని కోరిన సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి



**విజయవాడ, ఫిబ్రవరి13, ప్రభాతవార్తప్రతి నిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొదపాటి బుధవారం సచివాలయంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కలిసి కోనసీమ ప్రభల తీర్థాన్ని రాష్ట్రోత్స వంగా ప్రకటించాలని అభ్య ర్థించారు. 400 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మహోత్సవం ప్రతీ ఏటా 4 లక్షల మందికి పైగా భక్తులను ఆకర్షిస్తూ, కోనసీమ ప్రాంతపు సంప్రదా యాలకు, ప్రజా సంస్కృతికి ప్రతిబింబంగా నిలుస్తోందని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు మరియు భారత ప్రభుత్వ సంస్కృతి మంత్రిత్వ శాఖ కూడా ఈ ఉత్సవాన్ని ప్రశంసించారని తేజస్వి పొదపాటి తెలిపారు. ఈ ప్రతిపాదనను ఇప్పటికే పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ గారికి సమర్పించామని వారు ఈ విషయంలో సానుకూలంగా స్పందించారని, కోనసీమ ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల ఆయన పూర్తి అంకితభావంతో ఉన్నారని ఆమె తెలియజేసారు .కోనసీమ ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తింపు ఇవ్వడం వల్ల తెలుగు సంస్కృతి పునరుద్ధరించబడటమే కాకుండా, స్థానికంగా ఘనంగా జరుపుకునే సంప్రదాయాలకు మరింత గౌరవం చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఈ ప్రతిపాదనపై సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు అని తేజస్వి పొదపాటి తెలిపారు.

## నిర్ధేశిత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి

### - సమీక్ష సమావేశంలో సీనియర్ డిసిఎం మనోజ్

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు ప్రతిఒక్కరు అంకిత భావంతో కృషి చేయాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎన్ మనోజ్ కోరారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో డిసిఎం శ్రీకాంత్‌రెడ్డి,ఎసిఎం ధనుంజయ కమార్ సింగ్‌లతో కలిసి చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్లు,సీనియర్ సబార్డినేట్లు, సీనియర్ డిసిఎం కార్యాలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు తీసుకోవాల్సిన అంశాలపై కార్యచరణ ప్రణాళిక కోచిర్ ఎర్నింగ్స్,ఫ్రైట్ ఎర్నింగ్స్,ఔట్ స్టాండింగ్ బకాయిలను రాబట్టడంతో పాటు మెరుగైన ఫలితాలు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. రానున్న వేసవి కాలంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా చేపట్టిన వసులను,ప్రయాణికులకు,దివ్యంగాజన ప్రయాణికుల సౌకర్యాలను,రానున్న రోజుల్లో పెరుగుతున్న రైలు సర్వీసులకు బోగీల డిమాండ్‌ను తగ్గించేందుకు ప్రతిఒక్కరు నిర్మాణాత్మక విధానంతో ప్రతిఒక్కరూ సిద్ధంగా ఉండాలని కోరారు.

## ఐఎ అండ్ ఎడి సౌత్ జోన్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా కర్ణాటక, రన్నరప్‌గా కేరళ జట్లు

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఐఎ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్ ఛాంపియన్ గా కర్ణాటక, రన్నర్ గా కేరళ జట్లు నిలిచాయి. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్ మరియు అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 నుండి 13 వరకు గడిచిన నాలుగు రోజులుగా మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తెలంగాణ రాష్ట్రాల జట్ల మధ్య క్రికెట్ పోటీలు పోటాపోటీగా జరిగాయి. టోర్నమెంట్ ఆద్యంతం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన కర్ణాటక జట్టు అంతిమంగా ఛాంపియన్ గా నిలిచింది. కర్ణాటక టీం బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ ఇలా అన్ని విభాగాల్లో రాణించి సమిష్టి కృషితో విజేతగా నిలిచింది. నాలుగో రోజు గురువారం ఉదయం 9.30 గం.లకు ప్రారంభమైన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. ఫైనల్ మ్యాచ్ కర్ణాటక, కేరళ జట్ల మధ్య జరిగింది. మొదటిగా బ్యాటింగ్ చేసిన కర్ణాటక జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 190 రన్స్ చేసింది. కర్ణాటక బ్యాట్స్ మెన్ అర్జున్ హుయసాల 194.12 స్ట్రైక్ రేట్ తో కేవలం 49 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్స్ లు కొట్టి 99 రన్స్ చేసి అందరినీ ఆకట్టుకున్నారు. 1 పరుగు తేడాతో సెంచరీ చేసే అదృష్టం కోల్పోయారు. టోర్నమెంట్ లో ఒక మ్యాచ్ లో అత్యధిక రన్స్ చేసిన బ్యాట్స్ మెన్ గా అర్జున్ హుయసాల టాప్ స్కోరర్ గా నిలిచారు. శరత్ బి.ఆర్ 12 బంతుల్లో 31 పరుగులు వేగంగా చేసి జట్టు స్కోర్ పెరిగేందుకు కృషి చేశారు. చివర్లో నికిన్ జోస్ వేగంగా ఆడే ప్రయత్నం చేసి చక్కని షాట్లతో ప్రేక్షకులను అలరించారు. కర్ణాటక జట్టు స్కోర్ 200కు పైగా చేరుతుందని అనుకున్నప్పటికీ వెంటవెంటనే వికెట్లు పడటంతో స్కోర్ బోర్డు చివర్లో నెమ్మదిగా కదిలింది. కేరళ బౌలర్లలో అంకిత్ మిశ్రా 4 ఓవర్లు వేసి 30 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టారు. ఎస్. మిథున్ 4 ఓవర్లలో 35 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. 191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేరళ టీం నిర్దేశిత 20 ఓవర్లలో 162 పరుగులు చేసి 10 వికెట్లు కోల్పోయింది. కేరళ బ్యాట్స్ మెన్ మణుకృష్ణన్ 23 బంతుల్లో 42 పరుగులు చేయగా, శ్యామ్సన్ 20 బంతుల్లో 30 పరుగులు, ఎండీ షహబాజ్ హుస్సేన్ 19 బంతుల్లో 26 పరుగులు చేసి జట్టును గెలిపించే ప్రయత్నం చేశారు. కానీ కర్ణాటక బౌలర్ ఆదిత్య 4 ఓవర్లలో కేవలం 18 పరుగులే ఇచ్చి కీలకమైన 3 వికెట్లు పడగొట్టారు. నికిన్ బోస్ అటు బ్యాటింగ్ లోనూ రాణించడమే గాకుండా బౌలింగ్ లోనూ 4 ఓవర్లు వేసి 37 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టారు. మరొక బౌలర్ జై 3 ఓవర్లు వేసి 21 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టి కర్ణాటక జట్టు ఛాంపియన్ గా నిలవడంతో తమదైన పాత్ర పోషించారు. టోర్నమెంట్ లో ఇప్పటివరకు కేరళ జట్టుపై జరిగిన ప్రతి మ్యాచ్ లో కర్ణాటకనే పైచేయిగా నిలవడం విశేషం.. టోర్నమెంట్ ఆంధ్రా తెలంగాణ, తమిళనాడు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ల్లో కేరళ నెగ్గింది. కానీ ఫైనల్ లో మెరుగైన ఆటతీరును కనబర్చినప్పటికీ ఓటమిపాలైంది. అనంతరం జరిగిన మ్యాచ్ ల్లో కర్ణాటక జట్టు, ఆంధ్రాతెలంగాణ జట్లపై పై తమిళనాడు టీం విజయం సాధించినప్పటికీ సెమీఫైనల్ లో ఓడిపోయింది.. ఆంధ్రా తెలంగాణ టీం మంచి ఆటతీరును కనబర్చినప్పటికీ గెలుపు రుచి చూడకపోవడం బాధాకరం. కానీ మంచి ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకోంది. కర్ణాటక, కేరళ జట్ల మధ్య జరిగిన ఐఎ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్2025 ఫైనల్ మ్యాచ్, ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించి వారి చేతుల మీదుగా టోర్నమెంట్ విజేతగా నిలిచిన కర్ణాటక జట్టుకు ఛాంపియన్ ట్రోఫీని అందజేసారు. టోర్నమెంట్ లో 9 వికెట్లు తీసి బెస్ట్ బౌలర్ గా కేరళకు చెందిన అంకిత్ మిశ్రా నిలవగా తమిళనాడు కు చెందిన వేదాంత్ భరద్వాజ్ బెస్ట్ బ్యాట్స్ మెన్ గా నిలిచారు. బెస్ట్ ప్లేయర్ గా కర్ణాటక కెప్టెన్ జె.సుచిత్ నిలిచారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు మాట్లాడుతూ ఆసక్తిగా మ్యాచ్ జరిగిందని తెలిపారు.

వార్త

మానవుడన్నాక ఏవో గుణదోషాలుండడం సహజమే! ఏదో ఆవేశం వల్ల కటువుగా మాట్లాడినంత మాత్రాన అతడి స్వభావం అంతేకాబోలు అనుకోరాదు.

-శరత్‌చంద్ర

# అవి అనుచితాలేనా?


ప్రజాస్వామ్యంలో ఎన్నికలు తప్పవు. ఎన్నికలంటే జయాపజయాల చక్రబంధంలో చిక్కుకుని విజయం కోసం ప్రతి రాజకీయ పార్టీ ఓటర్లను ఆకర్షించడం కోసం ప్రలోభాల ఎరగా ఎన్నికల మేనిఫెస్టోలు విడుదల చేస్తాయి. ఆనక నెగ్గితే వాటన్నిటినీ అమలు చేస్తాయి. ఎన్నికల సమయంలో గృహోపకరణాలు, వస్త్రదానాలు, నగదు పంపిణీలు సర్వసామాన్యం. తమ అభ్యర్థుల గెలుపుకోసం వారిపై తాయిలాల వల విసరడం వంటి ప్రలోభాల ఎరవేస్తారు. ఎన్నికలొచ్చినప్పుడు ఉచితాలు తీసుకుంటే తప్పేమీ లేదనే భావనతో వాటిని తీసుకోవడం కూడా పద్ధతేనని ధోరణిలో ప్రజల మనస్తత్వం సాగిపోతున్న రోజులివి. కాగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఇలాంటి 'ఉచితాలపై' బుధవారం అసహనం వ్యక్తం చేసింది. ఎన్నికల సమయంలో ఆయాచిత లబ్ధి సమకూర్చినా, అధికారంలోకి వచ్చాక ఉచితాలంటూ ప్రజలకు గంపగుత్తగా పంపిణీ చేసినా అవన్నీ ప్రజల్ని పనిపాటలకు దూరం చేయడమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలంటూ దాఖలైన ఒక పిటీషన్‌ను మంగళవారం జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌లు విచారణ సందర్భంగా ఉదహరించిన విషయాలివి. కాగా ఉచితాలు ఏ రూపంలో అందించినా వాటి స్వీకర్తల భవిష్యత్‌ను నాశనం చేయడమేనని వారిని పరాన్నజీవులుగా మారుస్తున్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. సమాజ ప్రగతిలో ప్రజాభాగస్వామ్యాన్ని ఆశించడానికి బదులు ఉచితాలతో వారిని సోమరులుగా తయారు చేయడంసబబుకాదని ధర్మాసనం అభిప్రాయం. ఎన్నికల నాటి ప్రలోభాలు ఓటర్లకు 'ఎర'గానే భావించాలి కాదనలేం. కాగా ఉచిత పథకాలకన్నా ఆయా వర్గాలకు ప్రత్యామ్నాయ ప్రయోజనాలు కల్పించవచ్చు కదా! అప్పుడేవారు దేశాభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములుగా మారతారనేది ధర్మాసనం వ్యాఖ్య. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఎన్నోపథకాలకోసం ప్రజలు ఎదురుచూడటమే వారికి సరిపోతుంది. వారువేరే ఏ పనీ చేసుకోకుండా ఉచిత లబ్ధికిఅలవాటు పడిపోతు న్నారని వ్యాఖ్యానించారు. పనిదొరికితే పని చేయనివారెవరూ ఉండరనీ సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనకు జస్టిస్ గవాయ్ తిప్పికొట్టారు. మహారాష్ట్రలో ఉచితాల కారణంగా రైతుకూలీలు దొరకడం లేదు. దీనిని గురించి తెలుసుకొమ్మని సున్నితంగా వివరించారు.ప్రజల్ని ప్రధాన జీవనస్రవంతిలోకి తీసుకొచ్చే ప్రత్యామ్నాయాల కోసం ఆలోచించకుండా ప్రభుత్వ ఖజానా నుంచి ఉచిత లబ్ధి పొందొచ్చుననే ఆలోచన వారిలో రేకెత్తించరాదన్నది నిజమే. ఈ సందర్భంగా పేదలకోసం ప్రభుత్వాలు అసలేమీ చేయడం లేదనే వాదనకూడా మంచిది కాదన్నారు. కష్టపడకుండా వచ్చే పథకాల కోసం ఎదురుచూస్తూ సామాన్య ప్రజానీకం పనిచేయడానికి ఇష్టపడడం లేదని మరోవ్యాఖ్య.వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తాను మహా రాష్ట్ర ఎన్నికల సందర్భంగా ప్రకటించిన 'లాడ్లీ బెహన్' పథకాన్ని గుర్తుచేస్తూ ఆసందర్భంలో వ్యవసాయ పనులకు కూలీలు లభించని పరిస్థితులను తాను తెలుసుకున్నానని జస్టిస్ గవాయ్ వివరించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్నదిదే కనుక సుప్రీంకోర్టు విస్తృతంగా చర్చించింది. ఇంకాలోతుగా విషయ పరిశీలన చేసేందుకు నీతి ఆయోగ్, ఆర్థికసంఘం, లాకమిషన్, ఆర్బీఐతోపాటుపాలక ప్రతిపక్షాలు, ఇతర సామాజిక సంస్థల్లోని వ్యక్తులు సభ్యులుగా ఉండాలి.అంతేకాదు ఉచితాల కట్టడికి ప్రత్యేక కమిటీలుండాలి. ఉచితాలనేవి పేదరిక నిర్మూలనకు ఏమాత్రం సహకరించవని, ప్రజల ఆర్థికపరిస్థితులను ఏమాత్రం మెరుగుపరచలేవని స్పష్టం చేస్తున్నాయి. ఎన్నికలవేళ పోటీలో ఉన్న అభ్యర్థులనుండి నగదు, వివిధర కాలైన కుక్కర్లు, గ్యాస్ స్టౌవ్‌లువంటి గృహోపకరణ వస్తువులను తీసుకుంటున్నారంటే తమకు తాత్కాలిక లబ్ధి, సౌకర్యం దొరికినా వాటికి ఆశపడినతీరు,ఆశపెట్టిన తీరునుగమనిస్తే ఓట్లు కొనుగోలు జరిగినట్లే భావించాలి. ఇలాంటి ప్రక్రియలో అనుచిత లబ్ధిపొందితే భవిష్యత్ సౌకర్యాలను బలి పెట్టినట్లే అవుతుంది. గెలిచిన ప్రజాప్రతినిధిని ఏవిషయంలోనూ నిలదీసే పరిస్థితి కానరాదు. ప్రశ్నించేతత్వాన్ని వదిలేయ వలసివస్తుంది. అంటే పరోక్షంగా వారినుంచి లంచంతీసు కున్నట్లే అవుతుంది.కనుక వారుకూడా తాను ఓట్లు కొను క్కున్నప్పుడు ఎవరికీ జవాబివ్వక్కర్లేదన్న ధీమాను వారికి కల్పించినవారవుతాము. ఇక ప్రభుత్వాల సంగతి వస్తేమనం కట్టేపన్నులనే మరోరూపంలో మనకు ఇస్తున్నారు. వారు ప్రభుత్వం తరపున ఇచ్చేదంతామనదే. అందుకే మనకొచ్చే సదుపాయాలను మనమే వదులుకున్నట్లు భావించాల్సి వస్తుంది.ఇప్పుడున్నదిప్రజాస్వామ్యా? ధనస్వామ్యమా? అని ప్రశ్నించుకుంటే మనకళ్లెదుట అనుభవాలను క్రోడీ కరించుకోగలిగితే ఆ రెండూనుఅని చెప్పుకోవాల్సి న పరిస్థితి. తాత్కాలికంగానైనా ఉచితాలు తమ కడుపు నింపుతున్నాయన్న భావనలో ఉన్ననిరుపేదలకు అన్నార్తులకు సుప్రీం వ్యాఖ్య కాస్తంతనష్టమే. ఎన్నికలో ధన ప్రవాహం, మద్యం వినియోగం సర్వసాధారణమైన రోజుల్లో కొనసాగింపుగా రాజకీయ పార్టీలు ఉచితపథ కాలు, నగదుబదిలీ పథకాలు ప్రచారంలోకివచ్చాయి. దాదాపు అన్నిరాష్ట్రాల్లో అమలవుతున్నాయి కూడా. ఇప్పుడు ఉన్నట్టుండి అలాంటి ప్రలోభాలను మార్చేస్తే భరించలేని పరిస్థితులున్నాయి. ప్రభుత్వాలు ఒకలా తలిస్తే, ప్రజలు మరోలా తలచి ధర్మాసనాలు మరోతలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిదికాదేమో! వీటిపైన సమగ్ర విధానాలను రూపకల్పన చేయడానికి ప్రత్యేక అధ్యయనం అవసరం.

పని చేయడానికి అలవాటైతే ఆ తరువాత అది లేకుండా ఉండడం కష్టమవుతుంది. ఈ ప్రపంచంలో ప్రతి విషయం పనిమీదే ఆధారపడి ఉంటుంది.



థామస్ ఫుల్లర్

సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తరువాత తరంవారే ప్రతిభను గౌరవించేది.



కోల్టన్

## ప్రజావాక్కు



### నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి

వేసవిముంచుకొస్తున్న వేళనీటి సంరక్షణ చర్యలు అత్యవసరం అయితే ఆ చర్యలు ప్రస్తుత అవసరాలను తీర్చుకోవడంతోపాటు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సాగాల్సిన అవసరం ఉంది. అవుతే ఉపాధి హామీలో చిన్న నీటి కుంటలు, పార్కులేషన్ టాంక్స్ నిర్మాణం పైన గ్రామీణ అబివృద్ధి శాఖ అధికారులు దృష్టి సారించాలి. ఇకపోతే రైతులకు కూడా భూగర్భ జలం పెరగడంతోపాటు పశు పక్షాదులకు దాహం తీరే అవకాశం ఉంటుంది. దానివల్ల వేసవిలో కూలీలకు పని దొరకడంతోపాటు ఇంకా నీరు భూమిలోకి ఇంకి జల మట్టం పెరుగుతుంది.

-భారత అవినాష్, జనగామ

### బిల్లుల బకాయిల మాటేమిటి?

చంద్రబాబు హామీలు అమలు చేయడం లేదని, ఆయన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు జగన్ మోహన్ రెడ్డి పిలుపు ఇచ్చారు! అయితే జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి అక్కడ ప్రభుత్వాన్ని నిలదీయకుండా నేతలకు ఉచిత సలహా ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది. అసలు జగన్ మోహన్ రెడ్డి పోతూపోతూ అక్షరాలా ఒక లక్షా ముప్పై ఆరువేల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ పెట్టి పోయారు! ఆ విషయం పై ఆయన ప్రజలకు సమాధానం చెప్పాలి?ఉనికి కాపాడుకోవడానికి ఇటువంటి చౌకబారు ఎత్తుగడలు పని చేయవు. ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారు.జగన్ మోహన్‌రెడ్డి అసెంబ్లీకి వెళ్ళకపోవడం పిరికిపంద చేష్టగా ప్రజలు భావిస్తున్నారు.

- జి.ఆర్. కృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీఎస్టీల సంక్షేమం కోసం వారి హక్కులు చట్టాలు అమలుకోసం 1989 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుచేయడం జరిగింది. భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం కొన్ని నిబంధనలను రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, చిన్నరాష్ట్రాల ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు కొన్ని నిబంధనలను రూపొందించడం జరిగింది. ఈ చట్టాలపై తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని వేల గ్రామపంచాయతీలలోని ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీలలో ప్రజలకు అవగాహన కల్పించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పెండింగ్ కేసుల మాటేమిటి?

రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫైళ్ళను వేగవంతంగా పరిష్కరించాలని మంత్రులను, అధికారులను పదే పదే ఆదేశిస్తున్నారు. అంతే ముఖ్యమైన పెండింగ్ కేసులు మాత్రం పట్టించుకోవడం లేదు? నిజానికి ఇటీవలి కాలంలో అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరిని అరెస్టుచేసినా వారిపై పదుల సంఖ్యలో ఏళ్ల తరబడి విచారణకు రానికేసులు బహిర్గతం అవుతున్నాయి. వేలకోట్ల రూపాయలు దోచుకున్న ప్రజాప్రతినిధుల కేసులు సంవత్సరాల తరబడి పరిష్కారానికినోచుకోవడంలేదు? ఈ విషయం ముఖ్యమంత్రి గారికి తెలియదా? వీటి సత్వర పరిష్కారానికి మన పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో ఎందుకు అడగటం లేదు? అభివృద్ధి ఫలాలు కొంతమంది నేతలు దోచుకుంటే ఇక ఆ అభివృద్ధి వలన ప్రజలకు ఒరిగిందేముంది?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### పుస్తకాలు చదవండి

పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు కరెంట్ అఫైర్స్ కొరకు తెలుగు దినపత్రికలు, ద హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, టైమ్స్ ఆఫ్‌ఇండియా వంటి ఆంగ్లదినపత్రికలు చదవాలి. వియోన్, డిడి ఇండియా, రాజ్యసభ టివి వంటి ఆంగ్ల న్యూస్ చానల్స్ చూడాలి ఇండో లోగస్, యోజన, ఫైన్ ఇండియా మాసపత్రికలు చదవండి.

-పుట్లూరి రాంనర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

### ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు పుణ్యస్నానాలు ఆచరించి తమ టెంపో కారులో తిరిగి వస్తున్న తెలంగాణాకు చెందిన తెలుగు వారు జబల్ పూర్ దగ్గర నిర్లక్ష్యంగా వేగంగా ఎదురు వస్తున్న లారీ బలంగా ఢీకొనడంతో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.భగవద్దర్శనానికి వెడుతున్నప్పుడు తిరిగి వస్తూన్నప్పుడు భక్తుల వాహనాలు ప్రమాదాలకు గురై మరణాలు సంభవిస్తున్నాయి.తొక్కిసలాటలో చనిపోయిన వారెంతమందో గతంలో, ఇప్పుడు కుంభమేళాలో కూడా చూసాం. ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికి ప్రమాదాలు తప్పటంలేదు. భగవంతుడు తనభక్తులకు రక్షణఎందుకు కల్పించడంలేదు? తనను నమ్మిన వారిని ఎల్లప్పుడు కాపాడతానని కదా భగవద్గీత సాక్షిగా వాగ్దానం చేసాడు. భక్తిలో లోపం ఉందా? మునులు, మహర్షులు కూడా అర్థం చేసుకొనివే దైవలీలలు. ఏది ఏమ యినప్పటికి మన జాగ్రత్తలు మనం తీసుకోవాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఉద్యోగ కల్పనకు ఏదీ ప్రాధాన్యత?

**మన జనాభా ఆర్థికవ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68 శాతం జనాభా దేశంలో 15 సంవత్సరాల నుండి 64 సంవత్సరాల మధ్య వయసుఉన్నవారి మూలాన శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మన దేశ జనాభా 142.8 కోట్లు మందితో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్నాం. దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించలేనందు వలన ఉపాధి రంగంలో వీరిశాతం కేవలం జనాభాలో రెండుశాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాలు అభివృద్ధి శిక్షణ పొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ ఆవశ్యకత ఉన్నదని గమనించాలి. అప్పుడే మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందగలదు.**

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రస్తుత 2025 బడ్జెట్లో ఆదాయ పన్ను పరిమితిని 12 లక్షలకు పెంచినందున కోటిమంది లబ్ధి పొంది వారి వినియోగ స్థాయి పెరిగి పెట్టుబడుల అవసరం ఏర్పడి ఉద్యోగ కల్పన జరిగి ఆదాయాలు పెరిగి తిరిగి పెట్టుబడులకు గిరాకీ ఏర్పడుతుందని భావించినారు. 7లక్షల కోట్లు కార్పొరేటర్లకు రాయితీలు కూడా ఇచ్చారు. 2024 బడ్జెట్లో రెండు లక్షల కోట్లతో ఉద్యోగ కల్పన కోసం ప్రోత్సాహకంగా కంపెనీలకు రాయితీలు కేటాయించగా వివిధ కంపెనీలలో ఉన్న 1.27 లక్షల అవకాశాలకు 6.21లక్షల అప్లికేషన్లు వచ్చాయి. ఇంతటి నిరుద్యోగంతో వికసిత్ భారత్ సాధ్యమేనా? ప్రజలచే ఎన్నుకున్న మన పాలకులు ప్రజల క్షేమం కోసం ప్రభుత్వ రంగసంస్థలను స్థాపించి ఉద్యోగ కల్పన కల్పిస్తే అప్పుడు దేశం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. అయితే పాలకులు మేము పాలించే వాళ్లమే కానీ పెట్టుబడిదారుల్లాగా పెట్టుబడులు పెట్టలేమంటారు.అంతేకాకుండా పనిచేస్తున్న ఉద్యోగస్తుల పనిగంటలు పెంచి దేశాన్ని అభివృద్ధి చేస్తామని వారి వాదన.యువజనలు సుదీర్ఘ గంటల పాటు చేసే ఉత్పాదక కృషి ఒక వర్తమాన దేశాన్ని ధనిక దేశంగా మారుస్తుందని యువతరం మనసుల్లో నాటుకు నేందుకే వారానికి 70 లేదా 90గంటల పాటు పనిచేయాలని నారాయణమూర్తి సుబ్రహ్మణ్యం చెప్పారు. వారి ఆ వ్యాఖ్యలు నేటి యువతరాన్ని జాతి నిర్మాణానికి పురిగొలిపే పిలుపులు అని భావించవచ్చు. కానీ యువత నిరుద్యోగాన్ని తగ్గించేది ఎట్లా?యువతలో నిరుద్యోగిత 2011-12లోఆరు శాతం ఉండగా 2022-23లో 11 శాతానికి పెరిగింది. లక్షల్లో నిరుద్యోగ యువత ఉంటే వేళల్లో కూడా ఉద్యోగాలు నేడు దేశంలోలేవు. ఇక పనిగంటలు పెంచి యువ ఉద్యోగుల ద్వారా పనిచేయిస్తే కొత్తగా ఉద్యోగాలు అసలే ఉండవు కదా? మన యువతకు సాంకేతిక పరిజ్ఞానం లేవని అసలు ఉద్యోగాలు లభించని ఈ రోజుల్లో ఈ ఆలోచన విధానం సరైనదేనా? మరొకవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేడు సాంకేతిక రంగాన్ని శాసించే పరిస్థితివచ్చింది. మన యువతకు ఈ సాంకేతిక పరిజ్ఞానం లభించినదే కొత్త ఉద్యోగాలు కల్పన అటుంచి ఉండే ఉద్యోగాలు పోయే పరిస్థితి రాబోయే రోజుల్లో జరుగుతుందని ఈ ఏఐతో 9 కోట్లకు పైగా ఉండే ఉద్యోగాలు పోతాయని 40శాతం పైగా కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకోవాలని ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఉద్యోగులపై ఈ ప్రభావం ఉంటుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తాజా నివేదిక తెలియజేసింది.ఈ నేపథ్యంలో పని గంటలు పెంచడం నిరుద్యోగాన్ని నిర్మూలించడం ఆర్థిక అభివృద్ధిని సాధించడం అభివృద్ధిబాటలో యువత అడుగులు వేయడం సాధ్యమేనా? ముందుగా యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి. ఈ బడ్జెట్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానాన్ని విద్యారంగానికి విస్తరించుచున్నట్లు ప్రకటించడం చాలా సంతోషం. అయితే ఇప్పటికే అంతర్జాతీయ వేదికపై అమెరికా చైనా సై అంటే సై అంటూ పోటీపడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అయితే ఏఐ ఇండస్ట్రీ అభివృద్ధికి ఏటా 100 బిలియన్ డాలర్లు ఖర్చుపెడతామని అమెరికానుగా చేస్తామని చెప్పిన వెంటనే చైనా మేమేమీ తక్కువ కాదన్నట్లు డీప్ సీక్‌ను విడుదల చేసి అమెరికాకు గట్టి సమాధానమే ఇచ్చింది. ఈ పరిస్థితుల్లో మన దేశం మన పారిశ్రామికవేత్తలు మిలియన్ల డాలర్లు ఏఐపరిశ్రమలపై ఖర్చు పెట్టగలవా? ఇప్పటికైనా యువత సాంకేతిక నైపుణ్యాలతోఉపాధి అవకాశాలు పొందగలదా? నిరుద్యోగంతో విదేశాలకు పోయేవారు 2011నుంచి నేటివరకు 16 లక్షల మంది భారతదేశ పౌరసత్వం వదులుకున్నారు. మరొకవైపు విద్యార్థులు కూడా దేశంలో తగిన విద్యాఉపాధి సౌకర్యాలు లేక విదేశీ విద్యకు



ఉపాధికి పరిగెడుతూ అక్కడే స్థిరపడిపోతున్నారు. 2024 నాటికి భారతీయ విద్యార్థులు 8.5 బిలియన్ డాలర్లకు విదేశీ విద్యపై ఖర్చుపెడుతున్నారంటే మన దేశం ఎటుపోతున్నది అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి అంటే అందరి వృద్ధి అంతేగాని కొందరి వృద్ధి కాదని గాంధీజీ అన్నారు. దేశ ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు. ప్రజలకు కనీస అవసరాలు తిండి, వసతి విద్య వైద్యం మేరకు జరుగుతున్నది అనేది ముఖ్యం దేశ ప్రజల స్వయం పోషకత్వం ఉద్యోగ కల్పనతోనే సాధ్యం. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత ప్రతిష్టంగా ఉందో నిర్ణయించడంలో కీలక అంశం నిరుద్యోగమే. ఉత్పత్తి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొంటే ఆదాయాలు పెరిగి వస్తు సేవలకు గిరాకీ ఏర్పడి వస్తు సేవల ఉత్పత్తి అవసరం ఇంకా పెరిగి ఉద్యోగ కల్పన జరిగే అవకాశాలు మెరుగవుతాయి. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుందనేది తెలిసిందే. జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారిశాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని మునుముందుకు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పని పాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు ? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లేకదా? యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి వారి శ్రమే అయితే. శ్రమ ఒకటే సరిపోదు. వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. దీనికి ముందుగా అక్షరాస్యతతప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నారని బహుళ జాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవ దూరం కాదు. ఇంతవరకు దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్లకొలది యువతీ యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించిపోతున్నారు. ఇప్పుడు బహుళజాతి కంపెనీల యజమానులు కూడా పని గంటలు పెంచి ఉన్న ఉద్యోగుల ద్వారా పనిచేయించాలనుకోవడం దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరంఉంది. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురికాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితంపట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం. జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధిచెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకనగా ఇంజనీరింగ్ పట్టభద్రులు కూడా సగానికి పైగా నిరుద్యోగులుగా ఉన్నారు.ప్రపంచంలో అత్యంత అల్పస్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మేక్ఇన్ ఇండియా అచీవ్మెంట్ రిపోర్ట్ ప్రకారం రాబోయే 20 సంవత్సరాలలో పారిశ్రామిక ప్రపంచంలో కార్మిక శక్తి నాలుగు శాతం తగ్గుతుండగా, మనదేశంలో మాత్రం 32 శాతం పెరుగుతుందని అంచనా. మన జనాభా ఆర్థికవ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68శాతం జనాభా దేశంలో 15 సంవత్సరాల నుండి 64సంవత్సరాల మధ్య వయసుఉన్నవారి మూలాన శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మన దేశ జనాభా 142.8 కోట్లు మందితో ప్రపంచంలో మొదటి స్థానంలోఉన్నాం.దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించ లేనందువలన ఉపాధి రంగంలో వీరిశాతం కేవలం జనాభాలో రెండుశాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాలు అభివృద్ధి శిక్షణ పొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ ఆవశ్యకత ఉన్నదని గమనించాలి.అప్పుడే మనదేశంమూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందగలదు. •

# ప్రేమ, ఆప్యాయతలే మానవాళిని నడిపే ఇంధనాలు

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచవ్యాప్తంగా,ముఖ్యంగా పాశ్చాత్య దేశాల్లో ప్రారంభమైన వాలంటైన్స్ వారోత్సవాలు' ప్రతి ఏటా ఫిబ్రవరి 07 నుంచి 14 వరకు నిర్వహించడంతో పాటు చివరి రోజు 14 ఫిబ్రవరిన వాలంటైన్స్ దినం' లేదా ప్రేమికుల దినం"గా కూడా పెద్దఎత్తున పాటించడం నేటి డిజిటల్ యువతకు అలవాటుగా మారింది. 'ప్రేమ', ఆప్యాయతలే అమూల్య ఇంధనాలుగా ప్రపంచ మానవాళి శాంతియుతంగా గడుపుతున్నది. శిశువుకు తొలి ప్రేమను పరిచయం చేస్తుంది అమ్మ. చిరునవ్వుల శిశువు నాన్న ఆప్యాయతను రుచి చూస్తుంది. అమ్మనాన్నలతో ప్రారంభమైన"ప్రేమానురాగాలు", అనంత ఆప్యాయతలు క్రమంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల వరకు విస్తరించి జీవితాన్ని సుసంపన్నం చేస్తుంది. ప్రేమ నిండిన హృదయాల్లో ద్వేషానికి తావు లేదు. ప్రేమానురాగాల రుచి చూడలేని అభాగ్యుల జీవితాలు గాఢాంధకారంలోనే ముగుస్తాయి. మానవ సంబంధాలతో మొదలైన ప్రేమలు చెట్లు, పువ్వులు, పెంపుడు జంతువులు, ఆట వస్తువులు, పుస్తకాలు లాంటి వాటివరకు విస్తరించి వ్యక్తి జీవితంలో రంగులను రుచి చూపిస్తాయి. కౌమార దశలో అబ్బాయికి అమ్మాయిని చూసినా, అమ్మాయి అబ్బాయిని చూసినా ఏదో తెలియని వ్యతిరేక ధృవాల ఆకర్షణ ప్రేమ పేరుతో ప్రారంభమవుతుంది. 14 రోమన్ కాథలిక్ చర్చ్‌కు చెందిన సేయింట్ వాలంటైన్ చొరవతో యువ ప్రేమికులను ఏకం చేయడం, ప్రేమకు పట్టాభిషేకం చేయడానికి తన ప్రాణాలను సైతం అర్పించడం జరిగింది. ఈ రోజున యువ జంట ఒకరినొకరు మనసు విప్పి తమ ప్రేమానురాగాలను, అప్యాయతలను ధైర్యంగా వ్యక్తం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తారు. రోమన్ యువ సైనికులు పెళ్లిళ్ళు చేసుకోవడాన్ని నిషేధించారు. నాటి రోమన్ చక్రవర్తి క్లాడియస్2. చక్రవర్తి విధించినా వివాహ నిషేధాజ్ఞలను బేఖాతరు చేస్తూ ప్రేమకు పట్టం కట్టడానికి పూనుకొన్న సెయింట్



వాలంటైన్ ఆ యువ జంటలను ఏకం చేస్తూ పెళ్లి పీటల వరకు తీసుకురావడం జరిగింది. తన నిషేధాజ్ఞలకు విరుద్ధంగా యువ సైనికులకు వివాహాలు చేసిన సెయింట్ వాలంటీన్‌కు క్రీ.శ. 14 ఫిబ్రవరి 269న మరణ శిక్ష విధించడంతో సెయింట్ వాలంటీన్ అమరత్వం పొందారు. తన ప్రాణాలకు తెగించి ప్రేమికులను ఏకం చేయడానికి కృషి చేసిన సెయింట్ వాలంటీన్ వర్ధంతి 14 ఫిబ్రవరి రోజున "వాలంటీన్స్ లేదా ప్రేమికుల దినం" నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.భారతీయ సంస్కృతిలో ఇలాంటి పాశ్చాత్య పోకడలకు ఆదరణ తక్కువ.పాశ్చాత్య దేశాలయువతలో తల్లితండ్రులకు తెలియకుండా ఇలాంటి ప్రేమలు వ్యక్తం చేసుకోవడం ప్రేమికులకు సర్వసాధారణం. కొన్ని సందర్భాల్లో యువ ప్రేమికుల జంట కొంత సమయం ఉభయుల అంగీకారంతో తర్వాత విడిపోవడం కూడా సులభంగా జరుగుతుంది. సనాతన భారతంలో ప్రేమించుకున్న యువతీ యువకులు రోడ్లు, పార్కులు, పబ్బుల్లో తమ ప్రేమలను వ్యక్తం చేసుకోకుండా ఒక పద్ధతిలో కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహాలు నిశ్చయం చేసుకొని మంగళ సూత్రాల మూడుముళ్లు వేయించుకుంటారు. అయినప్పటికీ నేటి ఆధునిక డిజిటల్ భారతీయ యువత ప్రేమకు, కామానికి తేడా తెలియకుండానే క్షణాల్లో ప్రేమించుకోవడం, శారీరక సుఖాలను అనుభవించడం, అటు పిమ్మట వాయు వేగంగా విడిపోవడం కూడా చూస్తున్నాం. తల్లితండ్రులు కుదిర్చిన అరేంజ్డ్ మ్యారేజీలు కాని ప్రేమ వివాహాలు కాని ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే యువ ప్రేమికుల జంట వివాహ బంధంతో ఏకం కావాలని, తమ వైవాహిక జీవితాన్ని కడదాక ఆసాంతం ఆస్వాదించాలని, ఆదర్శ జంటగా ఆనంద హరివిల్లుల కుటుంబ జీవనం గడపాలని కోరుకుందాం. కామ ఆకర్షణకు, అంతరంగిక ప్రేమకు తేడాను అర్థం చేసుకొని సన్మార్గంలో తమ జీవితాలను కొనసాగించాలని మార్గనిర్దేశనం చేద్దాం. మూడుముళ్ల బంధాలు మూడు రోజుల్లో విడిపోకుండా, విడాకులే కానరాని యువ భారతాన్ని కనులారా చూసి తరిద్దాం. •

# అప్పులు,అద్దెబస్సులతో ఆర్‌టిసి రూట్ ఎటు?

గురం రాంమోహన్ రెడ్డి

పీకల లోతు అప్పులతో కోట్లు మిట్టాడుతున్న టి.ఎస్.ఆర్.టి.సి. అద్దె బస్సులు గుదిబండగా మారాయి. సొమ్ము ఆర్టీసింది, డబ్బు ప్రైవేట్ వాహనాల యాజ మానులకు అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నది. అప్పులు తీర్చ లేక ఆదాయం లేక ఆర్.టి.సి. ఇక్కట్లు ఎదుర్కొంటే అద్దె బస్సులతో ఆర్.టి.సి. మనగడ ప్రమాదంలో చిక్కుకుంది. ఒకపక్క ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ, ఉచిత ఆర్.టి.సి. ప్రయాణంతో టి.యస్.ఆర్.టి.సి. ఆర్థికంగా కుదేలవుతోంది. ప్రగతికోసం ప్రజలకోసం ఆర్.టి.సి. బస్సు చక్రం ప్రగతి చిహ్నం అంటూ నినాదం వల్లిస్తున్నా ఆర్.టి.సి. రూటు ఎటూ అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ప్రజారవాణ వ్యసస్థ నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న తెలంగాణ రోడ్డు రవాణ సంస్థకు ప్రభుత్వం నుంచి ఆర్థికంగా చేయూత అందుతుందా? అనే ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. ఆర్.టి.సి.ని బలోపేతం చేసి ప్రజారవాణను మెరుగుపర్చాల్సి న సర్కారు అడుగులు వేసి ఆర్.టి.సి.వైపు ప్రైవేట్ ఎలెక్ట్రికల్ బస్సులను ప్రోత్సహించడం వైపు అన్న సందేహాలను, అనుమానాలు వ్యక్తం అవతున్నాయి. అద్దె బస్లు వల్ల ఆర్.టి.సి. మనుగడకు ప్రమాదం పొంచి ఉంది. ఆర్.టి.సి.లో డిజిల్ ఇతర బస్సులు ప్రజలకు సేవలుఅందిస్తుండగా కొత్తగా ప్రైవేట్ పెట్టుబడిదారులు ఎలిక్ట్రికల్ బస్సులు తయారు చేయించి ఆర్.టి.సి.లో వివిధ డిపోల్లో నడిపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్.టి.సి. అనుమతించకుండా ప్రైవేట్ సంస్థలకు ఎలక్ట్రికల్ బస్సులు తయారు చేసిఆయా రాష్ట్రాలోని ఆర్.టి.సి. సంస్థలో బస్సులు నడిపించుకోవాలన్న నిర్ణయంతెలంగాణ ఆర్.టి.సి.కిప్రమాదం పొంచి వుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 97బస్సు డిపోలు, మొత్తం 9 వేల 800 బస్సులు ప్రజలకు రవాణ సేవలు అందిస్తున్నాయి. టి.ఎస్. ఆర్టీసీలో వివిధ విభాగల్లో మొత్తం రమారమి 40వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. తెలంగాణలోని 33జిల్లాలు 10రిజినల్ కార్యాలయాలు, 3జోనల్ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. అంటే ఒక లక్ష 20వేల కోట్ల ఆస్తులు కలిగి ఉంది. ఆస్తుల మాట అలా వుంటే అప్పులు బకాయిలు అక్షరాల 6వేల 322 కోట్లు అని చెప్పాలి. ఆర్.టి.సికి పెద్ద ఎత్తున్న రుణభారం బకాయిలతో కుదేలు అవుతోంది. గత సంవత్సరం రుణ బకాయిలు చెల్లింపుల కోసం 6,322కోట్లు కావాలని టి. యస్. ఆర్.టి.సి. రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకుంది. ఆర్.టి.సి. చాలా నిరాశగా నష్టాల బాటలో పయనించడం వల్ల బ్యాంకుల నుంచి 3వేల కోట్లకుపైగా రుణంతీసుకొంది. అప్పులు పుట్టకపోవడంతో కార్మికుల సొమ్మును టి.యస్. ఆర్.టి.సి. యజమాన్యం వాడుకుంది. ఆర్.టి.సి. నియమ నిబంధనల ప్రకారం కార్మికులకు చెల్లించాల్సి న "లీనిన్ కాల్స ఇమెంట్"



ను రూల్డు చేయడంవల్ల కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో చెల్లింపులు చేయడంకోసం, ఇతర అవసరాల కోసం టి.ఎస్ ఆర్.టి.సి. తక్షణం దాదాపుగా 2500 కోట్లు కావాలని అభ్యర్థించింది. కార్మికులు క్రెడిట్ సొసైటి నుంచి యాజమా న్యం డబ్బులు వాడుకొందని కార్మికుల్లో ఆక్రోశం నెలకొంది. గతంలో టి.యస్.ఆర్.టి.సి.లో మేగా సంస్థకు చెందిన ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులకు గత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తాజాగా జె.బి.ఎం సంస్థకు చెందిన అనేక ఎలక్ట్రికల్ అద్దె బస్సులు టి.ఎస్. ఆర్.టి.సి. నడుస్తున్నా యి. ప్రధాన మంత్రి పథకం క్రింద ఒక్కొక్క ఎలిక్ట్రికల్ బస్సుకు 35 లక్షలు సబ్సిడి రావడంతో ప్రైవేట్ పెట్టుబడిదారులు ఎలక్ట్రికల్ బస్సులు తయారు చేయించి టి.యస్. ఆర్.టి.సి. ద్వారా నడిపిస్తు సంస్థ మనగడకు గండి కొడుతున్నారు. తెలంగాణ రోడ్డు రవాణ సంస్థ టి.ఎస్. ఆర్.టి.సి. స్వయంగా ఎలక్ట్రికల్ బస్సులు కొనుగోలు చేసి రవాణ వ్యవస్థను మెరుగుపర్చాల్సి న అవసరంఉంది.ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులకు టి.ఎస్.ఆర్.టి.సి. ఆధ్వర్యంలో నడిపించడం వెనుక సూత్రధారులు, పాత్రధారులు ఎవరున్నారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రజా రవాణా వ్యవస్థను బ్రతికించుకోకపోతే పేద వర్గాలకు రవాణా వ్యవస్థ అందనంత దూరంలో ఉంటుంది. మరో ప్రధాన అంశం గమనంలోకి తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా టి.యస్.ఆర్.టి.సికి రూ.14 కోట్లు వస్తుంది. ఉచిత ప్రయాణవల్ల ప్రతి రోజు 4కోట్లు మాత్రమే వస్తున్నాయి. గడిచిన సంవత్సర కాలంలో ఆర్.టి.సిక్ 3600 కోట్ల నష్టం వాటిల్లింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితి బస్సు ప్రయాణం క్రింది. టి.ఎస్.ఆర్.టి.సికి చెల్లించడం అక్షరాల 2 వేల 800 కోట్లు. కాగా మరో 800 కోట్లు పైగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్.టి.సి.కి చెల్లించాల్సి వుంది. గతంలో ఆర్.టి.సి. ఉద్యోగులకు నెలలోని 15, 16 తేదీల్లో వేతనాలు అందేవి. యూనియన్ బ్యాంక్ ఇండియాలో టి.యస్. ఆర్.టి.సి. ఒప్పందం కుదుర్చుకోవడంవల్ల ప్రతినెల 1, 2 తేదీల్లో వేతనాలు పొందుతున్నారు. ఆర్థికంగా టి.యస్. ఆర్.టి.సి. కష్టాల కడిలిలో వున్న ఓవర్ (ఓడి) తీసుకొని కార్మికులకు వేతనాలు యూనియన్ బ్యాంక్ నుంచి ఇస్తుంది. 9800 బస్సులు ప్రస్తుతం ఉండగా 3000 వేల అద్దె బస్సులు వివిధ డిపోలో నుంచి వివిధ మార్గాలో నడుస్తున్నాయి. అద్దె బస్సులతో ఆర్.టి.సి. మనుగడ కొనసాగుతుందా లేదా... అటూ కార్మికులు ఇటు ప్రయాణికులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అద్దె బస్సు లకు స్వస్తి చెప్పి టి.యస్.ఆర్.టి.సి. స్వయంగా ఎలక్ట్రికల్ బస్సులను ఇతర బస్సులను తయారు చేయించి ప్రయాణీ కులకు అందుబాటులో తేవాలని ఆర్.టి.సి. కార్మిక జే. ఎ.సి. సమ్మె సైనర్ మోగించేందుకు సన్నద్ధం అవుతుంది. అర్.టి.సి. యజమాన్యం ఒక అడుగు ముందుకు వేసి ఆశాజనకమైన నిర్ణయం తీసుకొని ఆర్.టి.సి.ని రక్షించాల్సి న బాధ్యత వుంది. •

# ఢిల్లీకి ఇద్దరు డిప్యూటీ సీఎంలు!




## 16 నాటికి కేబినెట్ భర్తీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడినతర్వాత ఇపుడు సిఎం అభ్యర్థి ఎంపికపైనే మల్లగుల్లాలు పడుతున్నారు. ప్రధానిమోడీ అమెరికా పర్యటన నుంచి తిరిగిరాగానే ముఖ్యమంత్రిని ప్రకటించే విధంగా అధ్యక్షుడు జెపినడ్డా కసరత్తులు చేస్తున్నారు. ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్రసచ్‌దేవా ఇప్పటికే ఎన్నికైన 48 మంది ఎమ్మెల్యేలతోనూ విడివిడిగా చర్చలుజరిపారు. ఇప్పటివరకూ పరిశీలకుల నియామకాలు దూతల రాక వంటివి లేకపోయినప్పటికీ జెపినడ్డా, హోం మంత్రి అమిత్‌షాలు స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఆదివారం బిజెపి శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సమావేశంలోనే బిజెపి సీఎం అభ్యర్థిని ఎన్నుకుంటారని సమాచారం. ఈసారి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ఇద్దరు ఉప ముఖ్యమంత్రులను కూడా నియమించాలని హైకమాండ్ చూస్తోంది. అయితే పెద్ద రాష్ట్రం కాబట్టి యూపిలో ఇద్దరు డిప్యూటి సీఎంలను నియమించినా సహేతుకమేనని కేవలం 70 సీట్లున్న ఢిల్లీ అసెంబ్లీలో ఇద్దరు డిప్యూటీలు అవసరమా అన్న ప్రశ్నలు కూడా తెరపైకి వస్తున్నాయి. మినీ ఇండియాను ప్రతిబింబించేలా కొత్తకేబినెట్‌ఎంపిక ఉంటుందని పార్టీనేతలు చెపుతున్నారు. మాజీ సిఎం కేజ్రీవాల్‌ను ఓడించిన జాట్ నేత పర్వేష్‌సింగ్ వర్మ ముందున్నారు. ఆయనతో పాటు సతీశ్ ఉపాధ్యాయ్, విజేందర్‌గుప్తా, ఆశిష్‌సూద్ పవన్‌శర్మ వంటినేలపేర్లువస్తున్నా ఎవ్వరికీ గ్యారంటీలేదు. అయితే పూర్వాంచల్ ఓటర్లు కీలకంగా వ్యవహరించినందున ఈ సారి ఎమ్మెల్యే ఆవర్గంలోని సిక్కులేదా మహిళను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఏది ఎలా ఉన్నా ఈనెల 16 తేదీనాటికి మొత్తం ఢిల్లీ సీఎం, కేబినెట్ నియామకాలను పూర్తిచేస్తారన్న సమాచారం బిజపి నేతలనుంచే వ్యక్తం అవుతోంది.



## వాషింగ్టన్‌లోని బ్లెయిర్ హౌస్‌లో

# ప్రధాని మోడీ బస

### ఎన్నో ప్రత్యేకతలున్న అతిథిభవనం ఇది..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్ డిసి చేరుకున్నారు. అక్కడ అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోడీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథిగృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లేయర్ హౌస్ ఆయనకు అతిథ్యం ఇస్తోంది.

ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలామంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత.

ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్‌రూమ్‌లు, మూడు డైనింగ్ హాళ్లు ఉన్నాయి. అత్యాధునిక సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడికి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లేయర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరు దీనికి పెట్టారు.

రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేశారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం బ్లేయర్ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ యేడాది చివరి నాటికి 1.56 లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది.

నేడు అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డిఎన్ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.



## దలైలామాకు భారత్ 'జడ్‌కేటగిరీ' భద్రత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** బౌద్ధుల ఆధ్యాత్మిక గురువు దలైలామాకు భారత హోంమంత్రిత్వ శాఖ జడ్‌కేటగిరీ భద్రతను ఏర్పాటుచేసింది. 89 ఏళ్లున్న దలైలామాకు చైనా మద్దతుదారులనుంచి ముప్పు ఉందని నిఘావర్గాల సమాచారం అందడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం అయినట్లు తెలుస్తోంది. అందువల్లనే హోంశాఖ ఆయనకు భద్రతను అప్‌గ్రేడ్ చేసిందని తెలుస్తోంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఉన్న దలైలామా నివాసం వద్ద భద్రత ఉంటుంది. అదనంగా శిక్షణపొందిన డ్రైవర్లు నిఘా సిబ్బంది ఉంటారు. చైనా పాలనను వ్యతిరేకించిన దలైలామా 1959నుంచి భారత్‌లోనే ఉంటున్నారు. బౌగోళిక రాజకీయ ఉద్రిక్తల తీవ్రతను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం ఆయనకు జడ్‌ప్లస్ భద్రతను ఏర్పాటుచేసింది. చైనా మద్దతు గల వ్యక్తులు సంస్థలతో ఆయనకు ముప్పు ఉన్నట్లు అనూమానాలున్నాయి. భిన్న సాంప్రదాయాల ప్రాముఖ్యతనుచైనా నాయకత్వం అర్థంచేసుకోలేదని గతంలో ఆయన విమర్శించారు. ముఖ్యంగా హాన్‌వర్గ ఆధిపత్యం నియంత్రణే ఎక్కువ ఉంటున్నదని తోటి వ్యక్తిగా తనకు చైనా ప్రజలపై ఎలాంటి వ్యతిరేకత ఉండదన్నారు. భారత్‌లోనే తాను నివసిస్తానన్నారు. ఈ క్రమంలోనే హోంశాఖ భద్రత ఏర్పాటుచేసింది.

## ఫెడరల్ ఏజెన్సీలను డిలిట్‌చేయాలంటున్న మస్క్!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా ప్రభుత్వంనుంచి ఫెడరల్ ఏజెన్సీలను మొదట డిలీట్‌చేయాలని టెక్ దిగ్గజంఎలాన్‌మస్క్ పేర్కొన్నారు. దుబాయ్‌లో జరిగే వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్‌లో వర్చువల్ విధానంలో ప్రసంగిస్తూ గురువారం పైవిధంగా వ్యాఖ్యలుచేసారు. కలుపు మొక్కలను కూకటివేళ్లతో తొలగించకపోతే వేగంగాపెరుగుతాయన్నారు. చాలామంది యుఎస్‌ఎయిడ్‌గురించి మాట్లాడతారు. నేషనల్ ఎండోమెంట్‌ఫర్ డెమక్రస్ ఉంది. నేను సరే అది ఎంతవరకూ ప్రజాస్వామ్యాలను సాధించింది. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడంపై ట్రంప్ హయాంలో అమెరికాకు ఎంతమాత్రం ఆసక్తిలేదని అన్నారు. గతంలో అంతర్జాతీయ వ్యవహారాల్లో అమెరికా ఒత్తిడి సృష్టించిన సందర్భాలున్నాయి. అమెరికాలో వైవిధ్యం, సమానత్వం, సమ్మిళిత వర్క్ విధానానికి ట్రంప్ ముగింపు పలికారన్నారు. ఎక్స్ సామాజిక వేదిక అభివృద్ధిచేసిన గ్రోక్-3 ఎఐ చాట్‌బాట్‌మరో రెండు వారాల్లో సిద్ధం అవుతుంది. ఇది ఒకరకంగా భయపెట్టేదని మస్క్ వ్యాఖ్యానించారు. తన బోరింగ్ కంపెనీతో కలిసి దుబాయ్‌లూప్ ఏర్పాటుచేయాలనే ప్లాన్‌నుప్రకటించారు. డోజ్ బాస్ హోదాలో ట్రంప్ సహకారంతో అమెరికా ప్రభుత్వ ఏజెన్సీలపై పట్టు బిగించిన క్రమంలో తొలిసారి ఈసదస్సుకు రావడం ప్రాధాన్యతను పెంచింది. అమెరికాలోసుమారు 75 వేలమంది ప్రభుత్వ ఉద్యోగులు రాజీనామాలకు సిద్ధం అయ్యారు. ట్రంప్ ప్రకటించిన బైఅవుట్ ఆఫర్‌ను వారు స్వీకరించారు. అమెరికాలో మొత్తం 23 లక్షలమంది ఉద్యోగులకు ఈ ఆఫర్‌ను పంపించారు. ట్రంప్‌సర్కారు ప్రభుత్వ ఏజెన్సీల్లో భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొన్ని ఏజెన్సీల్లో ఈ తగ్గింపులు 70శాతంవరకూ ఉండవచ్చునిసమాచారం. ప్రభుత్వ వ్యయాల నియంత్రణను మస్క్ ఆధ్వర్యంలోని డిపార్టుమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీనే చూస్తోంది. ప్రభుత్వ వ్యయాల్లో సుమారు లక్షకోట్ల డాలర్ల కోతను విధించే లక్ష్యంతో ఉన్నట్లుమస్క్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

## మార్చి చివరినాటికి భూమిపైకి సునీతా విలియమ్స్

**కేప్‌కేనరవాల్, ఫిబ్రవరి 13:** అంతరిక్షకేంద్రంలో అనూహ్యపరిస్థితుల్లో చిక్కుకుపోయిన భారతసంతతి నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ నిర్ణీత గడువుకు ముందుగానే భూమికి చేరుకుంటారని అంచనా. ఆమెతోపాటు అక్కడే ఉన్న బుచ్ విల్మోర్‌కూడా కిందిక వస్తారు. మార్చిలో వారిద్దరినీ భూమికి తీసుకువచ్చేందుకు స్పేస్ ఎక్స్ సంస్థ వ్యోమనౌకను పంపనున్నదని నాసా ప్రకటించింది. సునీత విల్మోర్ అంతరిక్ష కేంద్రానికిచేరి గత వారానికి ఎనిమిది నెలలు పూర్తయ్యాయి. రీషెడ్యూలుప్రకారం అన్నీ సవ్యంగా జరిగితే మార్చి చివరి వారం లేదా ఏప్రిల్ మొదటివారంలో వీరు భూమిపైకి తిరిగి వస్తారని నాసా వెల్లడించింది. అంతకంటేముందే వచ్చిన ఆశ్చర్యంలేదని ప్రకటించింది. మార్చి 12నాటికి భూమికి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని స్పేస్‌ఎక్స్10 మిషన్‌కోసం గతంలో ఉపయోగించిన క్రూడ్రాగన్ క్యాప్సూల్‌ను ఉపయోగించనున్నట్లు సమాచారం. గత ఏడాదిజూన్‌లో బోయింగ్ స్టార్‌లైన్ స్పేస్‌షిప్‌లో ఐఎస్‌ఎస్‌కి వెళ్లారు. వారం రోజులు మిషన్‌కోసం వెళ్లిన వ్యోమగాములు స్టార్‌లైనర్‌లో సాంకేతికలోపంతో అక్కడే చిక్కుకుపోయారు. జూన్6న ఇద్దరూ అంతరిక్షంలోకి వెళ్లగా అదేనెల 14న భూమికి రావాలి. కానీ స్టార్‌లైనర్ హీలియం లీకేజి నేపథ్యంలో ప్రయాణం వాయిదాపడింది. ఇద్దరు వ్యోమగాములను తిరిగిభూమిపైకి తీసుకువచ్చేందుకు నాసా ఏర్పాట్లుచేసింది. ఇందుకోసం స్పేస్ ఎక్స్‌తో కలిసి పనిచేస్తోంది. ఫిబ్రవరి 2025లో తిరిగిభూమికి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆప్రయత్నాలు విఫలం కావడంతో మరోనెలరోజులపాటు ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లోనే నిరీక్షించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

# అమెరికాలో కోడిగుడ్ల కొరత




### విక్రయాలపై పరిమితి విధిస్తున్న స్టోర్లు


### ధరలు మరో 20శాతం పెరిగే సూచన

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికాలో కోడిగుడ్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇటీవల వీటి ధరలు 15శాతం పెరగ్గా.. ఈ యేడాదిలో మరో 20 శాతం పెరిగే అవకాశాలున్నట్లు అంచనా. దేశవ్యాప్తంగా వీటి లభ్యత భారీగా తగ్గడమే ఇందుకు కారణం. అనేక స్టోర్లలో 'లిమిటెడ్ స్టాక్' బోర్డులే కనిపిస్తుండగా.. కొన్నిచోట్ల 'నో ఎగ్స్' బోర్డులు దర్శనిమస్తుండటం గమనార్హం. దీంతో గుడ్ల విక్రయంపై పరిమితి విధిస్తున్న స్టోర్లు ఒక్కరికి గరిష్ఠంగా రెండు, మూడు ట్రేలు మాత్రమే ఇస్తున్నాయి.

అమెరికాలో కొంతకాలంగా బర్డ్ ఫ్లూ వ్యాప్తి పెరిగింది. దీంతో గతేడాది ఒక్క డిసెంబరులోనే సుమారు 2.3 కోట్ల కోళ్లను వధించినట్లు అమెరికా వ్యవసాయ శాఖ గణాంకాలు పేర్కొన్నది. ఓహాయో, మిస్సౌరీలలో దీని ప్రభావం అధికంగా కనిపిస్తోంది. అమెరికా లేబర్ బ్యూరో లెక్కల ప్రకారం.. గతేడాది జనవరిలో డజను కోడిగుడ్ల ధర 2.52 డాలర్లుగా ఉండగా.. డిసెంబరు నాటికి అది 4.15 డాలర్లకు పెరగగా, ఇప్పుడది 7.34 డాలర్లకు చేరింది. రానున్న రోజుల్లోనూ మరింత ప్రియమయ్యే సూచనలు కనిపిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

ధరలు పెరుగుతున్న దృష్ట్యా అధిక మొత్తంలో కొనుగోలు చేసేందుకు ప్రజలు ప్రయత్నిస్తున్నారు. దీంతో వీటి కొనుగోలుపై సూపర్‌మార్కెట్లు పరిమితి విధించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ట్రేడర్ జో వంటి స్టోర్లు రోజుకు ఒకరికి డజను మాత్రమే ఇస్తుండగా.. హోల్ ఫుడ్స్ వంటి సంస్థలు మూడు కార్టన్‌లు, క్రోగర్ స్టోర్ రెండు డజన్లు తీసుకునేందుకు మాత్రమే అనుమతిస్తున్నాయి. ఈ పరిస్థితి హోటళ్లపై పడినట్లు తెలుస్తోంది. వాఫిల్ హౌస్ వంటి రెస్టారెంట్లు గుడ్డుపై 50శాతం అదనపు రుసుం వసూలు చేస్తున్నాయి.

## లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆర్థికబిల్లు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆర్థిక చట్టానికి సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. 1961 నాటి ఆదాయపు పన్ను చట్టంస్థానంలో కొత్త చట్టాన్ని పార్లమెంటులోప్రవేశ పెట్టారు. విపక్షాలకు చెందిన కొందరు సభ్యులు వాకౌట్ కూడా చేసారు. మరికొందరు ప్రతిపక్ష నాయకులు ఈ బిల్లుకు సంబంధించి తీవ్రస్థాయిలోప్రశ్నలు సంధించారు. కాంగ్రెస్ మనిష్ తివారి ఆర్‌ఎస్‌పి ఎన్‌కే ప్రేమ్‌చంద్రన్‌లు ఈ కొత్త బిల్లు పాత చట్టంకంటే మరింత సంక్లిష్టంగా ఉందని అన్నారు. తృణమూల్ ఎంపి సౌగతారాయ్ కూడా కొత్తబిల్లు కేవలం యాంత్రీకంగా వచ్చింది మాత్రమేనన్నారు. నిర్మలా బదలులిస్తూ ఎంపిల అభిప్రాయం తప్పని అన్నారు. 800కుపైగా సెక్షన్లు ఉన్నస్థానంలో కేవలం 536 మాత్రమే రూపొందించామని అన్నారు. ఆర్థికమంత్రిత్వశాఖ కొత్త పన్ను వ్యవస్థ ఐదు కీలకసూత్రాల ఆధారంగా రూపొందించామని అత్యంత సరళంగా ఉండేవిధంగా ఈచట్టం అమలుకు తెస్తున్నట్లు చెప్పారు. ఐదు సూత్రాలను ఆమె వివరిస్తూ ఎస్.ఐ.ఎం.పి.ఎల్.ఇ.లను మాట్లాడుతూ క్రమబద్ధీకరించిన వ్యవస్థ, భాష, సమీకృత,సంక్షిప్త, కనిష్టస్థాయిలో లిటిగేషన్, ఆచరణాత్మకంగాను, పారదర్శకంగాను, నేర్చుకుని సొంతంగా అమలు చేసేవిధంగా సమర్థవంతమైన పన్ను సంస్కరణలు తీసుకువస్తున్నట్లు చెప్పారు. పాతచట్టానికి ఎన్నో మార్పులు తెచ్చామన్నారు. పదాలు కూడా సగానికిపైగా తగ్గించామని, సెక్షన్లు,అధ్యాయాలు కూడా కుదించినట్లు ఆమెచెప్పారు. కొత్త బిల్లును మూజువాణి ఓటు ఆధారంగా ఆమోదింపచేసేందుకు లోక్‌సభలో కృషిచేసారు. ప్రవేశపెట్టే సమయంలో వ్యతిరేకించినా కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందినట్లు తెలుస్తోంది. వెనువెంటనే ఈ బిల్లును సీతారామన్ జెపిసికి నివేదించారు. కొత్త పన్ను ప్రతిపాదనలు పరిశీలించి మార్పులు సూచిస్తుందని, అవసరమైతే మరోసారి సభలో ప్రవేశపెట్టడం జరుగుతుందని సీతారామన్ అన్నారు. జెపిసి తన నివేదికను మార్చి 10వ తేదీలోపు ఇవ్వాల్సి ఉంటుంది. అంటే బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో ఈ నివేదిక సభలోకి రావాలిస ఉంటుంది. ఈ కమిటీని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రకటిస్తారు.

## జెలెన్‌స్కీకి వరుస షాకులిస్తున్న డొనాల్డ్‌ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఉక్రెయిన్ అద్యక్షుడు జెలెన్‌స్కీకి వరుస షాక్‌లిస్తున్నారు. క్యీయవ్‌నాటో సభ్యత్వం ఆచరణాత్మకంగా సాధ్యంకాదని తేల్చి చెప్పారు. ఉక్రెయిన్‌తో శాంతిచర్చల్లో రష్యా ప్రధాన డిమాండ్లలో ఇది కూడా ఒకటి. ఆయన పుతిన్‌తో 90 నిమిషాలు ఫోన్‌కాల్‌మాట్లాడిన తర్వాతనే నాటో సభ్యత్వం సాధ్యంకాదని చెప్పేసారు. రష్యా అధినేత పుతిన్‌తో తాను ఈ శాంతిచర్చలకోసం తొలిసారి సౌదీ అరేబియాలో భేటీకావచ్చని ఓవల్ ఆఫీస్‌లోనే చెప్పిన ట్రంప్ తేదీలు ఫిక్స్ కాలేదన్నారు. ఈ భేటీలో సౌదీ యువరాజుకూడా భాగస్వాములవుతారన్నారు. శాంతిచర్చలు వెంటనే మొదలవుతాయని అన్నారు. రష్యా ఆక్రమణలో ఉన్న భూమిని ఉక్రెయిన్‌తిరిగి పొందే అవకాశాలు లేవని ట్రంప్ బాంబు పేల్చారు. క్రిమియా సహా రష్యా ఆక్రమణల్లోని ప్రాంతాలపై ఉక్రెయిన్ ఆశలు సన్నగిల్లాయి. మరోవైపు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్‌మాట్లాడుతూ ట్రంప్ రష్యాలో పర్యటించాలని పుతిన్ ఆహ్వానించారన్నారు. ఇక ట్రంప్‌తో ఫోన్‌కాల్‌పై జెలెన్‌స్కీ స్పందిస్తూ సమగ్ర చర్చలుజరిగాయని, క్యీయవ్‌లో నిజమైన శాంతిని తీసుకొచ్చేందుకుఏంచేయాలనే అంశంపై మాట్లాడుకున్నామన్నారు. పుతిన్, రష్యాపై ఒత్తిడి తీసుకురావడానికి అమెరికా శక్తి చాలని తానుభావిస్తున్నట్లు జెలెన్‌స్కీ అన్నారు. ఉక్రెయిన్‌పై మ్యూనిచ్‌లో జరగనున్న సమావేశంలో జెలెన్‌స్కీ అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ విదేశాంగమంత్రి మార్కో రుబియోతో భేటీ కానున్నారు. మూనిచ్‌భద్రతా సదస్సులో ఉక్రెయిన్‌యుద్ధంపైనే ప్రధానచర్చజరుగుతుందని అంచనా. తర్వాత ట్రంప్ శాంతిప్రక్రియ ప్రారంభిస్తారు.

## బెడిసి కొట్టిన బ్యాంకాక్ ట్రిప్..

### మహారాష్ట్ర మాజీ మంత్రి కుమారుడి నిర్వాకం!

**ముంబయి, ఫిబ్రవరి 13:** అతడో మాజీ మంత్రి తనయుడు. ఇంట్లో చెప్పకుండా స్నేహితులతో కలిసి బ్యాంకాక్ ట్రిప్ వేశాడు. ఇందుకోసం ప్రత్యేకంగా ఛార్టర్డ్ విమానాన్ని బుక్ చేసుకుని జాలీగా బయల్దేరాడు. అంతా బాగానే ఉందనుకునేలోపు విమానం మళ్లీ ఎక్కిన చోటుకే వచ్చి ల్యాండ్ అయింది. విమానం గాల్లో ఉండగా కిడ్నాప్ అంటూ తండ్రి ఫోన్ చేయడంతో అతడి బ్యాంకాక్ ప్లాన్ బెడిసికొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ హైడ్రామా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్ర మాజీ మంత్రి, శివసేన నాయకుడు తానాజీ సావంత్ కుమారుడు రిషిరాజ్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి బ్యాంకాక్ బయల్దేరాడు. పుణె ఎయిర్‌పోర్టు నుంచి వారిని తీసుకెళ్లిన ఛార్టర్డ్ విమానం మార్గమధ్యంలో ఉండగా తన కుమారుడిని కిడ్నాప్ చేశారంటూ తానాజీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు డిజిసిఎ సాయంతో విమానాన్ని వెనక్కి రప్పించారు. అప్పటికే అండమాన్ వరకు వెళ్లిన ఆ విమానం వెనక్కి మళ్లింది. బ్యాంకాక్ వెళదామనుకున్నవారు పుణెలో దిగడంతో రిషిరాజ్, అతడి స్నేహితులు షాక్ అయ్యారు. విచారణలో వారి రహస్య ట్రిప్ బయటపడింది. ఛార్టర్డ్ విమానాన్ని నడుపుతున్న ప్రైవేట్ కంపెనీ ఈ వ్యవహారంపై స్పందించింది. తొలుత మాకు ప్రయాణికుడి కుటుంబసభ్యులనుంచి ఫోన్ కాల్ వచ్చింది. విమానాన్ని వెంటనే వెనక్కి మళ్లించాలని కోరారు. కానీ మేందాన్ని నమ్మలేదు. కొన్నిసార్లు ఇలాంటి ఆకతాయి ఫోన్లు వస్తుంటాయని అనుకున్నాం. కానీ ఆ తర్వాత విమానయాన శాఖ, డిజిసిఎ నుంచి వెరిఫికేషన్ తీసుకున్నాం. ఇదో కిడ్నాప్ కేసు అని, దీన్ని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని ధృవీకరించుకున్న తర్వాత విమానాన్ని వెనక్కి మళ్లించాం అని ఎయిర్‌లైన్ సిబ్బంది వెల్లడించారు. సాధారణంగా సాంకేతిక లోపం, లేదా మెడికల్ ఎమర్జెన్సీ ఉన్నప్పుడు విమానాన్ని ఇలా వెనక్కి మళ్లిస్తాం. కానీ, ప్రయాణికులపై క్రిమినల్ కేసు కారణంగా వెనక్కి తీసుకురావడం ఇదే తొలిసారి. ల్యాండ్ అయ్యాక సిఐఎస్‌ఎఫ్ అధికారులు వచ్చి వారిని బయటకు తీసుకెళ్లారు అని ఎయిర్‌లైన్ సిబ్బంది వివరించారు.

## రూ. 6,500 కోట్ల బిట్‌కాయిన్ల కోసం

# ఏకంగా చెత్తకుప్పనే కొనుగోలుకు సిద్ధం!

### సమాచారమున్న హార్డ్‌డ్రైవ్ పోగొట్టుకున్న బ్రిటన్ టెకీ..



**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** ఒక హార్డ్‌డ్రైవ్ పొరపాటున చెత్తలో పడిపోవడంతో దానిని గుర్తించేందుకు ఏకంగా చెత్తకుప్పనే కొనుగోలు చేయాలని బ్రిటన్‌కు చెందిన ఓ టెకీ సిద్ధపడ్డాడు. చెత్తకుప్పలో వెతికేందుకు కోర్టు నిరాకరించడంతో ఈ నిర్ణయానికొచ్చాడు. ఆ డ్రైవ్‌లో రూ. వేల కోట్ల విలువచేసే బిట్‌కాయిన్ల డేటా ఉండటమే అందుకు కారణం. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. కంప్యూటర్ ఎక్స్‌పర్ట్ అయిన జేమ్స్ హోవెల్స్‌ది బ్రిటన్. 2013లో 8 వేల బిట్‌కాయిన్‌ల సమాచారాన్ని ఆయన ఓ హార్డ్ డ్రైవ్‌లో భద్రపరచుకున్నారు. వాటి విలువ సుమారు రూ. 6,500 కోట్ల పైమాటే. అయితే అతడి భాగస్వామి దానిని పొరపాటున చెత్తలో పారేశారు. దాంతో కొన్నేళ్లుగా దానికోసం వివిధ మార్గాల్లో హోవెల్స్ వెతుకుతూనే ఉన్నాడు. తాను ఉండే ప్రాంతంలోని చెత్తనంతా సౌత్‌వేల్స్‌లోని చెత్తకుప్పలో పోస్తారు. అయితే ఆ సైట్‌ను మూసివేయనున్నట్లు ఇటీవల స్థానిక యంత్రాంగం న్యూపోర్ట్ సిటీ కౌన్సిల్ ప్రకటించింది. అలాగే ఆ భూమిలో కొంతభాగాన్ని సోలార్ ఫామ్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చింది. దాంతో అక్కడ తన హార్డ్ డ్రైవ్ కోసం వెతకడం ఇక వీలుపడదని గుర్తించిన హోవెల్స్.. కోర్టును ఆశ్రయించారు.

'దానిని ఇప్పట్లో మూసివేయరన్న ఆలోచనలో ఉన్న నాకు ఈ ప్రకటన షాకింగ్‌గా అనిపించింది. అక్కడ వెతకడం వల్ల దగ్గర్లోని ప్రజలపై తీవ్ర ప్రభావం ఉంటుందని హైకోర్టు నా అభ్యర్థనను తిరస్కరించింది. దాంతో ఆ సైట్ మొత్తం కొనాలనే ఆలోచన వచ్చింది. న్యూపోర్ట్ సిటీ కౌన్సిల్ నుంచి యథాతథంగా దానిని కొనడానికి ఆసక్తిగా ఉన్నారు. దీనిపై నా భాగస్వాములతో కూడా చర్చించాను' అని తెలిపారు. కాగా, అతడి బిట్‌కాయిన్ వాలెట్ వివరాలు ఆ హార్డ్‌డ్రైవ్‌లో ఉన్నాయి. ఒకవైపు బిట్‌కాయిన్ రేటు రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ తరుణంలో ఆ లక్ష టన్నుల చెత్తలో అది ఎక్కడుందో అసలు ఉందో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. హోవెల్స్ ప్రయత్నాలు ఫలిస్తాయో లేదో చూడాలి.

క్రిప్టో కరెన్సీ అనుకూల వైఖరిని ప్రదర్శిస్తున్న డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రావడంతో బిట్ కాయిన్ విలువ అమాంతం పెరిగింది. ఒక దశలో దాని విలువ 1,00,000 డాలర్లకు చేరగా.. ప్రస్తుతం వేల డాలర్లకు పైన ఉంది.

## సరిహద్దుల్లో పరిస్థితి నిలకడగానే ఉంది..

### కీలక ప్రకటన చేసిన భారత సైన్యం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** భారత్, పాక్ సరిహద్దుల్లో పరిస్థితి నిలకడగానే ఉందని భారత సైన్యం ప్రకటించింది. తాజాగా నేడు పాక్ కవ్వింపులకు గట్టిగా బుద్ధి చెప్పిన నేపథ్యంలో ఆర్మీ స్పందించింది. ఇక్కడ అస్థిర పరిస్థితులు నెలకొన్నట్లు వచ్చిన వార్తలను ఖండించింది. కాల్పుల విరమణ స్థిరంగా కొనసాగుతోందని పేర్కొంది. భారత్, పాక్ సైన్యాలమధ్య పరస్పర అవగాహనతో కాల్పుల విరమణ ఒప్పందం చెక్కుచెదరకుండా కొనసాగుతోంది. సరిహద్దుల వద్ద కాల్పులు, ఐఇడి పేలుడు వంటి ఘటనలతో కొంత కలకలంరేగింది. కానీ ఇప్పటికే ఉద్రిక్తతలు తగ్గించేందుకు ఏర్పాటుచేసిన వ్యవస్థతో పరిస్థితిని అదుపు చేశాం. ఎటువంటి భారీ క్యాలిబర్ ఆయుధాలతో కాల్పులు జరగలేదు అని భారత సైన్యం ఒక ప్రకటనలో వెల్లడించింది. చెదురు మదురు ఘటనలు మాత్రమే చోటు చేసుకున్నాయి. సైన్యం అసాధారణ పరిస్థితి నెలకొందన్న ప్రచారాన్ని తోసిపుచ్చింది. చిన్న ఘటనలు ఇక్కడ అసాధారణమేమీ కాదని తెలిపింది. భారత్ ఆందోళనలను పాక్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొంది. ప్రస్తుతం పరిస్థితి స్థిరంగా ఉందని పేర్కొంది. నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం పూర్తి అప్రమత్తతో ఉన్నట్లు వెల్లడించింది. జమ్ముకశ్మీర్‌లో పూంఛ్ జిల్లా కృష్ణ ఘాటి సెక్టార్‌లో కాల్పుల విరమణ ఉల్లంఘన చోటు చేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి తార్కుండి ప్రాంతంలో ఉన్న ఫార్వార్డ్ పోస్ట్‌పై పాక్ సైన్యం కాల్పులను భారత బలగాలు తిప్పికొట్టాయి. వీటిల్లో శత్రువుల వైపు భారీగా ప్రాణనష్టం జరిగిందని భద్రతా అధికారులు వెల్లడించారు. అయితే మృతులసంఖ్య మాత్రం స్పష్టంగా చెప్పలేదు. కాల్పులవిరమణ ఉల్లంఘనకు సంబంధించి ఈ యేడాదిలో ఇదే తొలి ఘటన.

# సాగునీటి పనుల్లో జాప్యం రానివ్వద్దు

## 2027 లక్ష్యంగా పోలవరం పనులు జరగాలి

## త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టును సందర్శిస్తా: సిఎం చంద్రబాబు

**జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు**

విజయవాడ ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:సాగు, మంచినీటి ప్రాజెక్టు పనుల్లో నిర్దేశిత లక్ష్యాల మేరకు పనులు జరగాల్సిందే అని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ విషయంలో అలసత్వాన్ని ఎంత మాత్రం సహించనన్నారు.గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి తీరని ద్రోహం చేసిందన్నారు..వాటిని సరిదిద్ది, ప్రజలకు సాగునీరు అందించాలంటే. నిబద్ధతతో ఇరిగేషన్ శాఖ పనితీరు ఉంవాలన్నారు. కీలకంగా పోలవరంవంటి భారీ ప్రాజెక్టుల్లో ఈ రోజు వేగవంతంగా పనిజరగా లన్నారు.ఈ నెలకు ఎంత పని జరగాలనేది టార్గెట్‌గా పెట్టుకోవాలన్నారుజ. ఆ దిశలో పనులు పూర్తి చేయగలిగామా లేదా అనేది చూడాలని సిఎం చంద్రబాబు అన్నారు.అంచనాలకు అనుగుణంగా పనులు జరగకపోతే..ఇటు అధికారులు, అటు కాంట్రాకురు బాధ్యత ఉంటుందని సిఎం స్పష్టం చేసారు. అనుమతులు ఉండి, నిధుల సమస్యలులేని ప్రాజెక్టుల్లో జాప్యానికి సహించేది లేదని అన్నారు. ఇరిగేషన్ శాఖపై సచివాలయంలో సిఎం నారా చింద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించాలన్నారు.. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టుల పనులు, కొత్తగా చేపట్టే ప్రాజెక్టులపై సిఎం సమీక్ష చేశారు. ముందుగా పోలవరం పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచారు. మొత్తం 1379 మీటర్లు డయాఫ్రం నిర్మాణం జరగాల్సి ఉందన్నారు...గత నెల ప్రారంభమైన డయాఫ్రం వాల్ పనుల్లో ఇప్పటి వరకు 51 మీటరు పూరిత అయిందని...ఇంకా 1328 మీటరు పూర్తి చెయ్యాలని అధికారులు వివరించారు. పోలవరం కుడి, ఎడమ కాలువ కనెక్టివిటీ పనుల్లో కొంత జాప్యం ఉందని అధికారులు చెపపగా....పనులు వేగవంతం చేయ్యలని...వచ్చే సమీక్ష నాటికి ప్రోగ్రస్ వివరించాలని సిఎం ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు హెడ్ వర్క్స్ పనులను 2027 డిసింబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. పోలవరం. ఎడమ కాలువ సామర్ధ్యం విషయంలో మొదట ఎంత సామర్ధ్యం (17500 క్యూసెక్కులు) డిజైన్ చేశారో..అంతే సామర్ధ్యం మేర నిర్మాణ చేపట్టాలని సిఎం సూచించారు. అనుమతులు, నిధులు ఉన్న పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరగాలని సిఎం సూచించారు. 2025 జూన్ నాటికీ ఎడమ కాలువ పనులను ఖచ్చితంగా పనులు పూరిత చెయ్యాలని సిఎం ఆదేశించి పోలవరం ఎడమ కాలువ పనుల పూర్తి చేసి నీళ్ళు విశాఖకు తీసుకుని వెళ్ళే సమయానికి ,ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు అందుబాటుల్లకి రావాలన్నారు. గోదావరి నీటి ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు మళ్ళించే అవకాశం లభిస్తుందని సిఎం అన్నారు.. చింతలపూడి ఎత్తిపోతల పనులకు సంబంధించి కోర్టుల్లో ఉన్న సమస్యలు పరిషసరించి పనులు గాడిలో పెట్టాలని సిఎం సూచించారు. వెలిగొండ విషయంలో జరుగుతున్న జాప్యంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నా చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని....ఆ ప్రాంత అవసరాలు గుర్తించి 201419 మధ్యలో అత్యంత ప్రాధాన్యం ఇచ్చి పనులు ముందుకు తీసుకువెళ్లానని అన్నారు. కానీ తరువాత వచ్చిన ప్రభుత్వం డ్రామాలు చేసి పూర్తికాని ప్రాజెక్టున ప్రారంభోత్సవాలు చేసింది..దీని వల్ల ఆ ప్రాంత వాసులకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. 25 ఏళ్ల క్రితం అనుకున్న ప్రాజెక్టు నేటికీ పూర్తికాకపోవడం బాధాకరం అని వ్యాఖ్యానించిన సిఎం...ఈ ప్రాజెక్టుపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన మోసాలను కూడా ప్రజలకు వివరించి..మనం ఎలా న్యాయం చెయ్యబోతున్నామో కూడా చెప్పాలని అన్నారు. అధికారులు ఈ ప్రాజెక్టు పూర్తిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తాను కూడా ఈ ప్రాజెక్టును సందర్శించి త్వరితగతిని ప్రాజెక్టు పూర్తికి చర్యలు చేపడతానని సిఎం అధికారులకు సూచించారు. పోలవరం- బనకచర్ల కార్పొరేషన్‌రాష్ట్రాన్ని కరువు రహితంగా మారుస్తుంది బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పట్టాలెక్కించాలని సిఎం అన్నారు. పోలవరం బనకచర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. దీనిపై కసరత్తు చేయాలని ఆదేశించారు. నిధుల సమీకరణకు కేంద్రంతో చర్చిస్తున్నామని...దీనిపై పలు ఆలోచనలు ఉన్నట్లు సిఎం తెలిపారు. ఇకపోతే పంట కాలువల ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్ ను ప్రైవేటు సంస్థలకు ఇచ్చే అంశాన్ని సిఎం ప్రస్తావించారు. ఇరిగేషన్ డెవల్మెంట్ కార్పొరేషన్ కింద ఉన్న వెయ్యికిపైగా చిన్న లిఫ్ట్‌లనుమళ్లీ అందుబాటులోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా సమీక్షలో చర్చించారు.భూగర్భ జలాల పెంపు నా కభూగర్భ జలాల పెంపు అంశంపై తాను మొదటి నుంచి ప్రయత్నం చేస్తున్నానని సిఎం వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం భూగర్భ జలాల పెంపునకు అనేక చర్యలు తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భూమిలో 3 నుంచి 9 మీటర్లలోపు భూగర్భ జాలాల లభ్యత ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వాయర్లలో నీటిని సమృద్ధిగా ఉంచి బెస్ట్ వాటర్ మేనేజ్మెంట్ చేయడంతో పాటు....భూమిలో నీటి లభ్యత పెంపు కోసం కూడా అన్ని శాఖలు కలిసి పని చేయాలని సిఎం అన్నారు. భూగర్భ జలాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక కోసం పంచాయతీ రాజ్, ఫారెస్టు, ఇరిగేషన్, వ్యవసాయ, మునిసిపల్ శాఖ మంత్రులతో కలిసి కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రౌండ్ వాటర్ పెంపు, పచ్చదనం పెంపుపై కమిటీ కసరత్త చేసి సూచనలు చేస్తుందని అన్నారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు...ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



కోర్టు ఆవరణలో ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

# మహిళా న్యాయమూర్తిపై దాడికి నిందితుడి యత్నం

## దేహశుద్ధి చేసిన కొందరు న్యాయవాదులు!

### నేడు లాయర్ల విధుల బహిష్కరణ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** పలు కేసు నిమిత్తం కోర్టుకు హాజరైన నిందితుడు మహిళా జడ్జిపై దాడికి ప్రయత్నించాడు. దీంతో న్యాయస్థానం ఆవరణలో తీవ్రకలకలం నెలకొంది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా కోర్టులో గురువారం జరిగింది. అత్తాపూర్ సిక్ విలేజ్ కు చెందిన కరణ్‌సింగ్ అలియాస్ సర్దార్ చీమకుర్తి (22) వివిధ కేసులలో నేరస్తుడు. అరెస్టై చర్లపల్లి జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. కరణ్‌సింగ్‌ను గురువారం రంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరుపరిచి విచారణ చేపట్టారు. రంగారెడ్డి జిల్లా కోర్టు 9వ అదనపు సెషన్‌జడ్జి హరీష నిందితుడు కరణ్‌సింగ్‌కు జీవితఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించారు.

అయితే జైలులో జరుగుతున్న ఇబ్బందులను గురించి జడ్జికి చెప్పే ప్రయత్నం చేశాడు. అలాగే నిందితుడు కరణ్‌సింగ్ జడ్జిపై చెప్పును విసిరినట్లు విశ్వసనీయ సమాచారం. దాంతో జడ్జితోపాటు న్యాయవాదులు సిబ్బంది అక్కడ ఉన్నవారు ఒక్కసారి షాకయ్యారు. అప్రమత్తమైన పోలీసులు నిందితుని అక్కడి నుంచి తీసుకు వెళ్తుండగా కొందరు న్యాయవాదులు నిందితుడికి దేహశుద్ధి చేసినట్లు తెలిసింది. జడ్జిపై జరిగిన దాడిని రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. బార్ అసోసియేషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితుడికి కఠిన కారాగార శిక్ష విధించాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. జడ్జి పై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం తెలంగాణ వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలలో విధులు బహిష్కరి స్తున్నట్లు ఆయన తెలిపారు. జడ్జిపై దాడికి నిరసనగా కోర్టు ఆవరణలో న్యాయవాదులు ఆందోళనకు దిగారు. కాగా నిందితుడిని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.




# మాలలకు అన్యాయం జరిగే వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం

### మాల సంఘాల జెఎసి ఛైర్మన్ జి.చెన్నయ్య డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేసిన అశాస్త్రీయ వర్గీకర ణను వ్యతిరేకిస్తున్నాం మాలసంఘాల జేఏసీ ఛైర్మన్ జి.చెన్నయ్య అన్నారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాలలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను రీసర్వే చేసినట్టుగా ఎస్సీల జనాభాను రీసర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. త్వరలో లక్షలాది మంది మాలలతో హైదరాబాదులో భారీ సభను నిర్వహిస్తామని శుక్రవారం నిర్వహించే తెలంగాణ బంద్‌తో మాల సంఘాల జేఏసీ కి సంబంధం లేదు దీన్ని మాల సమాజమంతా గమనించాలన్నారు. మాలలకు జరిగే అన్యాయంపై మాట్లా డని మాల ఎంఎల్ఏ లు పదవులకు రాజీ నామా చేయాలని చెన్నయ్య డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 15 తరువాత జేఏసీ నేతలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని చెన్నయ్య పేర్కొన్నారు.

### హీరో నాగార్జున పరువునష్టం కేసు

# నాంపల్లి కోర్టుకు హాజరైన మంత్రి కొండా సురేఖ

### కేసు విచారణ 27కు వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** టాలీవుడ్ హీరో నాగార్జున దాఖలు చేసిన పరువునష్టం కేసుకు సంబంధించి మంత్రి కొండా సురేఖ గురు వారం నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా సురేఖ తరపున ఆమె న్యాయవాది తన వాదనలు వినిపించారు. ఈ కేసులో ఇప్పటికే హీరో నాగార్జునతోపాటు ఆయన తనయుడు నాగచైతన్య, కోడలు సుప్రియ, ఇతర కుటుంబసభ్యులు కోర్టులో వాంగ్మూలం ఇవ్వ డం తెలిసిందే. నాగార్జున తరపున వాదించిన న్యాయవాది అశోక్‌రెడ్డి బాధ్యత కలిగిన మంత్రి పదవిలో ఉన్న కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని అన్నారు. ఈ నేపథ్యంలో కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురా లని ఆయన కోర్టుకు విన్నవించారు. మంత్రి సురేఖ తరపున ఆమె న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ఈ కేసు విచారణను న్యాయమూర్తి ఈ నెల 27వ తేదీకి వాయిదా వేశారు.

# మొయినాబాద్ ఫాంహౌస్‌లో కోడి పందేల రగడ

### ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి పోలీసుల నోటీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** నగర శివార్లలోని మొయినాబాద్‌లో గల తోల్కట్టలో ఫాం హౌస్‌లో వెలుగుచూసిన కోడి పందాల రగడపై ఫాం హౌస్ యజ మాని బిఆర్ఎస్ ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. నాలుగు రోజుల్లో తమ ముందు హాజరై అన్ని వివరాలు తెలపాలని అందు లో కోరారు. ఫాం హౌస్‌ను ఎంత మందికి లీజుకు ఇచ్చారు...? లీజు దారులు ఎవరు? ఇక్కడ జరుగుతున్న అసాంఘీక కార్యకలాపాల గురించి మీకు తెలుసా? అనే ప్రశ్నలతో కూడిన నోటీసులను బిఆర్ఎస్ ఎంఎల్‌సి శ్రీనివాస్‌రెడ్డికి పోలీసులు అందించినట్లు తెలిసింది. లీజులకు సంబంధించిన పత్రాలు అన్నింటిని తమకు అం దించాలని పోలీసులు కోరారు. మంగళవారం రాత్రి వేళ ఈ ఫాం హౌస్‌లో కోడి పందా లు సాగుతున్న సమయంలో సైబరాబాద్ పోలీసులు దాడులు నిర్వహించి 61 మందిని అదుపులోకి తీసుకోవడం విదితమే. వీరి వద్ద నుంచి 30 లక్షల రూపాయల న గదు, జూద క్రీడల్లో ఉపయోగించే కోటి రూపాయల విలువైన బెట్టింగ్ కాయిన్లు లభ్యమవడం విదితమే. దీంతో పాటు 50 కార్లు, 80 పందెం కోళ్లన పోలీసులు జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితుల్లో ఎక్కువ మంది వ్యాపారులే కావడం గమనార్హం. కోడి పందాలను వీక్షించేందుకు ఫ్లడ్ లైట్లు, టెంట్లు ఏర్పాటు చేయడం విశేషం. పోలీసు లు అదుపులోకి తీసుకున్న వారికి నోటీసులు ఇచ్చి పంపించి వేయగా పారిపో యిన వారి కోసం గాలింపు చేబట్టారు. కాగా కోడి పందాలు జరిగిన ఫాం హౌస్ బిఆర్ఎ స్ ఎంఎల్ఎసి పో చంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా తేలడంతో పోలీసులు గురువారం నాడు ఆయనకు నోటీసులు జారీ చేశారు.

# నేడు కులగణన, వర్గీకరణపై పవర్‌పాయింట్ ప్రెజంటేషన్

### సిఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ హాజరు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** కులగణన, వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ గాంధీభవన్ వేదికగా శుక్రవారం చేపడుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నేతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. తొలుత గాంధీ భవన్ లో జరుగబోయే కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి పాల్గొననున్నారు. మద్యాహ్నాం 2 గంటలకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ డిప్యూటీ సిఎం భట్టి చేయబోతున్నారు. సబ్‌కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కో ఛైర్మన్ మంత్రి దామోదర్ రాజా నర్సింహా, సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం, సీతక్క, ఎంపి మల్లు రవిలతో పాటు ఏఐసీసి కార్యదర్శి సంపత్‌కుమార్ పాలొన్నారు.

# దక్షిణాది టిబెటియన్ బౌద్ధమత కేంద్రంలో కేంద్రమంత్రి బండి సంజయ్ పర్యటన

### మైసూర్‌లోని బైలకుప్పేకు రాక
### గోల్డెన్ టెంపుల్‌సహా పలు చారిత్రక ప్రదేశాల సందర్శన
### సమస్యలను వివరించిన టిబెటియన్ శరణార్థులు
### నేటి ఉదయం దలైలామాతో భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రెండ్రోజుల పర్యటనలో భాగంగా కర్ణా టకలోని మైసూర్ జిల్లాలోని టిబెటియన్ శరణార్థుల పునరావాస కేంద్రమైన బైలకుప్పేకు చేరుకున్నారు. 1950లో టిబెట్‌ను చైనా ఆక్రమిం చిన సమయంలో వేలాది మంది టిబెటియన్ శరణార్థుల ఇండియాకు తరలివచ్చారు. వీరందరికీ కేంద్ర ప్రభుత్వం కర్నాటకలోని మైసూర్ జిల్లా బైలకుప్పే ప్రాంతంలో పునరావాసం కల్పించింది. వీరికి నివాసాలను ఏర్పాటు చేయడంతోపాటు వ్యవసాయం చేసేందుకు అనువుగా 15 వేల ఎకరాలకుపైగా అటవీ స్థలాన్ని కేటాయించింది. దక్షిణ భారతదేశంలోని టిబెటియన్ బౌద్ధమత కేంద్రం ప్రస్తుతం బైలకుప్పేలో ఉంది. ఈ ప్రాంతంలో 15 వేల మందికిపైగా టిబెటియన్ శరణార్థులు ఇక్కడ నివసిస్తున్నారు. టిబెటియన్ బౌద్ధ సంప్రదాయాలకు అనుగుణంగా అనేక మఠాలు, మఠ పాఠశాలలు, దేవాలయాలను నిర్మించుకున్నారు.

ఈ నేపథ్యంలో టిబెటియన్ శరణార్థుల స్థితిగతులు, సమస్యలను తెలుసుకునేందుకు బైలకుప్పేకు చేరుకున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బౌద్ధ మత గురువు 14వ దలైలామా ప్రతినిధి జుగ్మే జిగ్నే, మైసూర్ కాలనీల ప్రధాన ప్రతినిధి జూనియర్ జుగ్మే సుల్ట్రాన్, జిల్లా మైనారిటీ అధికారి శిల్ప, స్థానిక అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బైలకుప్పేలోని ఎఫ్‌టిసిఐ గెస్ట్ హౌజ్ నుండి స్థానిక గోల్డెన్ టెంపుల్‌ను దర్శించారు. గోల్డెన్ టెంపుల్ విశేషాలను బౌద్ధ మత గురువులను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా పద్మ సంభవ, బుద్ధ, అమితాయుస్‌ల ఎత్తయిన (40 అడుగుల) భవ్య విగ్రహాలను దర్శించుకున్నారు. గోల్డెన్ టెంపుల్‌తో పాటు పెనార్ రింపూచె సమాధి, సెరా లాచె ఫిలాసఫీ యూనివర్శిటీ టెంపుల్, ఆర్గానిక్ రీసెర్చ్ ట్రైనింగ్ సెంటర్, ఓల్డేజ్ హోంలను సందర్శించారు.

అనంతరం దలైలామా ప్రతినిధి జుగ్మెతోపాటు స్థానిక అధికారులు, బౌద్ధ మతగురువులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 1950లో టిబెట్ నుండి ఇండియాకు వలస వచ్చిన వారిలో చాలా మందికి ఆధార్ కార్డులు లేవని తమ ప్రాంతంలో ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్డు విస్తరణలో భాగంగా చాలా మేరకు స్థలాన్ని కోల్పోతున్నామని, తగిన పరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కన్నడ రైతులకు ప్రభుత్వం ఆర్థిక సాయంసహా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, బైలకుప్పేలో సాగు చేసుకుంటున్న టిబెటియన్ రైతులకు సైతం వాటిని వర్తింపజేయాలని కోరారు.

ఏనుగుల బెడద తీవ్రంగా ఉందని, వీటి దాడిలో మరణిస్తే సాయం అందడం లేదన్నారు. తాము విదేశాలకు వెళ్లేందుకు, తమ బంధువులు ఇక్కడికి వచ్చేందుకు వీసాల మంజూరు విషయంలో ఇండియన్లతో పోలిస్తే అనేక ఆంక్షలు విధిస్తున్నారని, ఇవి తమకు ఇబ్బందిగా మారిందన్నారు. వారి సమస్యలను సానుకూలంగా విన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ త్వరలోనే వాటి పరిష్కారానికి క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు శుక్రవారం ఉదయం బండి సంజయ్ 14వ బౌద్ధ మతగురువు దలైలామాతో భేటీ కానున్నారు.



### ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డితో పుదుచ్చేరి హోం శాఖ మాజీమంత్రి కందస్వామి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరా బాద్, ఫిబ్రవరి 13:** పుదుచ్చేరి రాష్ట్ర హోం శాఖ మాజీ మంత్రి కంద స్వామి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గురువారం మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో జరిగిన ఈ భేటీలో పుదుచ్చేరి రాష్ట్రంలో వచ్చే సంవత్సరం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల అంశం చర్చకు వచ్చింది. కొన్నేళ్ల క్రితం పుదుచ్చేరి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా చిన్నారెడ్డి ఉన్న సమయంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పుదుచ్చేరి రాష్ట్రానికి చిన్నారెడ్డి సెంటిమెంట్‌గా మారడంతో ఆ రాష్ట్ర మాజీ హోం శాఖ మంత్రి కంద స్వామి హైదరాబాద్‌కు వచ్చి చిన్నారెడ్డితో సమావేశమయ్యారు. పుదుచ్చేరి రాష్ట్రంలో పర్యటించాలని చిన్నారెడ్డిని కంద స్వామి ఆహ్వానిం చారు. పుదుచ్చేరిలో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేయాల్సిందిగా కంద స్వామి రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని కోరారు. త్వరలోనే పుదుచ్చేరి రాష్ట్ర పర్యటనకు వస్తానని చిన్నారెడ్డి హామీ ఇచ్చారు. ఈ భేటీలో టిపిసిసి ఓబీసీ సెల్ సమన్వయకర్త విక్రమ్ యాదవ్ కూడా ఉన్నారు.

# పోలీసు కస్టడీలో మస్తాన్‌సాయి

### లావణ్య అందించిన హార్డ్‌డిస్క్ ఆధారంగా ప్రత్యేక విచారణ
### మహిళల నగ్నవిడియోలపై లోతుగా విచారణ చేసే అవకాశం

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** సైబర్ నేరం, లైంగిక వేధింపులు, బ్లాక్ మెయి లింగ్ కేసుల్లో అరెస్టయి చంచల్‌గూడ జైలులో ఉన్న యూట్యూబర్ మస్తాన్‌సాయిని కోర్టు అనుమతితో నార్సింగి పోలీసులు మూడు రోజుల కస్టడీలోకి తీసుకున్నారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు మస్తాన్‌సాయిని లావణ్య అందించిన హార్డ్‌డిస్క్‌ను ఓపెన్ చేసి విచారిం చనున్నట్లు తెలిసింది. ఆ హార్డ్‌డిస్క్‌లో లావణ్య ఆరోపించినట్లు 300 మంది మహిళలు, యువ తుల నగ్నఫొటోలు, విడియోలు ఉన్నాయా? లేదా? అన్నది పోలీసులు బట్టబయలు చేయబోతున్నారు.

ఈ హార్డ్‌డిస్క్‌లో సినిమా, యాంకరింగ్, బడా పారిశ్రామికవేత్తలకు సంబంధించిన మహిళలు, యువతుల నగ్న విడియోలు ఉన్నాయని లావణ్య ఆరోపించారు. ముందుగా యువతులు, మహి ళలకు డ్రగ్స్ అలవాటు చేసి, బానిసలుగా చేసిన తరువాత వారికి తెలియకుండానే వారికి సంబంధించిన నగ్న విడియోలు తీయడం, ఆ తరువాత వారికి చూపించి బ్లాక్‌మెయిలింగ్ చేయడం, లైంగికంగా లోబరుచుకోవడం, డబ్బులు కావాలని వేధించడం చేస్తున్నాడని లావణ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మస్తాన్ సాయి వలలో చిక్కుకొని విలవిలలాడుతున్న మహిళలు, యువతులు ఇతడి బ్లాక్‌మెయిలింగ్‌పై విసిగిపోయినా, తమ కుటుంబం పరువు పోతుందని పోలీసు స్టేషన్లకు రావడం లేదన్న సమాచారం ఉంది. ఇప్పటికే మస్తాన్‌సాయిపై డ్రగ్స్ కేసులు నమోదై ఉన్నాయి. ఇతడికి డ్రగ్స్ ఎక్కడ లభిస్తుంది? ఎక్కడి నుంచి? ఎవరి నుంచి ఇతడు డ్రగ్స్ తీసుకు వస్తున్నాడు? ఎక్కడెక్కడ విక్రయిస్తు న్నాడు? వంటి అంశాలపై నార్సింగి పోలీసులు కూలంకుశంగా విచారించబోతున్నారు. అత్యాధు నికమైన సీక్రెట్ కెమెరాలు అమర్చడం, మహి ళలకు తెలియకుండానే వారి మొబైల్ ఫోన్‌లను హ్యాక్ చేయడం, వారి వ్యక్తిగత సమాచారం అంతా దొంగిలించడం, కాల్‌రికార్డింగ్‌లు వినడం, మొబైల్ ఫోన్ స్క్రీన్‌తోనే విడియోలు తీయడం ఇతడికి వెన్నతో పెట్టిన విద్య అని లావణ్య ఆరో పించారు. లావణ్య ఫిర్యాదులు, ఆరోపణలతో పాటు హార్డ్‌డిస్క్‌లో లభించే సాంకేతిక అంశాలపై లోతుగా విచారించి, చట్ట పరిధిలో కఠినమైన శిక్ష పడేలా నార్సింగి పోలీసులు తమ విచారణను కొనసాగిస్తున్నట్లు తెలిసింది.

మహిళలు, యువతులకు సంబంధించిన నగ్న విడియోలను అశ్లీల వెబ్‌సైట్లకు కూడా అమ్మినట్లు సమాచారం ఉంది. అలాగే ఇలాంటి హార్డ్‌డిస్క్‌లు మస్తాన్‌సాయి వద్ద ఇంకెన్ని ఉన్నాయి? ఎక్కడెక్కడ దాచాడు? తదితర అంశాలపై పోలీసులు కూపీ లాగుతున్నారు. మూడు రోజుల విచారణ అనంతరం సంచలన విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. నగ్న విడియోలలో ఉండే మహిళలు, యువతుల వ్యక్తిగత జీవితాలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు వహించడం జరుగుతుందని పోలీసులు వివరించారు.

# రాజ్‌తరుణ్ కుటుంబానికి క్షమాపణ చెప్పిన లావణ్య

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** గురువారం మధ్యాహ్నం మస్తాన్‌సాయిని నార్సింగి పోలీసులు కస్టడీకి తీసుకు న్నారని తెలియగానే గండిపేట మండలం కోకాపేటలోని తన ఇంట్లో లావణ్య మీడియా సమావేశం నిర్వహించారు. మస్తాన్‌సాయికి సంబంధించిన నేరాలు-ఘోరాలను వివరించారు. మస్తాన్‌సాయి ప్రత్యేక యాప్ తయారుచేసుకొని మహిళలు, యువతులకు తెలియకుండానే వారి ఫోన్లలో ఆ యాప్‌ను వేస్తాడని, దాని ద్వారా సదరు మహిళల వ్యక్తిగత నగ్న విడియోలు తీసుకొని, వాయిస్‌కాల్స్ రికార్డింగ్‌లు చేసుకొని బ్లాక్ బెయిల్ చేస్తాడని వివరించారు. పార్టీల పేరిట పిలి పించుకొని కనురెప్ప కాలంలోనే మహిళలు తాగే లిక్కర్ గ్లాస్‌లో ప్రత్యేకమైన లిక్విడ్, పౌడర్ వేయడం చేస్తుంటారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 44 మందివి 2500లకు పైగా విడియోలు ఉన్నాయన్నారు. నా విడియోలతో పాటు మరో 850 విడియోలు మస్తాన్‌సాయి వద్ద ఉన్నాయని, అతడిపై కేసు పెట్టిన రోజే పోలీసులకు తెలిపినట్లు పేర్కొంది. నేను డిఐతో కేవలం కేసు గురించి మాత్రమే మాట్లాడానని, ఆ విడియో సైతం పోలీసులకు ఇచ్చిన హార్డ్‌డిస్క్‌లో ఉందన్నారు. మస్తాన్ విషయంపై తాను కోర్టులో చూసుకుంటాన్నారు. రాజ్‌తరుణ్ కుటుంభానికి మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నానని లావణ్య మీడియా ముందు పేర్కొన్నారు. నేను రాజ్ తరుణ్ గొడవ పడేందుకు మస్తాన్ సాయి కారణమని ఆరోపించారు. మస్తాన్‌సాయి కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తాయని లావణ్య తరపు లాయర్ వివరించారు. లావణ్య విడియోలను కావాలని లీక్ చేస్తుందని ప్రచారం చేస్తున్నారని, ఆమె లీక్ చేసినట్లు ఆధారాలుంటే చూపండి, లేదా ఆమెకు సంబంధించిన విడియోలు ప్రసారం చేయడం ఆపండని పేర్కొన్నారు. మస్తాన్‌సాయి లావణ్య ఇంటికి గత నెల 30న ఓల్వో కారులో వచ్చాడని, ఆ కారు ఇంకా ఇక్కడే ఉందని, పోలీసులు దాన్ని శోధించాలని, అందులో డ్రగ్స్ ఉన్నాయేమో చూడాలని కోరాడు. ఏ మహిళకు సంబంధించిన నగ్న విడియోలు యూట్యూబ్‌లలో ప్లే చేయకూడదని, ఇలా చేయడం చట్ట పరిధిలో నేరమని తెలిపాడు. మస్తాన్‌సాయి తను చేసిన రికార్డులను తన స్నేహితులకు ఇచ్చినట్లు అనుమానం వస్తుందన్నాడు.పోలీసులను మస్తాన్ సాయి తన తండ్రి పరపతితో, డబ్బులతో మేనేజ్ చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుందని లావణ్య తరపు లాయర్ వివరించారు.

# జర్నలిస్టుపై దాడి కేసు.. 'సుప్రీం'లో మోహన్‌బాబుకు ఊరట

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** జర్నలిస్టుపై జరిగిన దాడి కేసులో టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబుకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఈ కే సులో సుప్రీం ధర్మాసనం మోహన్ బాబుకు గురువారం నాడు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. గత ఏడాది డిసెంబర్ 10వ తేదీన శివార్లలోని జల్‌పల్లి వద్ద గల నివాసం వద్ద మోహన్ బాబును ప్రశ్నించిన ఓ టివి ఛానల్ జర్నలిస్టుపై ఆయన స్వయంగా దాడి చేయడం తెలిసిందే. చానల్ లోగోను లాక్కుని మరీ దాడికి దిగడంతో జర్నలిస్టు గాయపడడం విదితమే. దీనిపై బాధిత జర్నలిస్టు చేసిన ఫిర్యాదు మేరకు పహాడి షరీఫ్ పోలీసులు మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. దీని తరువాత ఈ కేసును కొట్టి వేయాలని మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించగా దీనిని ధర్మాసనం తిరస్కరించింది. ఆఖరుకు ముందస్తు బెయిల్ కూడా లభించలే దు. దీంతో మోహన్ బాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం వాదనలు జరిగాయి. ప్రస్తుతం బాధిత జర్నలిస్టు ఆరోగ్య పరిస్థితి ఎలా వుందని ధర్మాసనం అడిగింది. ఆయన ఆరోగ్యం బాగానే వుందని న్యాయవాది తెలిపారు. దీనిపై విచారించిన అత్యున్నత న్యాయస్థానం మోహన్ బాబుకు ముందస్తు బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఇదే ఘటనలో పహాడిషరీఫ్ పోలీసు స్టేషన్‌లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేయాలని మోహన్ బాబు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది.

# క్షయరహిత తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్నాం



### రాష్ట్రవ్యాప్తంగా స్క్రీనింగ్ కార్యక్రమాలు

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహా

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** క్షయరహిత తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహా తెలిపారు. క్షయ వ్యాధి విస్తరించకుండా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వ్యాధి బారిన పడిన బాధితుల చికిత్స కాలంలో 8 ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులతో న్యూట్రిషన్ కిట్స్‌ను ఉచితంగా అందిస్తున్నాయని తెలిపారు. దాంతోపాటు క్షయ వ్యాధి బాధితులకు ప్రభుత్వం నుండి ఉచితంగా మందులు, ప్రతినెల చికిత్స కోసం రూ. 1000 నగదును అందిస్తున్నామన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను, యాక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. 100 రోజులపాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను.. ప్రభుత్వం నిర్దేశించిన 9 జిల్లాలలో ఉధృతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. క్షయ వ్యాధి బాధితులకు అండగా నిలిచి సాయం అందిస్తున్న 8 ఫార్మా కంపెనీల ప్రతినిధులకు మంత్రి దామోదర రాజనరసింహ ప్రశంసా పత్రాలను అందజేశారు.

వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ హైదరాబాదులోని నివాసంలో గురువారం నిక్షయ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని.. ప్రభుత్వం నిర్దేశించిన 9 జిల్లాలలో 8 ఫార్మా కంపెనీలు క్షయ బాధితులకు రూ. 2.80 కోట్ల విలువైన ఫుడ్ బాస్కెట్ (కిట్స్)ను తమ సీఎస్ఆర్ నిధులతో చికిత్స కాలం పూర్తి అయ్యేవరకు ప్రతినెల న్యూట్రిషన్ కిట్స్‌ను అందిస్తు న్నందుకు మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్, డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ కమలహాసన్ రెడ్డి, టీబీ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, డ్రగ్స్ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ రామ్ దాన్, డాక్టర్ శ్రీగణ, డాక్టర్ మహేష్ పాల్గొన్నారు. క్షయ బాధితులకు అండగా నిలిచి న్యూట్రిషన్ ఫుడ్‌ను అందిస్తున్న కార్పొరేట్ ఫార్మా కంపెనీలైనా అరబిందో ఫౌండేషన్, ఆప్టిమస్ డ్రగ్స్, బయోలాజికల్ ఈ, గ్లాండ్ ఫార్మా, మెట్రో కెమ్, నాట్కో ఫార్మా, గ్రాన్యూల్స్, సన్ ఫార్మాస్యూటికల్ కంపెనీల ప్రతినిధులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ తన నివాసంలో ప్రశంసాపత్రాలను అందజేశారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా రాష్ట్రంలో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో100 రోజులపాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను ఉధృతంగా నిర్వహిస్తున్నామన్నారు.




## పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటాం

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. గురువారం హెచ్ఐసిసిలో నిర్వహించిన హైబిజ్ టీవీ బిజినెస్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ ప్రదానోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని రాష్ట్రంలో కల్పించినట్లు వివరించారు. రాష్ట్రాభివృద్ధికి యువ నాయకత్వం చోదక శక్తిగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే అత్యున్నత స్థానంలో ఉంటుందన్నారు. ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేయాలని పారిశ్రామికవేత్తలను కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, టిజిఐఐసి ఎండి విష్ణు వర్ధన్ రెడ్డి, హైబిజ్ టివి తెలుగు నౌ ఎండీ ఎం.రాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ రవిదాస్ సమాజ సేవకుడు, హిందూ ధర్మ రక్షకుడు

### బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ ముఖేష్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** సంత్ రవిదాస్ సమాజసేవకుడు, హిందూ ధర్మ పరిరక్షకుడు అని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ ముఖేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సంత్ రవిదాస్ జీవితాంతం సామాజిక సమానత్వం, అస్పృశ్యత నిర్మూలన కోసం కృషి చేశారు. మత మార్పిడులను ఎదుర్కొని, హిందూ ధర్మాన్ని



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ ముఖేష్‌కుమార్

పరిరక్షించేందుకు పాటుపడ్డారని అన్నారు. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నారన్నారు. సంత్ రవిదాస్ జీవితం, ఆయన బోధనలు భారతీయ సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం సంత్ రవిదాస్ గౌరవార్థం, ఆయనను స్మరించుకునేలా సంత్ రవిదాస్ జయంతిని ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సంత్ రవిదాస్ మహారాజ్ 648 జయంతి వేడుకలని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తోంది. భారతీయ సంస్కృతిని, మహనీయుల సేవలను గౌరవించేలా కేంద్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. సమావేశంలో బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. అంబేద్కర్, చంద్రశేఖర్, పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్, ఎస్సీ మోర్చా నాయకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

## మిర్చికి కనీస మద్దతు ధర రూ.25 వేలు అమలు చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ రైతు సంఘం లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మిర్చికి కనీస మద్దతు ధర రూ. 25000 అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం లేఖ రాశారు. రాష్ట్రంలో ఒక్కసారిగా మిర్చి ధరను క్వింటాల్‌కు రూ25,000 నుండి రూ.12,000లకు తగ్గించి రైతులకు గిట్టుబాటు లేకుండా వ్యాపారులు చేస్తున్నారని.. ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయని సీఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకోగా ఒక రైతు గుండెపోటుతో మరణించారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా ఒత్తిడి చేయాలని లేఖలో కోరారు. వ్యాపారులు అంతర్జాతీయంగా ఎగుమతి లేదని ప్రచారం చేస్తున్నారని.. కానీ వాస్తవానికి పంటకాలంలో వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుండి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెట్టింపుగా పెంచడం జరుగుతుందన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లలో ప్రభుత్వ నియంత్రణ పెరగాలని సూచించారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో మిరప పంట క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.15,000లు ఇస్తామని ప్రకటించారని.. కానీ నేడు వ్యవసాయ ఖర్చులు పెరగడం వల్ల కనీస మద్దతు ధరను రూ.25,000లకు పెంచాలని కోరారు. ఈ సంవత్సరం మిరప దిగుబడులు బాగా తగ్గాయని.. ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ళు దిగుబడి రావల్సి ఉండగా.. క్రిమి, కీటకాల వల్ల ఎకరాకు దిగుబడి 12 క్వింటాళ్ళకు తగ్గిందన్నారు.

ఎకరాకు పెట్టుబడి రూ.1.5లక్షల నుండి రూ.2 లక్షల వరకు పెట్టారని.. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడులు కూడా రాని స్థితి ఉందన్నారు. ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, వరంగల్, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాల్లో రైతులు ఆందోళనలు సాగిస్తున్నారని గుర్తు చేశారు. మార్కెటింగ్ శాఖ జోక్యం కల్గించుకొని క్వింటాల్‌కు రూ.25,000 ధర ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కోరారు.

## ప్లాస్టిక్ వాడకంపై నిషేధం కఠినంగా అమలు చేయాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిపోవడం వల్ల పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని, సుప్రీం కోర్టు ఆదేశాల కు అనుగుణంగా ప్లాస్టిక్ వాడకంపై వున్న నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంస్థ కార్య దర్శి పద్మనాభ రెడ్డి గురువారం నాడు సిఎం రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఒకసారి వాడేసి పారవేసే ప్లాస్టిక్‌ను నిషేధించబడిందని ఆయన తెలిపారు. ఇది పొరుగు రాష్ట్రం కర్నాటక సహా పలు రాష్ట్రాల్లో అమలవుతుండగా రాష్ట్రంలో అమలవడం లేదని ఆయన తెలిపారు. దీనివల్ల పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలోనూ వాడి పారవేసే ప్లాస్టిక్ వస్తువులు అతిపెద్ద సమస్యగా మారిందని పద్మనాభ రెడ్డి వెల్లడించారు. దీనివల్ల వ్యవసాయ పొలాల్లో, నీటి పారుదల కాలువల్లో, డ్రైనీజి కాలువల్లోనూ ప్లాస్టిక్ వస్తువులు పేరుకుపోయి సమస్యలు సృష్టి స్తున్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్య నుంచి బయట పడేందుకు కర్నాటక లో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువుల తయారీ, రవాణా, వాడకంపై నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తుందని, ఈశాన్య రాష్ట్రాలలోనూ ఇది అమలవుతుందని, తెలంగాణలో దీనిని వెంటనే అమలు చేస్తే మెరుగైన ఫలితాలను సాధించవచ్చని ఆయన తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

## మరోదఫా కులగణనపై పెద్దఎత్తున ప్రచారం చేయాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవులు, వేముల వెంకటేష్, వకుళాభరణం, గణేషాచారి తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 16 నుండి 28వరకు మరోదఫా కుల గణనలో గత కులగణనలో పాల్గొనని వారికోసం ఆన్‌లైన్, టోల్‌ఫ్రీ నంబరు, ఎండిఓ/ఎంఆర్ఓ ఆఫీసులలో కులగణన ఫారాలు అందుబాటులో ఉంచడం అభినందనీయమని, అయితే మరోదఫా కులగణనను పెద్దయెత్తున వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారంచేసి సమగ్ర సర్వే నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వానికి సూచించారు. ఈ సర్వేకు ప్రభుత్వం 150కోట్లు కేటాయించి నందున ప్రచారానికి నిధుల కొరత ఉండదని గుర్తుచేశారు. సమగ్ర కులగణనపై రీసర్వేకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు-బిసిల వైఖరి-భవిష్యత్ కార్యాచరణపై బిసి సంఘాలు, మేధావులు, నాయకులతో లకిడీకా పూల్‌లోని ఒక హోటల్ వేదికలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, విశిష్ట అతిథులుగా బిసి మేధావుల ఫోరం ఛైర్మన్ టి.చిరంజీవులు, రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, తా డూరి శ్రీనివాస్, కె.గణేష్‌చారి, కులకచర్ల శ్రీనివాస్ తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత 2014 బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్రసర్వే కంటే ఎన్నోరకాల పోరాటాల పర్యవసానంగా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులగణనలో బిసిలకు భయంకరమైన అన్యాయం జరిగి బిసి జనాభా శాతం తగ్గడం బాధాకరమన్నారు. అయితే గత సర్వేలో కారణాంతరాలవల్ల 3.1శాతం మంది పాల్గొనకపోవడం, తదనంతరం బిసి సంఘాలు, మేధావులు, నాయకులు, బిసిలందరి నిరసనలు, డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నెల 16 నుండి 28వరకు మరోదఫా కుల గణనకు అవకాశమివ్వడంపట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రధాన డిమాండ్లు బిసిలకు రాజకీయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య ఉద్యోగాల్లో కూడా 42శాతం కల్పించేటట్లు శాసనసభలో చట్టం చేస్తామని, కేంద్రానికి పంపుతామని ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ మరోదఫా కులగణనలో ఎక్కడైతే అతితక్కువ శాతం పాల్గొన్నారో అక్కడ ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా మాన్యువల్‌గా ఇంటికితిరిగి సర్వేచేయించాలని కోరారు. అలాగే గత సర్వే కంప్యూటరైజేషన్‌లో జరిగిన తప్పులను సరిదిద్దాలని, కులగణన ఫారాలను రీవేరిఫికేషన్, పునఃసమీక్ష చేయాలని, తప్పులు దొర్లకుండా చూడాలని, అప్పుడు బిసిల జనాభా పెరిగే అవకాశముంటుందని అన్నారు. మార్చి 9న నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ పిలుపును తాత్కాలిక వాయిదా వేసుకొంటున్నట్లు ఆయన ప్రకటించారు.

## ఉచితాలకు వ్యతిరేకంగా న్యాయమూర్తులు మాట్లాడటం విచాకరం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు వీఎస్ బోస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ప్రభుత్వాలు పేదలకు ఇచ్చే ఉచితాలపై అనేకమంది వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని.. ప్రస్తుతం న్యాయమూర్తులు కూడా అలాంటి వారితో గళం కలిపారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వీఎస్ బోస్ అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు బుధవారం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలు ప్రకటించటంపై వ్యతిరేక భావన వ్యక్తపరిచారని, ఇలాంటి ధోరణి విచారకరన్నారు. గ్రామీణ ఉపాధి కొరకు కేటాయించవల్సిన బడ్జెట్‌ను కేంద్రప్రభుత్వం ప్రతి సంవత్సరం తగ్గిస్తుంటే ప్రశ్నించేవారు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. పాలకులు ఉచితాలు వారి జేబు నుంచి లేక వారి సంపాదన నుంచి ఇవ్వటం లేదనేది అందరికి తెలిసిన విషయమేనని, ఇదే సందర్భంలో ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఉచితభూమి, నీరు, విద్యుత్‌తోపాటు తక్కువ వడ్డీతో బ్యాంక్ రుణాలు, వారి ఆదాయపు పన్నును తగ్గించటం లాంటి చర్యలు తీసుకుంటున్నా.. పేదల ఉచితాలను వ్యతిరేకించే వారికి కనిపించటం లేదా అని బోస్ ప్రశ్నించారు.



బిసి ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ తదితరులు

## ఆన్‌లైన్ సర్వే కాదు.. ఇంటింటి సర్వే నిర్వహించాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కులగణన అన్‌లైన్ సర్వే కాదు..ఇంటింటి వెళ్లి పగడ్బందీగా సర్వే నిర్వహించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రీసర్వే అనంతరం అసెంబ్లీలో బిల్లు పెట్టి స్థానిక సంస్థలతోపాటు విద్యా. ఉద్యోగాలలో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.అలాగే మార్చిలో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణకు కృషి చేస్తామని సిఎం ప్రకటించడానికి స్వాగతిస్తున్నామన్నారు. గురువారం గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీసర్వేలో పొరపాటు జరగకుండా పగడ్బందీగా జరపాలని డిమాండ్ చేశారు.'రాష్ట్రంలో మొత్తం జనాభా 4 కోట్లకు 10 లక్షల వరకు ఉన్నట్లు వివిధ ప్రభుత్వ నివేదిక ద్వారా తెలుస్తుంది.ఓటర్ లిస్టు ప్రకారం పాఠశాల, జూనియర్ కాలేజీ విద్యార్థుల జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షల ఉన్నారు. ఆధార్ నెంబర్ జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షలు తెలింది. ఈనెల 25న బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని మన తెలంగాణ రాష్ట్రాల్లో యున్న మాదిరిగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్, హాస్టల్లో, గురుకుల పాఠశాలలో దేశమంతా అన్ని రాష్ట్రాల్లో ప్రవేశపెట్టాలని బీసీలను చదువుకు నేందుకు ప్రోత్సహించాలని తెలుపుతూ బెంగళూరులో ఓబిసి సెమినార్ నిర్వహిస్తున్నామని ఆర్.కృష్ణయ్య తెలిపారు.

## 26న 'కొలకలూరి పురస్కారాలు-2025' ప్రదానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కొలకలూరి పురస్కారాలు-2025ను ఈ నెల 26న హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో ప్రదానం చేయనున్నట్లు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి, ఆచార్య కొలకలూరి సుమకిరణ్ గురువారంఒ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన గ్రంథాల రచయితలను సత్కరించడంతో పాటు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. కొలకలూరి భాగీరథీ కవితా పురస్కారానికి 'ఒక కప్పుచాయ్-నాలుగు మెసే జ్‌లు' కవి (రచయిత జూకంటి జగన్నాథం), కొలకలూరి విశ్రాంతమ్మ పురస్కారానికి 'స్వర్గా దపి గరీయసీ' నాటకకర్త డా.టేకుమళ్ల వెంకటప్పయ్య, కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారానికి 'చిందోళ్ల చరిత్ర, సంస్కృతి -సాహి త్యం' పరిశోధకులు డా.గడ్డం మోహన్‌రావులు ఎంపికైనట్లు వెల్లడించారు. వారికి 15వేల నగదు బహుమతితోపాటు పురస్కారం అందుకుంటారని వారు పేర్కొన్నారు.

## అపోహాల నివృత్తికి కులగణన రీసర్వే

### బిసి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ పెట్టాలి

### మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కులగణనపై అపోహాలు నివృత్తి చేయడానికి రీసర్వే తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తుందని మాజీ ఎంపి వి.హనుమంతరావు తెలిపారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కులగణన సరిగా జరగలేదని కొన్ని కులసంఘాలు ఆరోపించాయని అందుకే ప్రభుత్వం ఆలోచించి రీసర్వే చేస్తున్నదని అన్నారు. కులగణనపై విమర్శ చేసే అర్హత ప్రతిపక్షాలకు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. జనగణతో పాటు కులగణన చేయాలని సోనియాగాంధీ డిమాండ్ చేస్తున్నారని విహెచ్ గుర్తుచేశారు. కులగణన చేస్తారా లేదా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలుపాలని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేసిందని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు. ఉమ్మడి పది జిల్లాలు పర్యటించి కులగణనపై ప్రచారం చేస్తానని వివరించారు. బిసి జనాభా ఆధారంగా బడ్జెట్ పెట్టాలని ఆయన కోరారు.16 నుంచి 28 జరిగే రీ సర్వేలో అందరు పాల్గొనాలని ఆయన కోరారు. అన్ని వివరాలు ఇవ్వలేని వారు కులాలు,ఉపకులాలు వివరాలు ఇవ్వాలని ఆయన సూచించారు. బిసిలు అంచెలంచెలుగా ఎమ్మెల్యేలుగా ఎంపిలుగా ఎదిగే అవకాశం ఉందని అన్నారు. కెసిఆర్ కులగణనలో పాల్గొనాలని ఆయన హితవు చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

## వర్గీకరణ చట్టరూపం దాల్చకముందే లోపాలను సరిచేయాలి : మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు ఉన్నాయని, వర్గీకరణ చట్ట రూపం దాల్చకముందే లోపాలను సరిచేయాలని ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీలోని అన్ని కులాలకు ఎంఆర్ఓ ద్వారా కుల ధృవీకరణ పత్రాలను జాచీ చేయాలని ఆయన కోరారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మిత బియ్యాల్వార్‌ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్సీలోని కొన్ని కులాలకు, ఆర్‌డిఓ, మరికొన్ని కులాలకు ఎంఆర్‌ఓల ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలను అందజేయడం వల్ల అనేక సమస్యలు వచ్చాయని విచారం వ్యక్తం చేశారు. అందువల్ల తహసీల్దార్ ద్వారానే కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని కోరారు. ఉపకులాలైన ఓలియా దాసరి, నేతకాని కులాలకు అన్యాయం జరిందని, న్యాయం చేయాలని, మహార్, నేతకాని, గోసంగి కులాలు మాల కుల ధ్రువీకరణ పత్రాలను తీసుకుంటున్నారని, అవసరమైతే మాలలు డీ గ్రూప్‌లో చేర్చి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ మాజీ సభ్యుడు వెంకటేశం, మిత బియ్యాల్వార్ సంఘం అధ్యక్షుడు రాంబాబు, ప్రొఫెసర్ శ్రీనివాస్, ఇస్మాయిల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'హోంగార్డులకు సిఎం న్యాయం చేయాలి'

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** హోం గార్డుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మానవతా దృక్పథంతో తగు న్యాయం చేయాలని ఆల్ ఇండియా హోం గార్డ్సు అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు షేక్ జబ్బార్‌మియా, ఎం.గంగమ్మ, మదహార్, అస్ట్రల్‌మియా తదితరులు మాట్లాడారు. తమతో 35 నుంచి 40 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుని 60 సంవత్సరాలు రాగానే ఉద్యోగం నుంచి తీసివేశారని, ఏలాంటి ప్రయోజనాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి మేడిగడ్డ ఎన్‌డిఎస్‌ఎ తుది నివేదిక

### కుంగుబాటుపై విచారణ పూర్తి

### తుది నివేదికను కేంద్ర జలశక్తికి అందించిన ఎన్‌డిఎస్‌ఎ చీఫ్ చంద్రశేఖర్ అయ్యర్

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో కీలకమైన మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుపై చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో అధ్యయనం చేసిన జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ నిపుణుల కమిటీ రూపొందించిన తుది నివేదికను కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు ఎన్‌డిఎస్‌ఎ ఛైర్మన్ అనిల్‌జైన్‌కు నివేదించారు. జలశక్తి మంత్రిత్వశాఖ నివేదికను పరిశీలించాక తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి ఈ నివేదికను పంపనున్నది. మేడిగడ్డ భూభౌగోళిక స్థితిగతులు, ఆపరేషన్ అండ్ మేనేజ్‌మెంట్ వైఫల్యంతో పాటు, సీకెంట్‌ఫైల్ విధానంలో పునాదిలో మెల్‌ఫిమెల్ నీటిపారుదల ఇఎన్‌సి జనరల్, హైడ్రాలోజి, సెంట్రల్‌డిజైన్ నిపుణులు, రిటైర్డు ఇంజనీర్లు మేడిగడ్డ సుందిళ్ల అన్నారం బ్యారేజిలలో పనిచేసిన ఇంజనీర్లను విచారించిన పలు అంశాలను నివేదికలో పొందుపరిచి సమగ్రవంత మైన నివేదికను తయారించి నివేదించడంతో జలశక్తి మంత్రిత్వశాఖ అత్యంత జాగ్రత్తగా దీనిని పరిశీలించి బ్యారేజి పునరుద్దరణకు నిర్ధుష్టమైన సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంకు నివేదిక పంపే అవకాశం ఉందని సాగు నీటిరంగం సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతు న్నారు. మేడిగడ్డ బ్యారేజిలోని ఏడవ బ్లాక్‌లో రెండు పియర్లు 2023నవంబరులో కుంగి ఐబీమ్, హెచ్‌బీమ్ మధ్య పెరిగిన అంతరం డిజైన్‌లోపాలు వెరశి బ్యారేజి కుంగుబాటుకు కారణమైందని కమిటీ తన పరిశీలనలోని అంశాలను వివరిస్తూ నివేదిక తయారు చేసినట్లు తెలిసింది. క్వాలిటీ కంట్రోల్, పోయాయి. కాంట్రాక్టు సంస్థ కాపర్‌డ్యామ్ అవశేషాలు తొలగించపోవడంతో ఒత్తిడికి పునాదుల్లో ఇసుక కొట్టుకొనిపోవడం, సీకెంట్‌ఫైల్‌లో అంతరాలు ఏర్పడం బ్యారేజి శిథిలమై టన్నుల బరువుతో ఉన్న సిసిబ్లాక్స్ కూడా నది గర్భంలో చాలాదూరం కొట్టుకొని చెల్లాచెదురుగా పడిపోయాయి. అన్నారం,సుందిళ్ళ బ్యారేజిలు లో కూడా ఊట,బుంగలు పడటం వంటి సమస్యలు నెలకొనడంతో కేంద్రజలసంఘం మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో జాతీయ ఆనకట్టలభద్రత ప్రాధికార సంస్థ గత సంవత్సరం మే నెలలో కమిటిని వేసింది. మేడిగడ్డ వైఫల్యం కారణంగా తెలంగాణ ప్రాజెక్టుల సాంకేతిక అనుమతి ఇవ్వడానికి వెనుకాడే పరిస్థితి నెలకొంది. సీతారామ ఎత్తిపోతల పథకానికి కేంద్రజలసంఘం



సాంకేతిక సలహా కమిటి మరోసారి డిజైన్లను చూడాలని అభ్యంతరం తెలిపింది. కేంద్ర జలసంగం సాంకేతిక సలహా కమిటి సమావేశంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యదర్శి దేవశ్రీముఖర్జీ ఒక దశలో చంద్రశేఖర్ అయ్యర్ నివేదిక ప్రస్తావిస్తూ మేడిగడ్డ వలే సీతమ్మ సాగర్‌లో డిజైన్ సమస్యలు ఉన్నాయో లేదో తెలుసుకొనేందుకు సిడివోతోపాటు ఎన్‌డిఎస్‌ఏ నిపుణులు పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిసింది.

# 'నిదురించు జహాపన' ప్రి రిలీజ్

ప్రేమించుకుందాం రా, సూర్యవంశం, మనసంతా నువ్వే లాంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో ప్రేక్షకులని అలరించిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్ ఆనంద్ వర్ధన్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ వర్ధన్ హీరోగా ప్రసన్న కుమార్ దేవరపల్లి దర్శకత్వంలో ఏఆర్ ఎంటర్ టైన్మెంట్స్, శ్రీజ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సామ్, వంశీ కృష్ణ వర్మ నిర్మిస్తున్న యూనిక్ ఎంటర్ టైనర్ 'నిదురించు జహాపన'. నవమి గయాక్, రోష్ని సాహోతా హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 14న ఈ మూవీ గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.



ప్రెస్ మీట్‌లో హీరో ఆనంద్ వర్ధన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈసినిమా మాకు చాలా స్పెషల్. ఈ సినిమాలో ఎంత గొప్ప కథ వుందో చేయడానికి కూడా అంత గొప్ప కథ వుంది. ప్రాణం పెట్టి ఈ సినిమా చేశాం. ఇది చాలా ఇంట్రస్టింగ్ జర్నీ. తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వాలని కొత్త కథ చెప్పాలనే లక్ష్యంతో చేసిన సినిమా. ఒక అద్భుతమైన కాన్సెప్ట్ మీరు చూస్తారని మనస్పూర్తిగా నమ్ముతున్నాను. నేను ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో పెరిగాను. రెండు వందలమంది కలసి సినిమా చూడటం ఒక ఎమోషన్ నాకు. సినిమా అనేది అలాంటి ఎక్స్ పీరియన్స్. చిన్న సినిమాలకు ఆడియన్స్ రావడం తగ్గించారు. మీరు ఆదరిస్తేనే మేము అడుగు ముందరకి వేస్తాం. దయచేసిన అందరూ థియేటర్స్ కి వచ్చి సినిమా చూడాలని కోరుతున్నాం. ఫిబ్రవరి 14న మా సినిమా రిలీజ్ కావడం మా టీం విజయం. వారి ప్రేమని మర్చిపోలేను. ఈ ప్రయాణంలో గొప్ప సపోర్ట్ ఇచ్చారు. అందరికీ థాంక్ యూ అన్నారు. డైరెక్టర్ ప్రసన్న కుమార్ దేవరపల్లి మాట్లాడుతూ, ముందుగా నా నిర్మాతలకు ధన్యవాదాలు. ఈ సినిమా మొత్తం నిద్ర చుట్టూ ఉంటుంది. ఫిబ్రవరి 14న థియేటర్స్ లో వస్తుంది. అందరూ థియేటర్స్ లో ఎంజాయ్ చేయండి. ఈ సినిమా కోసం అందరం కష్టపడి పని చేశాం, అది మీకు బిగ్ స్క్రీన్ మీద కనిపిస్తుంది. కంటెంట్ నచ్చితే తప్పకుండా సపోర్ట్ చేయండి అన్నారు.

# 'బాపు' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీ డ్రామా బాపు. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఫెబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. హీరో రానా దగ్గుబాటి, తిరువీర్ ఈఈవెంట్ కు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రానా దగ్గుబాటి మాట్లాడుతూ, రెగ్యులర్‌కి భిన్నంగా వుండే ఇలాంటి జోనర్స్ రావడం చాలా అరుదు. ఒక కల్చర్‌ని చూపించే జానర్స్ రావడం ఆడియన్‌గా చాలా ఎక్సయిటెడ్‌గా వున్నాను. టీం అందరికీ అల్ ది వెరీ బెస్ట్ అన్నారు. హీరో తిరువీర్ మాట్లాడుతూ, బాపు టైటిల్ పెట్టగానే నచ్చేసింది. ఇందులో ప్రమోషనల్ కంటెంట్ నా బాల్యానికి తీసుకెళ్ళింది. ట్రైలర్‌లో మట్టివాసన కనిపించింది. బ్రహ్మాజీని ఇలాంటి పాత్రల్లో చూస్తే కడుపునిండిపోయింది. దయ చాలా మంచి సినిమా తీశారు. అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. మధుర శ్రీధర్ మాట్లాడుతూ, బాపు చాలా అందమైన సినిమా. సినిమా రెండుసార్లు చూశాను. చాలా నచ్చింది. ఈ సినిమాకి జెన్యూన్‌గా హెల్ప్ చేయాలని అనిపించింది. మన కుటుంబంలో పాత్రలు ఇందులో కనిపిస్తాయి. డైరెక్టర్ దయ మనుషుల ముసుగు తొలగించి ఓ కథ చెప్పాడు. టీం అందరికీ కంగ్రాట్స్. అందరం చూసి ఈ సినిమాని సపోర్ట్ చేద్దాం అన్నారు. యాక్టర్ బ్రహ్మాజీ మాట్లాడుతూ, రానా లాంటి డౌన్ టు ఎర్త్ హీరోని నేను ఎప్పుడూ చూడలేదు. చిన్న సినిమాలని ప్రోత్స హించడంలో ముందు ఉంటాడు. తను ఓ సామ్రాజ్యానికి అధినేత అయినప్పటికీ మేము సడన్‌గా ఆయన డోర్ ఓపెన్ చేసి పిలవగానే మాఈవెంట్‌కి వచ్చారు. తనని దేవుడు చల్లగా చూడాలి.



బాపు మంచి కంటెంట్ వున్న సినిమా అన్నారు. డైరెక్టర్ దయ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం, మా నిర్మాతలు, నటీనటులందరికీ ధన్యవాదాలు. ట్రైలర్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ఆర్ఆర్ ధ్రువన్ మాట్లాడుతూ, ఇంత మంచి సోల్ ఫుల్ సినిమాకి మ్యూజిక్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఇది నాకెరీర్‌లో చాలాస్పెషల్ సినిమా.సినిమా అద్భుతంగావచ్చింది.



# ప్రభాస్ హనులో బాలీవుడ్ లెజెండ్ అనుపమ్ ఖేర్

మ్యాసీవ్ బ్లాక్‌బస్టర్స్ సలార్, కల్కి 2898 తర్వాత రెబెల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడితో ఓ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ కోసం కొలాబరేట్ అయ్యారు. ప్రముఖ పాన్‌ఇండియా స్టూడియో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం లార్జర్ దెన్ లైఫ్ ఎలిమెంట్స్ తో విజువల్ వండర్‌గా ఉండబోతోంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఈ చిత్రంలో బాలీవుడ్ లెజెండ్ అనుపమ్ ఖేర్ చాలా ముఖ్యమైన పాత్ర కోసం ఎంపికయ్యారు. ఈ వార్తను ఆయన స్వయంగా షేర్ చేశారు. గొప్ప పాత్రలు చేయడంలో పేరుపొందిన అనుపమ్, ఈ సినిమా స్క్రిప్ట్‌ను "అద్భుతం" అని అన్నారు. ప్రభాస్‌తో స్క్రీన్ స్పేస్‌ను పంచుకోవడానికి ఉత్సాహంగావున్నారు. దర్శకుడు హనురాఘవపూడి ప్రతిభను కూడా ఆయన ప్రశంసించారు. ఈ చిత్రం ప్రభాస్, హను రాఘవపూడి, మైత్రీ మూవీ మేకర్స్‌ల ఫస్ట్ కొలాబరేషన్.

# 'విడి12' చిత్రానికి 'కింగ్‌డమ్' టైటిల్

యువ సంచలనం విజయ దేవరకొండ కథానాయకుడిగా ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రంపై సినీప్రియులతో పాటు, సాధారణ ప్రేక్షకులలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. విడి12 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి కింగ్‌డమ్ అనే శక్తివంతమైన టైటిల్‌ను ఖరారు చేసినట్లు తాజాగా నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. టైటిల్‌తో పాటు టీజర్‌ను కూడా ఆవిష్కరించారు నిర్మాతలు. కింగ్‌డమ్ టీజర్ అద్భుతంగా ఉంది. అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలు, కట్టిపడేసే భావోద్వేగాలతో థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే యాక్షన్ డ్రామాగా కింగ్‌డమ్ రూపొందుతోందని టీజర్‌తో స్పష్టం చేశారు. ఈ ఇంటెన్స్ టీజర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. కింగ్‌డమ్ టీజర్ తెలుగు వెర్షన్‌కి జూనియర్ ఎన్టీఆర్, తమిళ వెర్షన్‌కి సూర్య, హిందీ వెర్షన్‌కి రణబీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందించారు. ఈ ముగ్గురు స్టార్లు తమ గొంతుతో రోమాలు నిక్కబొడుచుకునేలా చేసి, టీజర్‌ను మరో స్థాయికి తీసుకువెళ్లారు. కింగ్‌డమ్ చిత్రానికి విజయ్ దేవరకొండ ప్రాణం పెట్టి పనిచేస్తున్నారు. సినిమాని వేరే స్థాయికి తీసుకొని వెళ్ళడానికి తన వైపు నుంచి నూటికి నూరు శాతం కృషి చేస్తున్నారు. విజయ్ సినిమాకి సంబంధించిన ఏదైనా అప్డేట్ వస్తే, దేశవ్యాప్తంగా సినీ ప్రియుల దృష్టి ఉండటం సహజం. కింగ్‌డమ్ టీజర్ విడుదల తేదీ ప్రకటన వచ్చిన దగ్గర నుంచి, ఈ టీజర్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని దేశవ్యాప్తంగా అందరూ ఎదురుచూశారు. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా టీజర్ కట్టిపడేసింది. విజయ్ తన స్టార్‌డమ్‌కి తగిన సరైన కథ వస్తే.. ఏం చేయగలరో కేవలం టీజర్ తోనే రుజువు చేశారు. జెర్సీ వంటి కల్ట్ క్లాసిక్ తర్వాత గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న చిత్రమిది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండను పూర్తిగా సరికొత్త అవతార్‌లో చూపిస్తున్నారు. కింగ్ డమ్ టీజర్ విజయ్ అభిమానులను సంతృప్తి పరచడమే కాకుండా, సాధారణ ప్రేక్షకులలోనూ సినిమా చూడాలనే ఆసక్తిని మరింత పెంచింది. సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ తనదైన నేపథ్య సంగీతంతో మరోసారి కట్టిపడేశారు. టీజర్‌లో విజయ్ పాత్రను దర్శకుడు చూపించిన తీరు, దానిని తన సంగీతంతో అనిరుధ్ మరో స్థాయికి తీసుకువెళ్లిన తీరు అద్భుతం. ఛాయాగ్రాహకులు జోమోన్ టి. జాన్, గిరీష్ గంగాధరన్ తమ కెమెరా పనితనంతో చిత్రానికి మరింత అందం తీసుకు రాబోతున్నారు. ఈ సినిమాకి ఎడిటర్‌గా నవీన్ నూలి, కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా వ్యవహరిస్తున్నారు. వరుస ఘన విజయాలను సొంతం చేసుకుంటున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.



రాశి సింగ్
నయా లుక్



# 'రాక్షస' టైటిల్ సాంగ్ విడుదల

కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం రాక్షస. ఈ చిత్రం ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ అదేరోజు విడుదలవుతోంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ రాక్షస తెలుగు రైట్స్ ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై రెండు తెలుగురాష్ట్రాల్లో భారీ విడుద లకు సన్నాహాలు చేస్తున్నారు. కాంతారా, విరూపాక్ష లాంటి థ్రిల్లర్స్ కు సూపర్ హిట్ సంగీతం అందించిన అజనీష్ లోక్ నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత మైన రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. తాజాగా గురువారం ఈ మూవీ టైటిల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. సినిమా కాన్సెప్ట్ ను తెలియజేసేలా సాగిన ఈ పాట అందర్నీ ఆకట్టుకుంటుంది. అజనీష్ లోక్ నాథ్ కంపోజ్ చేసిన ఈ పాటలో సౌండ్ ట్రాక్స్, బ్యాగ్రౌండ్ స్కోర్ హైలైట్‌గా నిలుస్తున్నా యి. "మాయలో మాయకి చిక్కినాక.. దారిలో కానరాక చొచ్చుకెళ్లాక.. రూపమే అదృశ్యం అయ్యాక.. నా నీడే వెచ్చగా తగిలాక.. వెళ్లే దారిలో..తిరిగే సుడిగుండంలా మొత్తం అంతా మాయే.. కలయో నిజమో అస లేమీ తెలియదే.. భయంతో గట్టిగా పిలిచే నువ్వెవరే..రా రా రాక్షస" అంటూ సాగిన పాటకు ప్రేమ్ బి ఎస్ అర్థవంతమైన లిరిక్స్ ను అందించగా, సాయి



# 'లైలా' ఫర్‌ఫెక్ట్ ఎంటర్‌టైనర్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ లైలా ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రామ్ నారాయణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**లైలా ఐడియా ఎప్పుడు వచ్చింది? ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది?** బట్టల రామస్వామి బయోపిక్ సినిమా చేశాను. అది 2021లో రిలీజై మంచి హిట్ అయ్యింది. ఈ సినిమా తర్వాత ఓ యూనిక్ కథ చేయాలనుకున్నాను. హీరో లేడి గెటప్ వేయడం యూనిక్ కాన్సెప్ట్. ఈ మధ్య అలాంటి కథలు రాలేదు. క్యారెక్టరైజేషన్ కుదిరితే అద్భుతంగా వస్తుంది. బ్యూటీపార్లర్‌లో పని చేసే మేల్ క్యారెక్టర్‌ని పెడితే లాజికల్‌గా జస్టిఫికేషన్ వస్తుందనే ఆలోచన కథ రాయడం మొదలుపెట్టాను. ఓల్డ్ సిటీ బ్యాక్ డ్రాప్ నాకు చాలాఇష్టం. ఆ బ్యాక్ డ్రాప్‌లో సినిమా బాగా కుదిరింది. ఇది ఫర్‌ఫెక్ట్ ఎంటర్‌టైనర్. హీరోని వెదకడం చాలా ఛాలెంజ్‌గా అనిపించింది. ఈ క్యారెక్టర్ చేయడానికి చాలా గట్స్ కావాలి. లాస్ట్ హోప్‌గా విశ్వక్ ఒకే చేశారు. విశ్వక్ ఒప్పుకోవడం సాహు గ్రేట్ నెస్. విశ్వక్‌కి మాస్ ఇమేజ్ వుంది. కథ చెప్పినపుడు తను ఎలా తీసుకుంటారో అనే భయం వుండేది. విశ్వక్‌కి ఇలాంటి లేడీ గెటప్ చేయాలని కోరిక వుండేది. ఇంతకు ముందు రెండు కథలు విన్నారట. ఈ కథ ఆయనకి బాగా కనెక్ట్ అయ్యింది. విశ్వక్ రావడంతో ప్రాజెక్ట్ నెక్స్ట్ లెవల్‌కి వెళ్ళింది.




**ట్రైలర్ చూస్తే బోల్డ్ నెస్ ఎక్కువైయిందని అనిపిస్తోంది?** ఇందులో వల్గారిటీ వుండదు. నాటీనెస్ వుంటుంది. విజువల్‌గా సినిమా చాలాక్లీన్‌గా వుంటుంది. క్లాస్ మాస్ ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ ఎంజాయ్‌చేసేలా వుంటుంది. **విశ్వక్‌కి లేడి గెటప్ కోసం ఎలాంటి వర్క్ చేశారు?** లేడి గెటప్ అంటే మాకూ భయమే. అయితే రెమో సినిమాకి ప్రోస్తటిక్ చేసిన నిక్కీని సంప్రదించాం. విశ్వక్ లేడి గెటప్‌లో అదిరిపోతారని నిక్కీ చెప్పడంతో మాకు ఇంకా నమ్మకం వచ్చింది. మేము ముందు ఎఐలో క్రియేట్ చేసి చూసుకున్నాం. తర్వాత లుక్‌టెస్ట్ చేశాం. ఫస్ట్‌లుక్ రిలీజ్ చేసినప్పుడు అవి విశ్వక్ కళ్ళు కాదని చాలా మంది అనుకున్నారు. నిజానికి అవి ఆయన కళ్ళే. నా దగ్గర ఒరిజినల్ ఫొటోస్ కూడా వున్నాయి. **ఇందులో మదర్ ఎమోషన్ వుందని విన్నాం?** అవును. సోనూ మోడల్‌కి ఆపార్లర్ అంటే ఎందుకు అంత ఇష్టం అనేది చాలా ఎమోషనల్‌గా వుంటుంది. కామెడీ యాక్షన్ రోమాన్స్ ఎమోషన్ అన్నీ వుంటాయి. విశ్వక్ సినిమా నుంచి ఏం ఆశిస్తామో అందుకు పదిరెట్లు ఎక్కువగా వుంటుంది. **ఇందులో విశ్వక్ రెండు పాటలు రాశారు కదా?** అవును. ఆయన లిరిక్స్ కూడా రాస్తారా అని నాకు తెలీదు. ట్యూన్ పంపిన తర్వాత తను ఓ పాట వినిపించారు.

# 'ఇట్స్ కాంప్లికేటెడ్' మీట్ ది ప్రెస్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ కామెడీ మూవీ కృష్ణ అండ్ హిస్ లీల. 2020లో కరోనా మహమ్మారి సమయంలో నేరుగా విడుదలైన ఈ సినిమా ఇన్సంట్ హిట్ సాధించింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజయ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం లవ్ స్టోరీపై ఒక రిఫ్రెషింగ్ టేక్. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి కీలక పాత్రల్లో నటించారు. రానా దగ్గుబాటి ఈ పాపులర్ చిత్రా న్ని ప్రేమికుల రోజున థియేటర్లలో విడుదల చేయను న్నారు. డిజిటల్‌లో మాత్రమే విడుదలైన ఈ చిత్రం ఫిబ్రవరి 14న కొత్త ట్విస్ట్‌తో థియేటర్లలోకి వస్తుంది. ప్రెస్ మీట్‌లో రానా దగ్గుబాటి మాట్లాడుతూ, నాకు సిద్దు రవికాంత్‌తో మరో సినిమా చేయాలని వుండేది. ఇది రిలీజ్ చేస్తేగానే మరో సినిమా చేయనని అన్నారు (నవ్వుతూ). దీనికి ఫిబ్రవరి14 రైట్‌డేట్. ఇది రీరిలీజ్ కాదు. థియేటర్స్‌లో ఫస్ట్ టైం రిలీజ్ అన్నారు. స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, సినిమాని థియేటర్స్‌లో ఆడియన్స్ చుడాలనేది నా స్ట్రాంగ్ ఫీలింగ్. ఫిబ్రవరి 14 సినిమాకి యాప్ట్ రిలీజ్. థియేటర్స్‌లో ఆడియన్స్ ఎక్సయిట్మెంట్ చూడాలని వుంది అన్నారు. డైరెక్టర్ రవికాంత్ పెరెపు మాట్లాడుతూ, లాక్ డౌన్‌లో ఈ సినిమా థియేటర్స్‌లో చూడటం కుదరలేదు. అందరితో కలసి చూస్తే మజా వస్తుంది. ఆడియన్స్ రియాక్షన్ కోసం వెయిట్ చేస్తున్నాం అన్నారు.

**రానా ఈ టైటిల్ ఐడియా ఎవరిది? టైటిల్ మార్చి రిలీజ్ చేయడం కొత్త ట్రెండ్ అనుకోవచ్చా?** ముందు ఒక టైటిల్ అనుకున్నాం. కానీ ఆ టైటిల్ పెట్టనివ్వలేదు. తర్వాత ఇట్స్ కాంప్లికేటెడ్ డైరెక్టరే పెట్టారు. ఈ సినిమా థియేటర్స్‌లో అందరితో కలసి చూడడం అనేది వెరీ గుడ్ ఫీలింగ్. ఇది రీరిలీజ్ కాదు. థియేటర్స్‌లో ఫస్ట్ టైం రిలీజ్. **రవికాంత్ మార్చిన టైటిల్ గురించి చెప్పండి?** ఇట్స్ కాంప్లికేటెడ్ అని కాలేజ్ డేస్‌లో ఓ షార్ట్ ఫిల్మ్ తీశాను. ఇప్పుడు థియేటర్స్ లో రిలీజ్ కాబోతున్న సినిమా శాటిలైట్ రావాలంటే సెన్సార్ క్లియర్ కావాలి. ఈ సినిమాకి ఇట్స్ కాంప్లికేటెడ్ టైటిల్ యాప్ట్ అవుతుంది. ఆ రకంగా సినిమాకి ఈ టైటిల్ పెట్టడం జరిగింది. ఈ కథ అందరూ రిలేట్ చేసుకునేలా వుంటుంది. **సిద్దు లైలా (విశ్వక్ సేన్)మీకు మంచి ఫ్రెండ్ కదా.. ఆయన సినిమాతో పాటు మీ సినిమా రిలీజ్ చేయడానికి కారణం?** మా సినిమా రీరిలీజ్, అది స్ట్రయిట్ రిలీజ్.. అసలు కంపారీజన్ లేదు. **రానా ఈ లవ్ స్టోరీలో మీకు కనెక్ట్ అయిన పాయింట్?** నాకు కొన్ని లవ్ స్టోరీస్ మాత్రమే అర్థమోతాయి. అందులో ఈ సినిమా ఒకటి. అందరిలో లైఫ్‌లో కొన్ని జరుగుతాయి. వాటిని చాలా బ్యూటీఫుల్‌గా క్యాప్చర్ చేశారు.




# 'కోబలి' సక్సెస్ సెలబ్రేషన్స్

'నింబస్ ఫిలిమ్స్' 'యు1 ప్రొడక్షన్స్' 'టి.ఎస్.ఆర్ మూవీ మేకర్స్' సంస్థలపై జ్యోతి మెగావత్ రాథోడ్, రాజశేఖర్ రెడ్డి కామిరెడ్డి, తిరుపతి శ్రీనివాసరావు సంయుక్తంగా నిర్మించిన రా అండ్ రస్టిక్ వెబ్ సిరీస్ కోబలి. ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్లో రూపొందిన ఈ సిరీస్లో రవి ప్రకాష్, రాకీ సింగ్ ప్రధాన పాత్రలు పోషించగా, తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి, శ్రీ పవన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. రేవంత్ లేవాక దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 4 నుండి డిస్నీ ప్లస్ హాట్ స్టార్లో 7 భాషల్లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్ కి అన్ని రాష్ట్రాల ప్రేక్షకుల నుండి సూపర్ రెస్పాన్స్ లభించింది. నార్త్ నుండి కూడా దీనికి మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పటికీ నెంబర్ వన్ ప్లేస్లో ట్రెండ్ అవుతోంది కోబలి. దీంతో మేకర్స్ హైదరాబాద్లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేసి మీడియా వారికి, ప్రేక్షకులకి ధన్యవాదాలు తెలుపుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, రవి ప్రకాష్ మాట్లాడుతూ, అందరికీ థాంక్స్ చెప్పి బోర్ కొట్టించదలుచుకోలేదు. కానీ మీడియాకి, హాట్ స్టార్‌కి, ప్రేక్షకులకి మాత్రం థాంక్స్ చెప్పకుండా ఉండలేకపోతున్నాను. నేను ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్ళు అయ్యింది. కొత్తగా ఏదో ఒకటి చేయాలి అనే నమ్మకంతో కోబలి మొదలుపెట్టాను. ఒక కాఫీ షాప్లో ఈ కథ విన్నాను. నాకు నచ్చింది. కానీ ఇది ముందుకు వెళ్తుంది అనే నమ్మకం అప్పుడు నాకు కలగలేదు. ఎందుకంటే అంతా కొత్తవాళ్లే. ఈ కంటెంట్లో అమ్ముడు పోయే మొఖం ఒక్కటి కూడా ఇందులో లేదు. అయినప్పటికీ దీనిపై నమ్మకం పెట్టింది హాట్ స్టార్. ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లింది మీడియా. ఆదరించి పెద్ద విజయాన్ని అందించింది ప్రేక్షకులు. హానెస్ట్‌గా పనిచేస్తే మంచి ఫలితం తప్పకుండా వస్తుందిఅని నిరూపించింది మా కోబలి. మా దర్శకుడు రేవంత్ నమ్మకం కూడా నిజమైంది. నిర్మాతలు జ్యోతి, రాజశేఖర్ రెడ్డి కూడా ఈ కథని ఎంతో నమ్మారు. వారికి కూడా నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అంటూ చెప్పుకొచ్చారు. రాకీ సింగ్ మాట్లాడుతూ, మీడియా మిత్రులందరికీ థాంక్స్. కోబలిని ఇంతలా ఆదరించిన ప్రేక్షకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. నిజంగా రవి ప్రకాష్ చెప్పినట్టు ఇందులో ఉన్న నటీనటులను బట్టి అమ్ముడయ్యే కంటెంట్ కాదిది. అయినప్పటికీ ప్రేక్షకులు ఆదరించారు. కంటెంట్ బాగుంటే మేము ఎప్పుడూ ఆదరించడానికి సిద్ధమని వాళ్ళు నిరూపించారు. చిన్న పాత్ర అయినా చేయడానికి ముందుకు వచ్చిన వెంకట్‌కి థాంక్స్. కానీ సీజన్ 2లో ఆయన పాత్ర ఎక్కువగా ఉంటుంది. అసలైన కథ అక్కడ మొదలవుతుంది. ఇది జస్ట్ ట్రైలరే. నాకు ఇలాంటి హిట్ సిరీస్లో భాగమయ్యే అవకాశం ఇచ్చిన జ్యోతికి, రాజశేఖర్ రెడ్డికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అంటూ చెప్పుకొచ్చారు. నిర్మాత జ్యోతి మాట్లాడుతూ, మీడియా వారందరికీ నమస్కారం. కోబలి కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ నాహృదయపూర్వక ధన్యవాదాలు. నా తోటి నిర్మాతలు రాజశేఖర్ రెడ్డి, తిరుపతి శ్రీనివాస రావుకి, నటీనటులు అందరికీ స్పెషల్ థాంక్స్. దీనిని యాక్సెప్ట్ చేసిన హాట్ స్టార్ వారికి, ఆదరించిన ప్రేక్షకులకి కూడా థాంక్స్ చెప్పుకుంటున్నాను అంటూ చెప్పుకొచ్చారు. సీనియర్ హీరో వెంకట్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం..! హాట్ స్టార్ వారికి పెద్ద థాంక్స్. నిజంగానే ఇందులో అంతా కొత్తవాళ్లే. కానీ హాట్ స్టార్ సంస్థ మమ్మల్ని నమ్మింది. ప్రేక్షకులు కూడా దీన్ని బాగా ఆదరించారు.



# అది నిజంగా ప్రేమేనా ?



ప్రేమ, డేటింగ్.. నేటి యువతలో ఇవి కామనై పోయాయి. అయితే ఇవికీ కొన్ని విషయాల్లో మధుంమైన ఇద్దరికీ అనుభూతుల్నే పంచినట్లు.. ఆ సందర్భం లో మాత్రం చేదు. జ్ఞాపకాలను మిగుల్చుతుంటాయి. ఇందుకు మధ్య ఉండే భిన్నాభిప్రాయాలు, అసూయాద్వేషాలు, అపార్థాలు.. ఇలా ఎన్నో అంశాలు కారణం కావచ్చు. ఫలితంగా అనుకోని గొడవలూ వస్తుంటాయి. వీటివల్ల ఇద్దరూ మానసికంగాను డిస్టర్బ్ అవుతారు. ఒక్కోసారి ప్రేమ పేరుతో చోటు చేసుకునే ఉన్మాదం వల్ల ప్రాణాలకూ ముప్పు ఏర్పడుతున్న ఘటనలు ఇటీవలి కాలంలో ఎన్నో చూస్తున్నాం. మరి, అలా జరగకుండా ఉండాలంటే.. ప్రేమ, డేటింగ్‌లో ఉన్నప్పుడు కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలని అంటున్నారు. నిపుణులు. అప్పుడే ఆ బంధం నిలబడుతుంది. శాశ్వతమైన అనుబంధానికి దారి తీస్తుంది.

**ప్రేమా? ఆవరణ !** చాలామంది కొమారం, యుక్త వయసులో ఉన్నప్పుడు ఎదుటి వ్యక్తిపై కనిపించే ఆకర్షణను ప్రేమగా నిర్వర్తిస్తారు. ప్రేమ మొదలైన తొలినాళ్లలో ఒకరిని విడిచి మరొకరు ఉండలేమన్నట్లుగా తమ మాటలు చేతల్లో చూపిస్తారు. నిజంగా ఎదుటి వ్యక్తిపై ప్రేమ ఉంటే వారు దూరంగా ఉన్నా వారిని మర్చిపోరు కాబట్టి మీ మధ్య ఉన్నది నిజమైన ప్రేమో, కాదో తెలుసుకోవాలంటే.. చాటింగ్ చేసేలా నాతో పాటు ఇద్దరూ దూరంగా ఉండే ప్రయత్నం చేయండి. మీ జత వ్యక్తిపై ఉన్నది. ప్రేమా! ఆకర్షణా? అన్న విషయం అర్థమవుతుంది. దీన్ని బట్టి అడుగు వేయాలా, వద్దాన్నది తెల్చుకోవచ్చు. ఒక ఆలోచనలకు అభిప్రాయాలకు మరొకడు విలువిస్తేనే ఏ బంధమైనా నిలబడుతుంది. కానీ, కొంతమంది తమకు నచ్చించేత భాగస్వామి కూడా చేయాలను కుంటారు. కానీ ఒక్కసారి అవతలి వ్యక్తికి అది నచ్చకపోవచ్చు. మీ రేటింగ్ చేసే భాగస్వామిలో మీరూ ఇలాంటి దక్షణాలు గమనించారా. అయితే ఆలోచించి నిర్ణయం తీసుకోమంటున్నారు నిపుణులు ఒక మీతో స్వస్తి పలికితే మేలంటున్నాడు.



**టైంపాస్ కోసం వద్దు:** చాలామంది టైంపాస్ కోసమో, అవతలి వ్యక్తి నచ్చారనో వారితో మాట కలుపుతుంటారు. ఆ తర్వాత ప్రేమ, డేటింగ్ అంటూ టైంపాస్ చేసి, తర్వాత బ్రేకప్ చెబుతుంటారు. దీనివల్ల ఇద్దరూ ఇబ్బంది పడాల్సి వస్తుంది. కాబట్టి బదులుగా దీనికి అసలు మీ లక్ష్యాలేంటి? భాగస్వామిలో మీరు ఎలాంటి లక్షణాలను కోరుకుంటున్నారు? వంటివన్నీ చెక్ చేసుకొని ముందుకెళ్లమంటున్నారు. నిపుణులు. ఈ విధంగా పరిచయం కాగానే అలా మీ వ్యక్తిగత విషయాలు అవతలి వారితో పంచుకోవడం కూడా కరక్ట్ కాదని గుర్తుంచుకోండి

# ప్రేమ ఎంత మధురం !




ప్రేమలోని మాధుర్యం ప్రేమించే మనసులకే తెలుస్తుంది. అంటూ ప్రపంచ వ్యాప్తంగా ప్రేమికులు ఎంతో ఆనందంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ ప్రేమకుల దినోత్సవం. ఇది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన జరుపుకుంటారు.

రోమ్ నివాసి వాలెంటైన్ జ్ఞాపక చిహ్నంగా జరుపుకునే ప్రేమకుల దినోత్సవం వెనుక ఎంతో ఉత్కంఠ భరిత కథ ఒకటి దాగివుందని ప్రపంచ ప్రేమికులందరూ విశ్వసిస్తారు. క్రీసు పూర్వం 270లో రోమ్‌ని పరిపాలించే క్లాడియస్ కూతురు వాలెంటైన్ అనే వ్యక్తి పట్ల ఆకర్షితురాలవుతుంది. వాలెంటైన్ చెప్పే ప్రేమ ఉపన్యాసనాలు యువతలో ఎంతో పేరు. ప్రఖ్యాతుల పట్ల ఈర్ష్యద్వేషాలతో క్లాడియస్ యువతను చెడుదోవ పట్టిస్తున్నాడని నేరం మోపి వాలెంటైన్‌ను ఫిబ్రవరి 14న ఉరితీయడం జరిగింది. ఈ ఘటన రోమ్ చరిత్రలో ఒక అధ్యాయంగా లిఖించబడింది. ఈ సంఘటన జరిగిన 20 సంవత్సరాల తర్వాత అప్పటి పోప్ 'గెలాసియన్నో' వాలంటైన్ మరణించిన రోజుగా ప్రకటించటం జరిగింది.

ప్రేమామృతం ఈ సృష్టిలో అణువు అణువూ పరవశింపజేసేది ప్రేమ. ఆ రెండక్షరాలలోనే సృష్టి రహస్యం ఇమిడి ఉంది. ప్రేమ అనే ప్రవాహంలో పడి కొట్టుకుపోతూ తీరం చేరలేని అభాగ్యులు కొందరయితే, ప్రేమ బంధంతో జీవితాలను ముడి వేసుకోని జీవితము విలువలను అనుభవిస్తూ ప్రేమ చరిత్ర పుటల్లో చిరంజీవులుగా నిలిచి పోయేవారు మరి కొందరు. ప్రేమ అనేది ఉన్మాదంతో పలికే ప్రేలాపన కాదు. ప్రేమ అనే రెండక్షరాలకున్న శక్తిని అంచనా వేయలేం. స్వచ్ఛమైన ప్రేమ లేనిచోట మానవత్తం ఉండదు. ప్రేమ సహజంగా ప్రకృతి పులకించేలా పుట్టాలి. ప్రేమతత్వాన్ని, ప్రేమలోని గొప్పతనాన్ని తెలుసుకోగలిగినవారే నిజమైన ప్రేమికులవుతారు. ఒకరిపట్ల ఒకరికున్న ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను తీయని మాటల్లో వ్యక్త పరచినప్పుడు కలిగే ఆనందం వర్ణణాతీతం. ఒకరిపట్ల ఒకరికి పూర్తి విశ్వాసం ఉంటే ఆ ప్రేమ కలకాలం నిలుస్తుంది. జీవితంలో ప్రేమ ఒక మరుపురాని మధుర ఘట్టం. ఆస్వాదిస్తున్న కొద్దీ ఆహ్లాదాన్ని అందించే అమృతబాండం. నిజమైన ప్రేమ ఇస్తుందేకానీ, ఏమీ కోరదు. బాధలను సహిస్తుందేకానీ బాధ పెట్టదు. ప్రేమంటే ఒకరిమీద ఒకరికి ఉండే అపారమైన గౌరవం, నమ్మకం. ఒకరినొకరు మనస్ఫూర్తిగా అభినందించుకోగలగాలి.



ప్రేమంటే, అనుబంధం పూసిన పుష్పయాగం, అనురాగం ఎగిసిన సుగంధ పరిమళం, సర్వమానవాళి శ్రేయస్సు కోరే శోభాయమానం! గుండెల్లో నాదమై, కళ్లల్లో వెలుగు దీపమై, అనువణువునా ప్రాణమై, నిరంతరం ప్రకాశించే ప్రణయ నాదం! తొలిచూపుల్లో ప్రేమ పుట్టడం, అది అంచెలంచెలుగా ఎదుగుతూ చివరిదాకా నిలిచి పోయేది స్వచ్ఛమైన ప్రేమ. ప్రేమకు పద్ధతులు, హద్దులు విలువలతోపాటు బాధ్యతలు ఉండాలి., తన మనసు మెచ్చిన వారికి అందమైన కానుకలు, గ్రీటింగ్ కార్డులు అందిస్తూ ఆనందంతో మనసులో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపే ప్రేమ గురించి యువతీ యువకులు ఎన్నెన్నో కలలు కంటారు. కోరుకున్న వారితో ఎన్నో ఆనందానుభూతులు అనుభవించాలని ఉవ్విళ్ళురుతారు. ప్రేమ రెండు మనసులనుకలిపే ఒక మధురమైన అనుభూతి. అది జున్నులా మెత్తగా హృదయాన్ని హత్తుకునే ఆత్మీయభావం. ప్రేమ అంటే రెండు మనసులు నిజాయితీగా, నమ్మకంతో ఒకటవడం, ఆ నమ్మకాన్ని జీవిత కాలం నిలబెట్టుకోవడం. ఒకరు సాధించిన విజయాలను మరొకరు తనవిగా స్వీకరించగలిగితే, ప్రేమతో కూడిన అభిమానం ఏర్పడుతుంది. ప్రేమకులిద్దరూ ఒకరి తప్పుల్ని మరొకరు ఎత్తి చూపితే నరకాన్ని సృష్టించుకుంటారు. పరస్పరం క్షమించుకుంటే స్వర్గానికి నిచ్చెన వేసుకుంటారు.



బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా గాలిలో తెలిపోతుంటారు. ప్రేమ చిహ్నమయిన గులాబీలను అందిస్తూ అనిర్వచనీయమైన అనుభూతిని పొందుతారు. కళ్ళల్లో మెరుపు, ముఖంలో తేజస్సు, పెదవులపై చిరునవ్వు ఏకాకాలంలో కలిగించే ప్రేమ నిత్యం పరిమళిస్తూ ఉంటుంది. రెండు మనసులు కలిస్తే ప్రేమ పుష్పం వికసిస్తుంది. పరిమళాలు వెదజల్లుతుంది. ప్రేమంటే, ప్రేమించే మనిషిని చూడగానే మనస్సులో స్పందన కలగాలి. జాలి, సానుభూతి, గౌరవం ఇలాంటి భావాలు కాదు. ప్రేమంటే గుండెల్లో కదలిక మనస్సులో అలజడి తీయని పులకింత. వీటి కలయిక ప్రేమ. ప్రేమకుల రోజు కేవలం యువతీ యువకులకే పరిమితం కాదు. స్వచ్ఛమైన ప్రేమను పంచే అన్ని వయసులవారిలోనూ ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రేమ కలగవచ్చు. ఈ విధంగా ప్రకృతిలోని జీవులన్నీ ప్రేమకు అర్హులే! ప్రేమ 'వన్ సైడ్ లవ్' కాకుండా ఇరువైపులా ఉంటే, అది పవిత్రంగా ఉంటుంది. అలా కాకుండా ఒకవైపే ప్రేమ వుంటే, కోరి సమస్యలను తెచ్చుకున్నట్టు అవుతుంది. ఇరువైపులా పవిత్రమైన ప్రేమ ఉన్నవారే నిజమైన ప్రేమకులు, ప్రేమకు పద్ధతులు, హద్దులు, విలువలతో పాటు బాధ్యత లుండాలి. స్వచ్ఛమైన ప్రేమ లేనిచోట మానవత్వం ఉండదు. ఒకరిపట్ల ఒకరికి పూర్తి విశ్వాసం ఉంటే ఆ ప్రేమ కలకాలం నిలుస్తుంది.

- నాయల నాగేంద్ర

# వంటసోడా వాడేద్దామిలా !




వంటగదిలో, ఇంటి పనుల్లో, మన శ్రమను తగ్గించే **పదార్థాల్లో వంట సోడా కీలకమని చెబితే కాదంటామా? అసలు దీన్ని ఎన్ని రకాలుగా ఉపయోగించొచ్చో తెలుసా?**

- రొట్టెలు, అప్పడాలు, కేకులు, బిస్కెట్లు,... వీటి తయారీలో బేకింగ్ సోడా వాడటం వల్ల అవి కాస్త పులిసి పొంగుతాయి. త్వరగానూ ఊడుకుతాయి.
- చెత్త బుట్ట, ఫ్రిజ్, బాత్రూమ్... ఇలా ఎక్కడి నుంచి అయినా దుర్వాసన వస్తుంటే.. అక్కడ కాస్త బేకింగ్ సోడా చల్లడమో, ఓ కప్పులో వేసి ఉంచడమో చేయండి. వాసన ఇట్టే పోతుంది.
- గిన్నెలు తోముతుండగా ఒక్కసారి సింకు గొట్టంలో వ్యర్థాలు పేరుకుని నీళ్లు ఆగిపోతాయి. ఇలాంటప్పుడు వేడి వేడి నీళ్లల్లో కప్పు బేకింగ్ సోడా వేసి అందులో పోయింది. సులువుగా పోతాయి.
- వంటగట్టు, పొయ్యి, దాని వెనక గోడ, అవెన్... వంటి వాటిని రోజూ శుభ్రపరిచినా సరే జిడ్డు పట్టిస్తాయి. ఇలాంటప్పుడు రెండు కప్పుల టికింగ్ సోడా తీసు కుని కాస్త నిమ్మరసం కలిపి, రాసి ఆరనివ్వండి. ఆపై సీచుతో గుడ్డె య్యండి ఇట్టే తొలగిపోయి తళతళలాడతాయి.
- మట్టిలో తేను ఎక్కువ మొక్కలపై ఫంగల్ వ్యాధులు దాడి చేస్తున్నాయా? ఇలాంటప్పుడు కప్పు బేకింగ్ సోడాను అక్కడ చల్లి వదిలేయండి. సమస్య దూరమవుతుంది.
- దుస్తులపై మరకలా? ఏం పరవాలేదు. అక్కడ కాస్త వంట సోడాను చల్లి వదిలేయండి. ఆపై చెమ్మ చెక్కతో రుద్ది శుభ్రం చేస్తే సరి ఇట్టే పదిలిపోతాయి. హాడి త్వరగా పోవాలంటే టీ స్పూన్ వంట సోదాను అరచేతిలో వేసి రెండు నిమిషాలు యుద్దుడి రెండు రోజులు చేస్తే క్రమంగా ఫలితం దక్కుతుంది.


# నులివెచ్చని బహుమతి

**ప్రేమికులూ, దంపతులూ తమ ప్రేమనీ ఆప్యాయతనీ తెలపడానికి ఇచ్చిపుచ్చుకునే నులివెచ్చని బహుమతి.** ఇంతకీ టెడ్డీని ఎందుకిస్తారో మీకు తెలుసా.. మనసైనవాళ్లు దూరంగా ఉన్నప్పుడు సుత్తిమెత్తని టెడ్డీని హత్తుకోగానే దగ్గరగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. అందుకే ప్రేమ వ్యక్తీకరణకు టెడ్డీ అందమైన కానుక. అయితే గులాబీల్లానే టెడ్డీ రంగులకీ బోలెడు అర్థాలు. ఎరుపు ప్రేమ గాఢతనీ, గులాబీ అంగీకారాన్నీ తెలియజేస్తే, నారింజ రంగు టెడ్డీ ఆనందాన్నీ త్వరలో ప్రపోజ్ చేయనున్నారనీ సూచిస్తుందట. ఆకుపచ్చ టెడ్డీ ఇస్తే మాత్రం మీ కోసం ఎంతకాలమైనా వేచి ఉంటానని అర్థం. నీలి రంగు టెడ్డీ ఇచ్చారంటే మిమ్మల్ని పిచ్చిపిచ్చిగా ప్రేమించేస్తున్నారనీ మీరు దొరకడమే అదృష్టంగా భావిస్తున్నారనీ అర్థం చేసుకోవాలి. వైట్ టెడ్డీ ఇస్తే మాత్రం వేరొకరితో కమిట్ అయినట్టే. ఇక, బ్రౌన్ కలర్.. మీరు అవతలి వాళ్ల మనసును బాధపెట్టారనే దానికి సంకేతం కాబట్టి మీరు అందుకునే లేదా ఇచ్చే టెడ్డీ రంగుల్లోని అంతర్థాన్నీ తెలుసుకుని మరీ ఇవ్వండి.



# ప్రేమతో ఆప్యాయంగా..

బాగా ఇష్టం, ప్రేమ కలిగినప్పుడు ఖిమ్స్' అంటూ ఓ ముద్దిచ్చాం. అసలు ముద్దు అంటే ఏంటి?. రెండు పెదాలను సున్నితంగా స్పృశించడం మాత్రమే కాదు. మాటలకు మించిన భావోద్వేగాలను నేతల ద్వారా చూపడం అవతలి వ్యక్తి పట్ల ఉన్న ప్రేమ, నమ్మకం, అప్యాయతలను ప్రదర్శించడం. అందుకే ముద్దులూ బోలెడు రకాలు, ప్రతిదాని వెనకా ఓ సందేశమూ ఉంటుంది. బుగ్గ మీద ఇస్తే అప్యాయతను చూపిస్తున్నట్లు. అదే నుదుటిమీద ఇస్తే నీకు నేనున్నా అన్న ఆరోసానిస్తున్నట్లు చేతిమీద పెడితే జీవితాంతం నీ చేయి పట్టుకుంటాననో వదలననో అర్థమట. ఆరాధనాభావనకూ గౌరవానికి సూచిక కూడా.



పెదాల మీద ఇచ్చే ముద్దు లోతైన ప్రేమకి సంకేతం కళ్లమీద కనుమూల నో పెట్టే ముద్దు కేరింగ్, భద్రతలకి చిహ్నాలు. ఎంత చిన్న చర్య. ఎన్నెన్ని సందేశాలను మోసుకొస్తోందో! ఎన్నెన్ని భావోద్వే గాలను ఎదుటివారికి వేరవేస్తుందో అందుకే వాలెంటైన్ డే దీనికి ఓ ప్రత్యేక రోజును కేటాయించారు. అవతలి వ్యక్తిపై ఉన్న ప్రేమనే కాదు. ఇద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని సూచిస్తుంది. తలివాళ్ల మూడ్ మార్చేయగలదు. అందుకే... మీ బంధంలో దీనికి తప్పక మాటవ్వమంటారు అనగురూలు అంతులేని ప్రేమ, ఓ చిన్న సారీ నా తోడు నీకెల్లప్పుడూ. ఉంటుందన్న భరోసా. దేనికి మాటలు సరిపోవనిపించినా ఆశ్రయించిందో ముద్దుని. దీనికి వయసుతోనూ సంబంధం లేదండోయ్ ఇంతకే ఈరోజు ఏ ముద్దు ఇవ్వాలనుకుంటున్నారా?

# ఈ చిట్కాలతో అందంగా..



ఒక్కోసారి శరీరంలోని కొన్ని వ్యవస్థలు గాడి తప్పితే ఆ ప్రభావం చర్మంపై కూడా ఉంటుంది. ప్రత్యేకించి రక్త ప్రసరణ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోతే పలు రకాల చర్మ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని నిపుణులు. ఈ వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉంటే శరీరంలోని హాని కారక పదార్థాలు, విషతుల్యాలు తొలగిపోతాయి. ఫలితంగా చర్మం లోపలి నుంచే నిగారింపును సంతరించుకుంటు న్నట్లు వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**వ్యాయామం చేయండి....** వ్యాయామాలు, వర్కవుట్లను జీవనశైలిలో భాగం చేసుకుంటే శరీర ఆరోగ్యంతో పాటు చర్మ సౌందర్యాన్ని సంరక్షించు కోవచ్చు వ్యాయామాలు చేయడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ బాగుంటుంది. రన్నింగ్, యోగా, హై ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ వ్యాయామాలను వారంలో 5 రోజుల చొప్పున కనీసం 30 నిమిషాల పాటు చేస్తే రక్త ప్రసరణ వ్యవస్థ లాంటి పనితీరు మెరుగవుతుంది.



**హెల్దీ ఫుడ్స్..** చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉన్న పదార్థాలను ఆహారంగా తీసుకోకపోవడం ఎంతో ఉత్తమం. వీటి స్థానంలో పచ్చని కూరగాయలు, వివిధ రకాల పండ్లను డైట్‌లో భాగం చేసుకుంటే బాగుంటుంది. ఇందులో సమృద్ధిగా ఉండే ఫైబర్ రక్త ప్రసరణ పనితీరును మెరుగు పర్చడంతో పాటు శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

**ఫ్లూయిడ్స్ ఎక్కువగా..** ఎలాంటి రసాయన ఉత్పత్తులు వాడకుండా సహజమైన అభ్యాసంలో అందంగా మెరిసిపోవాలంటే మంచినీటికి మించిన సాధనం మరొకటి లేదు. చర్మ సౌందర్య నిపుణులు కూడా ఎక్కువగా ఇదే మాట చెబుతారు. నీటి శాతం తగ్గడం వల్ల విషతుల్యాలు, హానికారక పదార్థాలు పెరుగుతాయి. ఈ ప్రభావం కచ్చితంగా చర్మంపై పడుతుంది. కాబట్టి శరీరంలో తగినంత నీటి స్థాయిలు ఉండేలా జాగ్రత్త పడాలి. ఈ మంచి నీటితో పాటు కొన్ని రకాల ఫ్రూట్ జ్యూస్లను తీసుకున్నా మంచి ఫలితం ఉంటుంది.



**.ఫేషియల్ మసాజ్** కొన్ని రకాల ఫేషియల్ మసాజ్ వల్ల చర్మం సహజంగా మెరుపును సంతరించుకుంటుంది. ఈ మసాజ్ వల్ల ముఖం, చర్మంపై ఉండే వ్యర్థాలు, విషతుల్యాలు తొలగిపోతాయి. అంతేకాదు.. శరీరంలోని అన్ని భాగాలకు సక్రమంగా ఆక్సిజన్ అందుతుంది. ఫలితంగా చర్మం మృదువుగా, తాజాగా మారుతుంది. రోజూ కనీసం 1015 నిమిషాల పాటు ఫేషియల్ మసాజ్ కొద్ది రోజుల్లోనే ఇలా చేసుకుంటుంది. మసాజ్ కోసం జెడ్ రోలర్ వంటి పరికరాలను కూడా వాడవచ్చు.

**ఆ అలవాట్లను దూరం చేసుకోండి!** ధూమపానం, మద్యపానం వంటివాట్లు ఉన్నవారు చాలా వరకు వాటికి దూరంగా ఉండటం ఉత్తమం. ఇవి రక్త ప్రసరణ వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఫలితంగా రక్తపోటు, గుండెపోటు లాంటి సమస్యలకు లోను కావడంతో పాటు చర్మం నిగారింపును కోల్పోతుంది.

# రాధాకృష్ణుల ప్రేమ

భారతదేశంలోనే కాక ప్రపంచమంతా వ్యాపించి ఉంది. ఇది స్వచ్ఛమైన, నిస్వార్థమైన మరియు మరణంలేని ప్రేమకు ఒక ఉదాహరణ. కృష్ణుడు, విష్ణువు ఎనిమిదో అవతారంగా ఉండగా, రాధా లక్ష్మి దేవత అవతారంగా చెప్పబడుతున్నది. కృష్ణునికి అనేక మంది భార్యలు ఉన్నా కానీ అతని ఆత్మ మాత్రం ఎల్లప్పుడూ రాధనే. రక్షించడలో భాగంగానే అతను చాలా మందిని వివాహం చేసుకున్నాడు. రాధా మరియు కృష్ణ అనే పదాలలో ఏ ఒక్కటి లేకపోయినా అసంపూర్ణంగానే ఉంటాయి. వారి దైవప్రేమ అసమానమైనది. మరియు వారి ప్రేమ ఈ భూమి ఉన్నంతకాలం నిలిచి ఉంటుంది అనడంలో ఆశ్చర్యంలేదు. ఏది ఏమైనా, రాధాకృష్ణులు ఒకరినొకరు పెళ్లి చేసుకోకపోవడం మాత్రం భక్తులను భాదించే విషయమే. రాధా కృష్ణుల వివాహం జరగక పోవడానికి గల కారణాల గురించి చాలా కథలు ప్రబలంగా ఉన్నాయి, రాధా కృష్ణుల వివాహం జరగక పోవడానికిగల కొన్ని కారణాలను ఇక్కడ పొందు పరచబడినవి. బ్రహ్మావైవర్త పురాణం ప్రకారం, కృష్ణుడు మరియు రాధా వారి పూర్వ జీవితంలో గోకులంలో నివసించే వారు. కృష్ణుడి తన భార్య వీర్జతో కలిసి తోటలో కూర్చున్నాడు. ఆ సమయాన రాధ అక్కడ లేదు. ఆమె వచ్చి, వారిద్దరిని చూసి చాలా బాధపడింది. ఆమె కోపంతో కృష్ణుడిని దుర్భాషలాడడం మొదలుపెట్టింది. ఈ పరిణామం వీర్జకు నచ్చలేదు. అందుచేత ఆమె ఒక నదిగా మారి, ఎప్పటికి కృష్ణుడి దరి చేరకూడదని అక్కడి నుండి దూరంగా వెళ్ళి పోయింది. ఈ పరిణామంతో కృష్ణుడు చాలా నిరాశ చెందాడు. రాధ కూడా కృష్ణుని తో మాట్లాడుటకు సంసిద్దత వ్యక్తపరచలేదు. తద్వారా రాధా కృష్ణుల మధ్య అఘాధం పెరిగిపోయింది అని పురాణ కథ.



ఆధ్యాత్మికం

# రాగి ఇడియప్పం



**కావలసినవి:**
రాగి పిండి: ఒక కప్పు,
బియ్యపు పిండి: అర కప్పు,
నూనె: ఒక టేబుల్ స్పూన్,
ఉప్పు: తగినంత .

**తయారీ విధానం**
స్టవ్‌మీద పాన్ పెట్టి రాగి పిండి, బియ్యపు పిండి వేసి సన్నని మంటపై అయిదు నిమిషాలు వేయించాలి. ఒక గిన్నెలో ఒకటిన్నర కప్పు నీళ్లు, ఒక టీస్పూన్ నూనె, కొద్దిగా ఉప్పు వేసి మరిగించాలి. వేడి నీళ్లను పిండిలో వేసి బాగా కలిపి చల్లారే వరకు పక్కనపెట్టాలి. చల్లారిన పిండిని ముద్దలా చేయాలి. స్టవ్‌మీద ఇడ్లీ పాత్ర కానీ, గిన్నె కానీ పెట్టి ఆవిరికి నీళ్లు పెట్టాలి. పిండి ముద్దను కొద్దికొద్దిగా తీసుకుని జంతికల గొట్టంలో వేసి ఒత్తుకుని ఆవిరిపై ఉడికిస్తే వేడివేడి రాగి ఇడియప్పం సిద్ధం. ఇష్టపడేవాళ్లు పైనుంచి పచ్చికొబ్బరి చల్లుకోవచ్చు.

# నాకే ఎందుకిలా!

**ఏదైనా జరగరానిది జరిగినా, పరిస్థితి అనుకూలంగా లేకపోయినా మనలో నెగెటివ్ ఆలోచనలు మొదలవుతాయి.** 'నేనే ఎందుకు? నాకే ఎందుకిలా జరుగుతోంది' అనుకుంటూ బాధపడుతూ ఉంటాం. కొన్నిసార్లు మనమీద మనకే కోపం కూడా వస్తుంది. కానీ ఈ పరిస్థితిని మార్చకపోగా మనల్ని మరింత ఒత్తిడిలోకి నెట్టేస్తుంది. 'అంగీకరించడం' మొదలుపెట్టాలనేది పరిశోధనలు, నిపుణులు చెబుతున్న మాట, అలాగని ఇక ఇలాగే కొనసాగుతుంది అని నిరాశలోకి పోనక్కర్లేదు. తప్పు చేసినా అవతలివారిని క్షమించాల్సిన పనీలేదు. ఇప్పుడిదీ పరిస్థితి...



దీన్నుంచి ఎలాగైనా బయటపడాలి అనుకోవడమే ఈ అంగీకరించడం లేదా వాస్తవాన్ని గ్రహించడం. ఈ తీరు బాధను తగ్గించడమే కాదు.. మనలో ఆత్మ విశ్వాసాన్ని పెంచు తుందట. అందుకే ఏదైనా జరిగినప్పుడు అక్కడే ఆగిపోవద్దు. బాధపడుతూ కూర్చోవద్దు. ఈ బాధ, ప్రస్తుత పరిస్థితి నుంచి ఎలా దాటాలి అని ఆలోచించినప్పుడే దాన్నుంచి బయటపడగలం అనుకుంటున్నారా మరి.

ఆట

# ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్ విజయం

## 5-0తో మకావు టీమ్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఆసియా మిక్స్డ్ టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు భారీ విజయంతో బోణీ కొట్టింది. మకావు జట్టుతో చైనాలోని కింగ్‌డావోలో జరిగిన గ్రూప్ డి తొలి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 5-0 తేడాతో ఘన



విజయం సాధించింది. ఈ గెలుపుతో భారత జట్టుకు క్వార్టర్ ఫైనల్ బెర్త్ ఖరారైంది. తొలి లీగ్ మ్యాచ్‌లో దక్షిణ కొరియా చేతిలో ఓడిన మకావు జట్టు వరుసగా రెండో ఓటమితో లీగ్ దశలోనే ఇంటిముఖం పట్టింది. ఇప్పటికే క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లిన దక్షిణ కొరియా తదుపరి భారత జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు గ్రూప్ డి టాపర్‌గా నిలుస్తుంది. తొలి మ్యాచ్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్-ఆద్యా వరియత్ జోడీ 21-10, 21-9తో లోక్ చోంగ్ లియోంగ్-వెంగ్ చి ఎన్జీ జంటను ఓడించి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది. రెండో మ్యాచ్‌లో లక్ష్య సేన్ 21-16, 21-12తో పాంగ్ ఫాంగ్ పుయ్‌పై గెలవడంతో భారత ఆధిక్యం 2-0కు పెరిగింది. కాగా మూడో మ్యాచ్‌లో రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ 21-15, 21-9తో హావో వాయ్ చాన్ను ఓడించడంతో భారత్ 3-0తో విజయాన్ని ఖరారు చేసుకుంది. నాలుగో మ్యాచ్‌లో చిరాగ్ శెట్టి-అర్జున్ ద్వయం 21-15, 21-19తో చిన్ పోన్ పుయ్-కోక్ వెన్ వోంగ్ జోడీపైన, ఐదో మ్యాచ్‌లో ట్రెసా ట్రె జాలీ-పుల్లెల గాయత్రి జంట 21-10, 21-5తో ఎన్జీ వెంగ్ చి-పుయ్ చి వా ద్వయంపె ౖగెలుపొందడంతో భారత విజయం 5-0తో సంపూర్ణమైంది. కాగా 2023లో దుబాయ్‌లో జరిగిన ఆసియా మిక్స్డ్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు కాంస్య పతకాన్ని సాధించింది.



# ఐసిసి ర్యాంకుల్లో.. వైస్ కెప్టెన్ శుభమన్ 2 నంబర్

## పడిపోయిన కెప్టెన్ రోహిత్, కోహ్లి




**న్యూఢిల్లీ:** పేలవ ప్రదర్శన కారణంగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ర్యాంకింగ్స్‌లో గత కొంతకాలంగా పలువురు భారత్ స్టార్లు కింది స్థాయికి పడిపోతున్నారు. ఇందులో భాగంగా ఐసీసీ విడుదల చేసిన తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి కిందికి దిగజారారు. అయితే భారత్ వైస్ కెప్టెన్ శుభమన్ గిల్ టాప్-2 స్థానానికి ఎగబాకాడు. ఈ ర్యాంకింగ్స్‌లో పాక్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్ టాప్ ర్యాంకును నిలబెట్టుకున్నాడు. బాబరు, శుభమన్‌కు మధ్య రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం చాలా తక్కువగాఉంది. గిల్ మరో6పాయింట్లు సాధిస్తే బాబర్ ఆజమ్‌ను కిందకు దించి టాప్ ర్యాంకుకు చేరుకుంటాడు. గిల్ రెండో స్థానానికి చేరడంతో అప్పటివరకు ఆ స్థానంలో ఉన్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మూడో స్థానానికి పడిపోయాడు. మూడో స్థానంలో ఉన్న రోహిత్‌కు టాప్ ప్లేస్‌లో ఉన్న బాబరుకు మధ్య కేవలం 13 పాయింట్ల వ్యత్యాసం మాత్రమేఉంది. ప్రస్తు ప్రస్తుతం బాబర్ ఖాతాలో 786 పాయింట్లు, గిల్ ఖాతాలో 781, రోహిత్ ఖాతాలో 773 పాయింట్లు ఉన్నాయి. ఇక టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి రెండు స్థానాలు కోల్పోయాడు. గత వారం నాలుగో ప్లేస్‌లో ఉన్న కోహ్లి ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో విఫలం కావడంతో ఆరో స్థానానికి పడిపోయాడు. ఇంగ్లండ్‌తో తొలి రెండువన్డేల్లో రాణించిన భారత మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ ఓస్థానం మెరుగుపర్చుకుని 10వ స్థానానికి చేరుకున్నాడు. కాగా ఈవారం టాప్10 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో నలుగురు భారత బ్యాటర్లు ఉన్నారు. ఐర్లాండ్ ఆటగాడు హ్యారీ టెక్టార్ 4వ స్థానంలో, హెన్రిచ్ క్లాసెన్ 5 లో, డారిల్ మిచెల్ 7లో,షాయ్ హోప్, రహ్మనుల్లా గుర్బాజ్ 8, 9 స్థానాల్లో ఉన్నారు. ఇక వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే రషీద్ ఖాన్ అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. మహీశ్ తీక్షణ ఓస్థానం మెరుగుపర్చుకుని 2వ స్థానానికి ఎగబాకాడు. నమీబియా బౌలర్ బెర్నార్డ్ స్కోల్జ్ 2 స్థానాలు మెరుగుపర్చుకుని 3వ ప్లేస్‌కు చేరాడు. పాక్ పేసర్ షాహీన్ అఫ్రిది 4వ స్థానాన్ని కాపాడుకోగా, భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడు 3 కోల్పోయి 5వ ప్లేస్‌కు పడిపోయాడు. ఇంగ్లండ్‌తో తాజాగా జరిగిన సిరీస్‌కు దూరంగా ఉన్న మొహమ్మద్ సిరాజ్ 4 స్థానాలు కోల్పోయి 10వ ప్లేస్‌కు పడిపోయాడు. తాజా ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి కేవలం ఇద్దరు మాత్రమే టాప్10లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో మొహమ్మద్ నబీ టాప్ ప్లేస్‌లో కొనసాగుతుండగా, రవీంద్ర జడేజా 10వ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

# జిమ్నాస్టిక్స్‌లో నిష్కాకు స్వర్ణం

## రెజ్లింగ్‌లో హైదరాబాదీ నిఖిల్‌కు కాంస్యం





**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో తెలంగాణ ఖాతాలో మూడో పసిడి పతకం చేరింది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్లో జరిగిన మహిళల ఆరిస్టిక్ జిమ్నాస్టిక్స్‌లో తెలంగాణ అమ్మాయి నిష్కా అగర్వాల్ ఇప్పటికే ఒక కాంస్యాన్ని కైవసం చేసుకోగా, తాజాగా మరో స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. టేబుల్ వాల్ట్ ఈవెంట్లో నిష్కా విజేతగా నిలిచింది. ఎనిమిది మంది పోటీపడ్డ ఫైనల్లో నిష్కా 12.717 పాయింట్లు స్కోరు చేసి అగ్రస్థానాన్ని దక్కించుకొని బంగారు పతకాన్ని హస్తగతం చేసుకుంది. ఈ జాతీయ క్రీడల్లో నిష్కాకిది రెండో పతకం. ఆల్ అరౌండ్ ఈవెంట్లో నిష్కా కాంస్య పతకాన్ని సాధించింది. మరోవైపు పురుషుల ఫ్రీస్టయిల్ రెజ్లింగ్ 65 కేజీల విభాగంలో తెలంగాణ రెజ్లర్ నిఖిల్ యాదవ్ కాంస్య పతకాన్ని గెల్చుకున్నాడు. ఈ జాతీయ క్రీడల్లో ఇప్పటి వరకూ తెలంగాణ 16 పతకాలతో (3 స్వర్ణాలు, 3 రజతాలు, 10 కాంస్యాలు) 25వ స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ 14 పతకాలతో (7 స్వర్ణాలు, 1 రజతం, 6 కాంస్యాలు) 18వ స్థానంలో కొనసాగుతోంది.



# నేటి నుండి మహిళా ప్రీమియర్ లీగ్

## గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ తొలి మ్యాచ్

**న్యూఢిల్లీ:** భారత్‌లో మరో క్రికెట్ పండగకు తెర లేచింది. ప్రతిష్టాత్మక ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025 సీజను ఈ నెల 14వ తేదీ నుండి ప్రారంభం కాబోతోంది, ఈ మేరకు దీనికి సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) అన్ని ఏర్పాట్లు చేసేసింది. ఈ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఐదు జట్లు పాల్గొనబోతున్నాయి. ఈ టోర్నమెంట్ మొత్తం 22 మ్యాచ్‌లు జరుగుతాయి. 2024 సంవత్సరం ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ఛాంపియన్‌గా నిలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు తన టైటిల్ ను నిలబెట్టుకునేందుకు బరిలోకి దిగబోతుంది. అటు మిగతా జట్లు కూడా ఈసారి మంచి ప్రదర్శన కనబరిచి టైటిల్ నెగ్గాలని డిసైడ్ అయిపోయాయి. ఇక తొలిరోజు శుక్రవారం గుజరాత్‌జేయింట్స్ వర్సెస్ రాయల్‌చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు వడోదర వేదికగా ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ తోనే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్-2025 టోర్నమెంట్ ప్రారంభం అవుతుంది. 2024 ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు టైటిల్‌ను సాధించగా, గుజరాత్ జెయింట్స్ జట్టు అట్టడుగు స్థానంలో నిలిచింది. దీంతో ఈ డబ్ల్యూపీఎల్-2025 సీజనులో ఈ రెండు జట్ల మధ్య మొదటి మ్యాచ్ నిర్వహించనున్నారు. ఇలా గ్రూప్ స్టేజ్‌లో మొత్తం 20 లీగ్ మ్యాచ్లు జరగనున్నాయి. ఆ తర్వాత ఫైనల్ మ్యాచ్ ఉంటుంది. మార్చి 15వ తేదీన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈసారి ఫైనల్ మ్యాచ్ ముంబై వేదికగా జరగనుంది. ఈ టోర్నమెంట్ మ్యాచ్‌లు అన్ని రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతాయి. టి20 ఫార్మాట్ కావడంతో రాత్రి 11 గంటల సమయానికి మ్యాచ్‌లు పూర్తి అవుతాయి. ఇక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కోసం నాలుగు స్టేడియాలను సిద్ధం చేశారు. వడోదర లో కొటంబి స్టేడియం, బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియాన్ని కూడా ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కోసం వాడుకోనున్నారు. వీటితో పాటు, లక్నోలోని ఏక్నా క్రికెట్ స్టేడియం, ముంబైలోని బ్రా బోర్న్ స్టేడియాలలె ఈ టోర్నమెంట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఎలిమినేటర్ మ్యాచ్ 13వ తేదీన, ఫైనల్ మ్యాచ్ మార్చి 15వ తేదీన జరుగుతుంది.

# దక్షిణాఫ్రికాపై 6 వికెట్ల తేడాతో పాక్ గెలుపు



**న్యూఢిల్లీ:** చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ముందు సొంతగడ్డపై పాకిస్తాన్ జట్టు అదరగొట్టింది. వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక లక్ష్యాన్ని ఛేదించింది. ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా కరాచీలో జరిగిన మూడో మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్తాన్ 6 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. ఈ విజయంతో పాకిస్తాన్ జట్టు ముక్కోణపు టోర్నీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిన పాకిస్తాన్ కీలక పోరులో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 352 పరుగులు చేసింది. కెప్టెన్ తెంబా బవుమా (96 బంతుల్లో 82; 13 ఫోర్లు), హెన్రిచ్ క్లాసెన్ (56 బంతుల్లో 87; 11 ఫోర్లు, 3 సిక్సు), మాథ్యూ బ్రిజ్‌కీ (83; 10 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు. పాకిస్తాన్ బౌలర్లలో షాహీన్ షా అఫ్రిది 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 353 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ 49 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 355 పరుగులు చేసింది. కెప్టెన్ మొహమ్మద్ రిజ్వాన్ (128 బంతుల్లో 122 నాటౌట్; 9 ఫోర్లు, 3 సిక్సులు), సల్మాన్ ఆఘా (103 బంతుల్లో 134; 16 ఫోర్లు, 2 సిక్సులు) సెంచరీలతో విజృంభించారు. ఒక దశలో 91 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన పాక్ జట్టును సల్మాన్‌తో కలిసి రిజ్వాన్ ఆదుకున్నాడు. సఫారీ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఈ జోడీ. నాలుగో వికెట్ రికార్డు స్థాయిలో 229 బంతుల్లోనే 260 పరుగులు జోడించింది. ఓపెనర్ ఫఖర్ జమాన్ (28 బంతుల్లో 41; 6 ఫోర్లు, 1 సిక్స్) మెరుపు ఆరంభాన్నిచ్చాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ముల్డర్ 2 వికెట్లు తీశాడు. సల్మాన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచి ఫైనల్‌కు చేరిన న్యూజిలాండ్‌తో శుక్రవారం పాకిస్తాన్ తలపడుతుంది.




# నిస్సాన్-హోండా మెర్జర్‌కు బ్రేక్

**టోక్యో, ఫిబ్రవరి 13:** జపాన్‌కు చెందిన ఆటో మొబైల్ కంపెనీలు హోండా, నిస్సాన్ విలీనానికి బ్రేక్‌పడింది. తమ వ్యాపారాలను విలీనం చేయాలన్న నిర్ణయాన్ని ఉపసం హరించుకుంటున్నట్లు ఇరు కంపెనీలు గురువారం సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. విలీన చర్చలపై ముందుకెళ్లకూడదని ఇరుసంస్థల బోర్డులు నిర్ణయించాయి. దీంతోమూడో అతిపెద్ద కార్ల తయారీ సంస్థఒకటి అవతరించబోతోందన్న అంచనాలకు ఆదిలోనే బ్రేక్‌పడింది. ప్రపంచవ్యాప్తంగా పోటీని ఎదుర్కొనేందుకు జపాన్‌కు చెందిన దిగ్గజ వాహనమైన హోండామోటార్‌కో, నిస్సాన్ మోటార్ కార్పొరేషన్ తమలను వ్యాపార విలీనం చేసి ఓ జయ్‌చర్‌ను ఏర్పాటు చేయడం డిసెంబర్‌లో జరిగింది. నిస్సాన్ అనుబంధసంస్థ అయిన మిత్సుబిషి మోటార్స్ కార్పొరేషన్ కూడా ఇందులో భాగమోతామని ప్రకటించింది. 3సంస్థలూకలిసి చర్చలు అని టయోటా, ఫోక్స్‌వ్యాగన్ సంస్థకు పోటీగా మూడోఅతిపెద్ద వాహన అవతరిస్తుందని పరిశ్రమఅంచనా వేసింది. అయితే, విలీన చర్చలు ప్రారంభమైనప్పటి నుంచి ఆశించిన మేర ముందడుగు పడలేదు. దీంతో త్వరలోనే ఈ విలీనానికి బ్రేక్ పడొచ్చని జపాన్ మీడియా వర్గాలు కొన్నిరోజుల క్రితమేఉన్నాయి. ఈనేపథ్యంలో అధికారికంగాబ్రేక్‌లు తాజాగా ఇరువురు వేధింపులను కలిగి ఉన్నాయి. అయితే, ఇది వరకే నిస్సాన్, హోండా, మిత్సుబిషిలో తమవిద్యుత్ వాహన విడిభాగాలను పంచుకోవడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఆ విషయంలో మాత్రం కలిసే ముందుకెళ్ల నున్నాయి.



# ఆరంభంలో లాభాలు..చివర్లో నష్టాలు

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురు వారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో గురువారం ఉదయం సూచీలు రాణించాయి. గురువారం ఎఫ్అండ్ఒ వీక్లీ ఎక్స్‌పైరీ ఉండడం, అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో మళ్లీ సూచీలు వెనక్కి మళ్లాయి. వరుసగా ఏడోరోజూ సూచీలు నష్టాలకే పరిమితం అయ్యాయి. చివరికి సెన్సెక్స్ 32.11 పాయింట్లు నష్టపోయి 76,138.97 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 13.85 పాయింట్లు క్షీణించి 23,031.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 3 పైసలు బలపడి రూ.86.92 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టి, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటాస్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్, సన్‌ఫార్మా, బజాజ్‌ఫైనాన్స్, జొమాటో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.






# ఆసియా బిలియనీర్ అంబానీ!

**ముంబై, ఫిబ్రవరి 13:** ఆసియాలోనే అత్యంతసంపన్న కుటుంబం (ఆసియా సంపన్న కుటుంబాలు) జాబితాను బ్లూమ్‌బర్గ్ విడుదల చేసింది. ఈ జాబితాలో మన భారతీయ కుటుం బం అగ్రస్థానంలో నిలిచింది. జాబితాలోని టాప్ 20 మందిలో ఆరు కుటుంబాలు మనమే. బ్లూమ్‌బర్గ్ ప్రకారం, ఆసియాలోనే అత్యంత ధనిక కుటుంబంలో తొలి స్థానంలో ప్రముఖ పారి శ్రామికవేత్త ముకేశ్ అంబానీ ఫ్యామిలీ నిలిచింది. ఈ కుటుం బం దాదాపు 90.5 బిలియన్ డాలర్లు (రూ.7.86 లక్షల కోట్లు) సంపద కలిగి ఉంది. ఇక రెండో థాయ్‌లాండ్‌కు చెందిన చీరావనోంట్ కుటుంబం సొంతం చేసుకుంది. ఈ కుటుం బానికి 42.6 బిలియన్ డాలర్లు (రూ.3.70 లక్షల కోట్లు) సంపద ఉంది. వీరి సంపద అంబానీ కుటుంబం సంపదలో సగానికన్నా తక్కువ. నాలుగు, ఏడు, తొమ్మిది స్థానాల్లో వరుసగా భారత్‌కు చెందిన మిస్త్రీ ఫ్యామిలీ, జిందాల్ ఫ్యామిలీ, బిర్లా ఫ్యామిలీ ఉన్నాయి. 20 మంది సంపన్న కుటుంబాలతో ఉన్న ఈ జాబితాలో భారత్‌కు చెందిన బజాజ్, హిందూజా కుటుంబాలు ఉన్నాయి. అత్యంత సంపన్న కుటుంబాలివే.. 1.ముకేశ్ అంబానీ కుటుంబం 90.5 బిలియన్ డాలర్లు (రూ.7.86 లక్షల కోట్లు) (భారత్). 2.చీరావనోంట్ కుటుంబం 42.6 బిలియన్ డాలర్లు (రూ.3.70 లక్షల కోట్లు) (థాయ్‌లాండ్). 3.హార్టోనో కుటుంబం 42.2 బిలియన్ డాలర్లు (రూ.3.66 లక్షల కోట్లు) (ఇండోనేషియా). 4.మిస్త్రీ ఫ్యామిలీ 37.5 బిలియన్ డాలర్లు (రూ.3.25 లక్షల కోట్లు) (భారత్). 5.క్వాక్ ఫ్యామిలీ 35.6 బిలియన్ డాలర్లు (రూ.3.09 లక్షల కోట్లు) (హాంకాంగ్) (తైవాన్). 6. త్సాయ్ కుటుంబం 30.9 బిలియన్ డాలర్లు (రూ.2.68 లక్షల కోట్లు) (భారత్). 7. జిందాల్ ఫ్యామిలీ 28.1 బిలియన్ డాలర్లు (రూ.2.44 లక్షల కోట్లు). 8. యోవిధ్య కుటుంబం 25.7 బిలియన్ డాలర్లు (రూ.2.23 లక్షల కోట్లు) (థాయ్‌లాండ్) 9. బిర్లా ఫ్యామిలీ 23 బిలియన్ డాలర్లు (రూ.1.99 లక్షల కోట్లు) (భారత్). 10. లీ కుటుంబం 22.7 బిలియన్ డాలర్లు (రూ.1.97 లక్షల కోట్లు) (దక్షిణ కొరియా).




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.